# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 167 | ఆదివారం 15-06-2025 | పేజీలు : 12 | వెల-3




## అవినీతి ఉండొద్దు

జీరో కరెప్షన్ లక్ష్యంగా ఏపీ.. ఎవరు అవినీతికి పాల్పడినా సహించం

ఆరోపణలు వస్తే తక్షణ విచారణ.. రుజువైతే ఆ వెంటనే చర్యలు తప్పవు

ఐవీఆర్ఎస్ ప్రజాభిప్రాయ సేకరణపై సమీక్షలో చంద్రబాబు స్పష్టీకరణ

175 నియోజకవర్గాల్లో జాబ్ మేళాలు.. ఆగస్టు 15 నాటికి

అన్ని సేవలూ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందుబాటులోకి

10 ముఖ్య సమస్యలపై దృష్టిపెట్టి పరిష్కరించాలని సీఎం దిశానిర్దేశం

కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై అత్యధిక శాతం ప్రజలు సంతృప్తి

'జీరో కరెప్షన్' లక్ష్యంగా రాష్ట్రంలో పాలనా వ్యవస్థను నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఏ శాఖలో ఎవరు అవినీతికి పాల్పడినా సహించేది లేదని హెచ్చరించారు. ఎక్కడ అవినీతి జరుగుతుందో అక్కడ ప్రధానంగా ద ృష్టి పెట్టి విచారణ జరపాలని, అవినీతి రుజువైతే తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏడాది పాలనపై ప్రజల నుంచి.. వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై వ్యక్తమైన అభిప్రాయాలపై శనివారం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు.

2లో

## బైబై..వైసీపీ!

పార్టీ మారేందుకు నేతలు సిద్ధం

క్యూ కడుతున్న వైసీపీ నాయకులు

అయినా అంగీకరించని టీడీపీ

ఆమోదం తరువాతే చేరికలు

సీఎం చంద్రబాబు వర్తమానం

డిసెంబరులోనే స్థానిక ఎన్నికలు



ప్రతిపక్ష వైసీపీ రెక్కలూడిపోతున్నాయి. ఇప్పటికే ఒక్కొక్కరుగా పార్టీ మారిపోతున్నారు. అవకాశమిస్తే క్యూకట్టేలా ఉన్నారు. వైసీపీ తన వైఖరి వల్లే ప్రజల్లో మరింత వ్యతిరేకత తెచ్చుకుంటోంది. ఇటీవల అమరావతిపై సొంత ఛానల్‌లో అక్కసు వెళ్లగక్కడమే అందుకు ఉదాహర ణ. అమరావతి రాజ ధానిపై సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో క ృష?ంరాజు అనే జర్నలిస్ట్ చేసి వ్యాఖ్య తీవ్ర పరిణామాలకు దారి తీసిన సంగతి తెలిసిందే. గత వైసీపీ ప్రభుత్వంలో కొందరు నేతలు చేసిన పనులు, కొందరు కార్యకర్తలు, అధినేత జగన్ వ్యవహార శైలి ఆ పార్టీకి తీవ్ర నష్టం తెచ్చిన సంగతి తెలిసిం దే. దీంతో గత సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వైసీపీ తుడుచుపెట్టు కుపోయింది. ఇటీవల జరిగిన టీచర్స్, పట్టభద్రు ల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ వైసీపీ ఊసే వినిపించలేదు. దీంతో నేతలతోపాటు, కార్యకర్తలు దిగాలు పడుతున్నారు. దీనికితోడు స్థానిక సంస్థలైన పం చాయతీలు, మునిసి పాలిటీలు, జడ్పీల్లోనూ ఉన్న వైసీపీ ప్రతినిధులు నెమ్మదిగా జారుకుం టున్నా రు. ఇప్పటికే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని పలువురు జడ్పీటీసీలు, సర్పంచ్‌లు కూటమిలో చేరారు. పిఠాపురంలో వైసీపీ నేత జనసేనలో చేరిపో యారు. తుని మునిసి పాలిటీ టీడీపీ వశమైంది. కొవ్వూరు మునిసిపల్ చైర్మన్ వైసీపీకి రాజీనామా చేశారు. టీడీపీలో చేరను న్నారు. నిడదవోలు మునిసిపాలిటీ జనసేనకు దక్కింది. ఇంకా అనేక మంది పార్టీ మారాలని

## సవాల్ చేస్తే సౌండ్ ఆగిపోయింది

వైసీపీ అధినేత జగన్‌పై మంత్రి నారా లోకేశ్ తీవ్ర విమర్శలు

'తల్లికి వందనం' నిధులపై చేసిన ఆరోపణలు 24 గంటల్లో నిరూపించాలని లోకేశ్ సవాల్

గడువు ముగిసినా జగన్ రుజువులు చూపలేదని, క్షమాపణ చెప్పలేదని వెల్లడి

చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిక

శరణమా, న్యాయ సమరమా తేల్చుకోవాలని జగన్‌కు సూచన

2లో



ఏపీ మంత్రి నారా లోకేశ్, వైసీపీ అధినేత జగన్‌పై ధ్వజమెత్తారు. జగన్ చేసిన ఆరోపణలపై సవాల్ విసిరితే స్పందన

## 20, 21 తేదీల డీఎస్సీ పరీక్షలు మార్పు



2లో

## జగన్ పర్యటనలో రాళ్ల దాడి...



## వైసీపీ ఎమ్మెల్యే బూచేపల్లికి నోటీసులు, మరో 15 మంది అరెస్ట్

2లో

ఈ నెల 11న పొదిలిలో పర్యటించిన జగన్

వైసీపీ కార్యకర్తలు రాళ్లు, చెప్పులతో దాడికి పాల్పడినట్టు ఆరోపణలు

ఎమ్మెల్యే బూచేపల్లికి పోలీసుల నోటీసులు, కొనసాగుతున్న అరెస్టులు

ప్రకాశం జిల్లా పొదిలిలో వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ పర్యటన సందర్భంగా జరిగిన హింసాత్మక ఘటనలకు సంబంధించి దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. అంతేకాకుండా, మరో 15 మంది వైసీపీ కార్యకర్తలను అరెస్ట్ చేశారు.

ఈనెల 11వ తేదీన మాజీ జగన్ పొదిలి పర్యటనకు వచ్చినప్పుడు శాంతిభద్రతలకు తీవ్ర విఘాతం కలిగిందని పోలీసులు గుర్తించారు. వైసీపీ కార్యకర్తలు రాళ్లు, చెప్పులతో దాడికి పాల్పడినట్టు ఆరోపణలు వచ్చాయి. జగన్ పర్యటన రోజున వైసీపీ కార్యకర్తలు బారికేడ్లను తొలగించి బలవంతంగా తోసుకుని వచ్చారని పొదిలి సీఐ టి.వెంకటేశ్వర్లు తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే బూచేపల్లికి నోటీసులు ఇచ్చామని వెల్లడించారు.

## బియ్యం మాయం..!




కర్నూలు, జూన్ 14 పల్లె వెలుగు

కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఏపీ ప్రభుత్వ ప్రజా పంపిణీ (సివిల్ సప్లయ్) విభాగం పర్యవేక్షణలో 2,437 నిత్యావసర సరుకుల పంపిణీ దుకాణాలు ఉన్నాయి. 12.05 లక్షల రేషన్ కార్డుదారులకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ప్రతినెల 20 వేల మెట్రిక్ రేషన్ బియ్యం ఉచితంగా సరఫరా చేస్తున్నాయి. కర్నూలు జిల్లాలో 6.72 లక్షల రేషన్ కార్డుదారులకు ప్రతి నెల సగటున 11 వేల మెట్రిక్ టన్నులు, నంద్యాల జిల్లాలో 5.34 లక్షల రేషన్ కార్డుదారులకు 9 వేల మెట్రిక్ టన్నులు బియ్యం పంపిణీ చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నెలనెలా రూ.వేల కోట్లు వెచ్చిస్తూ ఉచితంగా రేషన్ బియ్యం సరఫరా చేస్తున్నాయి. ప్రతి వ్యక్తికి 5 కిలోలు చొప్పున కుటుంబంలో ఎంత మంది ఉంటే అందరికీ ఇస్తున్నారు. అయితే కొందరు రేషన్ బియ్యాన్ని అక్రమంగా సరిహద్దులు దాటించి ప్రభుత్వ లక్ష్యానికి గండి కొడుతున్నారు. గత వైసీపీ హయాంలో ఉచిత బియ్యాన్ని అక్రమార్కులు పందికొక్కుల్లా తినేశారు. ఆదోని కేంద్రంగా జగన్ ప్రభుత్వ హయాంలో ఆనాటి వైసీపీ

## ఇంతకూ నిందితులెవరు?

ఆదోని శివారులోని ఓ గోదాములో రేషన్ బియ్యం అక్రమ నిల్వ

ఏపీ సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డైరెక్టర్ మహేశ్‌నాయుడు దాడులు

పట్టుబడిన 1,500-1,800 బస్తాలు

రాత్రికి రాత్రే మాయం చేసిన రేషన్ మాఫియా

2లో

## మా నేతలపై కేసులు కామన్



జైళ్లను మంచి కండిషన్‌లో పెట్టండి

ప్రభుత్వం మారిన తరువాత టీడీపీ నేతలకు పనికొస్తాయి: మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి

జైలులో కాకాణితో పెద్దిరెడ్డి సహా నేతల ములాఖత్

## నేటితో బదిలీల ప్రక్రియ పూర్తి



2లో

## అభివృద్ధే ఆకర్షిస్తోంది..

ఎంపీపీని టీడీపీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి సారధిమంత్రి కొలుసు పార్థసారథి



# బైబై..వైసీపీ!

చూస్తున్నా ఇటు ఆమోదం లభించడంలేదు.

**వస్తామన్నా.. వద్దు : చంద్రబాబు** ఇటీవల టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ ఎమ్మెల్యేలకు ఒక వర్తమానం పంపారు. వైసీపీ నుంచి వచ్చే వారిని ఇష్టానుసారం పార్టీలో చేర్చుకోవద్దని.. ముందు తమకు సమాచారం ఇచ్చి.. ఆమో దం పొందిన తర్వాతే చేర్చుకోవాలని చెప్పడం గమనార్హం. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీని వాస్ కూడా ఈ విషయాన్ని బహిరంగంగానే ప్రకటించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ల్లో చాలామంది వైసీపీ నేతలు కూటమిలో చేరడానికి ప్రయత్నాలు చేస్తున్నా రెడ్ సిగ్నల్ ఉంది. పైగా ఎమ్మెల్యేలకు ఆయా మునిసిపాలి టీలు, స్థానిక సంస్థల్లో అక్రమాలకు పాల్పడి ప్రజల్లో చెడ్డపేరు తెచ్చుకున్నవారిని చేర్చుకోవ డానికి ఇష్టపడడం లేదు. కొందరు వస్తామన్నా వద్దని చెబుతున్నారు. ఇతరులను లాక్కోవడా నికి ఎలాంటి ప్రయత్నాలు చేయడం లేదు. వచ్చే ఏడాది వరకూ స్థానిక సంస్థల ఎన్నిక లకు గడువు ఉంది. కానీ నాలుగేళ్లు పూర్తవ డంతో మునిసిపల్ చైర్మన్లు, సర్పంచ్‌లు, జడ్పీ చైర్మన్లపై అవిశ్వాస తీర్మానాలు పెడు తున్నారు. ఎందుకంటే వచ్చే ఫిబ్రవరికి సర్పం చ్‌లకు ఐదేళ్లు నిండిపోతాయి. వచ్చే మార్చి నాటికి మునిసిపల్ పాలకవర్గాల గడువూ ముగిసిపోతోంది. 2026 సెప్టెంబరు నాటికి జడ్పీటీసీలకు ఐదేళ్లు పూర్తవుతాయి. ఇంతలో కంగారు ఎందుకనేలా కూటమి నేతలు ఉన్నా రు. ఎక్కువమంది టీడీపీ, జనసేన వైపే మొ గ్గు చూపుతున్నారు. కానీ గ్రీన్ సిగ్నల్ అంద డం లేదు. ఈ ఏడాది డిసెంబర్ నుంచే స్థానిక ఎన్నికల సందడి మొదలు కావచ్చు.

**రానున్నాయి.. స్థానిక ఎన్నికలు!** మునిసిపల్ పాలకవర్గాలకు 2021 మార్చి 10న ఎన్నికలు జరిగాయి. 18వ తేదీన చాలా ప్ర మాణ స్వీకారాలు జరిగాయి. ఈ ఏడాది మార్చి 18తో పాలకవర్గాలకు నాలుగేళ్లు నిండిపోయా యి. 2021లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల లో వైసీపీ అప్రజాస్వామికం, దౌర్జన్యంగా వ్యవ హరించడంతో అన్ని మునిసిపాలిటీల్లోనూ వైసీ పీ గెలిచిన సంగతి తెలిసిందే. దీంతో అధికారం వైసీపీ వశమైంది. మొత్తం 12 మునిసిపాలిటీల్లో అప్పట్లో టీడీపీకి 50 మంది కౌన్సిలర్లు, జన సేనకు 18 మంది, బీజేపీకి 8, కాంగ్రెస్‌కు ఒకటి, వైసీపీకి 319 వచ్చాయి. వీరిలో ఇప్పటికే చాలా మంది పార్టీ మారారు. గ్రామ పంచాయతీలకు 2021 ఫిబ్రవరి 9 నుంచి 21వ తేదీ వరకూ ఎన్నికలు 4 దశల్లో జరిగాయి. ఆ ఎన్నికల్లో వైసీ పీకి 805, టీడీపీ, మిత్రపక్షాలకు 143 సర్పంచ్ పదవులు లభించాయి. 805 మందిలో ఇప్పటికే చాలామంది కూటమిలో చేరారు. జడ్పీ ఎన్ని కలకు 2021 ఏప్రిల్ ఒకటో తేదీనే ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వడంతోపాటు కేవలం 8వ తేదీనే పోలింగ్ జరిగేటట్టు ప్రకటించడం వివాదాస్ప దమైంది. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం కనీ సం నాలుగు వారాలు గడువుతో ఎన్నికల నోటిఫి కేషన్ ఇవ్వాలి. కేవలం ఒకటో తేదీనే నోటిఫికే షన్ ఇచ్చి 8న పోలింగ్ తేదీ అని చెప్పడంతో ఇబ్బంది అయింది. అయినా వైసీపీ మొండిగా ఎన్నికలు నిర్వహించింది. కోర్టు వివాదాల నేప థ్యంలో 2021 సెప్టెంబరు 19న ఫలితాలు ప్రక టించారు. కానీ టీడీపీ అధికారంలోకి రావడంతో వైసీపీ జడ్పీసీలంతా స్తబ్దుగా ఉన్నారు. జిల్లాలు విడిపోయినా.. జడ్పీ విభజన జరగలేదు. ఇప్పటికే చాలామంది జడ్పీటీసీలు కూటమిలో చేరగా, కొందరు జడ్పీటీసీలు సైలెంట్ అయ్యా రు. ప్రస్తుతం కూటమి నేతలతో టచ్‌లో ఉన్నా రు. పార్టీ మారేందుకు సిద్ధమంటున్నారు.

# బియ్యం మాయం..!

ముఖ్య ప్రజాప్రతినిధి తనయుడు ఆధ్వర్యంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా సాగించారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ వైసీపీ నాయకులు అధికార కూటమిలోని బీజేపీలో చేరి బియ్యం మాఫియా సాగిస్తున్నట్లు తెలుస్తున్నది.

**దాడుల్లో బయటపడిన రేషన్ బియ్యం డంప్:** ఆదోని పట్టణ శివారున శిరుగుప్ప సర్కిల్ సమీపంలో ఓ ప్రైవేటు గోదాము అడ్డాగా రేషన్ బియ్యం అక్రమ రవాణా సా గిస్తున్నారు. సివిల్ సప్లయ్ డీలర్లు, కార్డుదారుల నుంచి కిలో రూ.9–10లకు కొనుగోలు చేసిన బియ్యాన్ని వివిధ మార్గాల ద్వారా ఆ గోదాముకు చేర్చి.. అక్కడి నుంచి రాత్రికి రాత్రే సరిహద్దులు దాటించి కరా?టక రాష్ట్రం శిరుగుప్పకు చేర వేస్తున్నట్లు తెలుస్తోంది. ఈనెల ఒకటో తారీఖు నుంచి ప్రభుత్వం ఎండీయూ వాహనాలు రద్దు చేసి.. డీలర్ల ద్వారానే కార్డుదారులకు బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టింది. పంపిణీ చేసిన బియ్యాన్ని వివిధ మార్గాలు ద్వారా ఆదోని శివారులోని రహస్య గోదా ముకు చేర్చారు. ఒక్కొక్క బస్తా 50 కిలోల చొప్పున తూకం వేసి రవాణాకు సిద్ధం చేస్తున్నారు. సమాచారం రావడంతో ఏపీ సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డైరెక్టర్ మహేశ్‌నాయుడు శుక్రవారం రాత్రి ఆదోనికి చేరుకు న్నారు. ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డీఎస్పీ హేమలత ద ృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. కల్లుబావి వీఆర్‌ఓ రాజశేఖర్‌గౌడ్, ఒకటో పోలీస్ స్టేషన్‌కు చెందిన ఇద్దరు కానిస్టేబుళ్లను మహేశ్‌నాయుడుతో పాటు పంపించారు. గోదాము తాళాలు తీసి చీకట్లో.. సెల్‌ఫోన్ లైట్ల వెలుతురులో పరిశీలిస్తే.. గోదాం మొత్తం ఎటువైపు చూసినా తూకం వేసిన రవాణాకు సిద్ధం చేసిన రేషన్ బియ్యం బస్తాలే కనిపించాయి. దాదాపు 1,500–1,800లకు పైగా (ఒక్కో బస్తా 50 కిలోల చొప్పున 750–900 క్వింటాళ్లు) ఉంటాయని మహేశ్‌నాయుడు తెలిపారు. గోదాములో అక్రమంగా నిల్వ చేసిన బస్తాలు వీడియో తీసుకొని వీఆర్‌ఓ రాజశేఖర్‌గౌడ్, పోలీస్ కానిస్టేబుళ్ల సమక్షంలో తాళం వేసి.. రేషన్ బియ్యం వీడియోలు సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌కు పంపించారు.

**రాత్రికి రాత్రే మాయం** శుక్రవారం అర్ధరాత్రి ఏపీ సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డైరెక్టర్ మహేశ్‌నాయుడు సమక్షంలో వీఆర్‌వో రాజశేఖర్‌గౌడ్ తాళం వేసిన గోదామును శనివారం ఉదయం తెరిచారు. అక్రమంగా నిల్వ చేసిన 109 బస్తాలు రేషన్ బియ్యం సీజ్ చేశామని, 6ఏ కేసు నమోదు చేస్తామని డిప్యూటీ తహసీల్దారు బాబు వివరించారు. అర్ధరాత్రి తనిఖీల్లో 2 వేలకు పైగా బస్తాల రేషన్ బియ్యం ఉన్నాయని డైరెక్టర్ మహేశ్‌నాయుడు సబ్ కలెక్టర్‌కు వీడియోలు పెట్టారు. తెల్లారే సమయానికి 109 బస్తాలే ఉన్నాయి. రాత్రికి రాత్రి రేషన్ బియ్యం ఎట్లా మాయమయ్యాయి? దీని వెనుక ఉన్నది ఎవరు? సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆదేశాల మేరకు వెళ్లిన వీఆర్‌ఓ వేసిన తాళం తీసి రేషన్ బియ్యం తరలించడం వెనుకు ఆంతర్యమేమిటి..? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. గత వైసీపీ హయాంలో ఆదోని కేంద్రంగా రేషన్ బియ్యం అక్రమ రవాణా మాఫియాను పెంచిపోషించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే.. వైసీపీ నాయకులు కొందరు బీజేపీలో చేరారు. వైసీపీ నుంచి కూటమి పార్టీలో చేరిన మండల స్థాయి ప్రజాప్రతినిధి తనయుడు రేషన్ బియ్యం దందా సాగిస్తున్నారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఆయనే ఈ భాగోతం నడిపించాడా..? దీని వెనుక మరొకరు ఉన్నారా..? రహస్య గోదాములో భారీ ఎత్తున రేషన్ బియ్యం నిల్వలు ఉన్నాయని, అక్కడ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డైరెక్టర్ మహేశ్‌నాయుడు సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆదోని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ శ్రీరాం ద ృష్టికి తీసుకెళ్లినా ఎందుకు ఏర్పాటు చేయలేదు..? అనే ప్రశ్నలు తెలుత్తున్నాయి.

**నాడు బేతంచర్లలో..** నంద్యాల జిల్లా బేతంచర్ల పట్టణంలో వైసీపీ హయాంలో చక్రం తిప్పిన అప్పటి ఓ కీలక మంత్రి సమీప బంధువులకు చెందిన గోదాములో రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ చేశారనే సమాచారంతో సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డైరెక్టర్ మహేశ్‌నాయుడు తనిఖీ చేయగా 1,200 బస్తాలు బియ్యం అక్రమంగా నిల్వ చేసినట్లు గుర్తించారు. ఆ గోదాం నిర్వాహకులకు రూ.60 లక్షలు ఫైన్ వేసినట్లు తెలిసింది. ఆ తరువాత పాణ్యంలో దాడులు చేసి ఒక గోదాంలో 750 బస్తాలు, మరో గోదాంలో 217 బస్తాలు పేదల బియ్యం సీజ్ చేశారు. నందికొట్కూరు ఎంఎల్‌ఎస్ పాయింట్‌లో తనిఖీలు చేస్తే.. వివిధ దాడుల్లో పట్టుబడి సీజ్ చేసిన దాదాపు 900 బస్తాలు బియ్యం మాయం చేసినట్లు గుర్తించారు. కర్నూలు జిల్లాలో కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామం సమీపంలో పేదల బియ్యం అక్రమ రవాణా చేస్తున్న లారీని సీజ్ చేసి 135 బస్తాలు (54 క్వింటాళ్లు) బియ్యం, తుగ్గలి మండలం రాంపల్లి సమీపంలో అక్రమ రవాణా చేస్తున్న లారీ, ఓ కారును సీజ్ చేసి 1,100 క్వింటాళ్ల రేషన్ బియ్యం పోలీసులు సీజ్ చేశారు. వెలుగు చూసిన సంఘటనలు కొన్ని. నిఘా కళ్లకు గంతలు కట్టి నెలనెల వందల లారీల రేషన్ బియ్యం సరిహద్దులు దాటికి కరా?టకకు తరలిపోతున్నాయనే ఆరోపణలు బలంగా ఉన్నాయి.

**సివిల్ సప్లయ్ మంత్రికి ఫిర్యాదు చేస్తాను** మా తనిఖీలో 50 కిలోలు చొప్పున తూకం వేసి రవాణాకు సిద్ధం చేసిన దాదాపు 1,500–1,800 బస్తాలు ఉన్నట్లు గుర్తించాం. తెల్లారాక 109 బస్తాలే ఉన్నాయని డిప్యూటీ తహసీల్దారు బాబు చెప్పారు. రాత్రి వీఆర్‌ఓ సమక్షంలోనే సీజ్ చేశాం. దీనిపై సివిల్ సప్లయ్ శాఖ మంత్రి నాదెండ్ల మనోహన్, ఏపీ సివిల్ సప్లయ్ కార్పొరేషన్ ఎండీ మంజీర్ జిలానీసమూన్‌కు ఫిర్యాదు చేస్తాను.

**రమేశ్‌నాయుడు, డైరెక్టర్, ఏపీ సివిల్ సప్లయ్ కార్పొరేషన్**

**విచారణ చేయిస్తాం** ఆదోనిలోని ఓ గోదాంలో రహస్యంగా నిల్వ చేసిన 109 బస్తాల రేషన్ బియ్యం సీజ్ చేసినట్లు మండల అధికారుల నుంచి మాకు సమాచారం వచ్చింది. దీనిపై సమగ్ర విచారణ చేయిస్తాం. అంతకుమంచి మాకు సమాచారం లేదు.

# అవినీతి ఉండొద్దు

ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వంపై అత్యధిక స్థాయిలో సంత ృప్తి వ్యక్తమైనట్టు ఐవీఆర్ఎస్, సీఎస్‌డీఎస్ అభిప్రాయ సేకరణలో వెల్లడైందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రజాభిప్రాయ సేకరణపై టెక్నికల్ ఆడిటింగ్ జరపాలని, సమస్యలు ఉన్న చోట సంత ృప్తి పెంచేలా చూడాలని చంద్రబాబు ఆదేశించారు. సంక్షేమం, ఉద్యోగాల కల్పన, రహదారులు వంటి 10 ముఖ్యమైన ప్రజా సమస్యలకు ఎక్కువ ప్రాధాన్యమిచ్చి.. వాటి పరిష్కారానికి క ృషి చేయాలన్నారు. వర్క్ ఫ్రమ్ హెూమ్ వివరాలతో పాటు పెట్టుబడుల రాక, నైపుణ్య శిక్షణతో ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయో తెలియజేయాలని ఆదేశించారు. 175 నియోజకవర్గాల్లో జాబ్ మేళాలు నిర్వహించడంతో పాటు ఆగస్టు 15 కల్లా అన్ని సేవలను వాట్సాప్ గవర్నెన్స్ (మన మిత్ర) ద్వారా అందించాలని తెలిపారు. మరోవైపు దివ్యాంగులు, వ ృద్ధులకు రేషన్ సరుకులు ఇంటికి తీసుకువెళ్లి అందించే ప్రక్రియ మరింత మెరుగ్గా జరిగేలా ఆలోచన చేయాలని అధికారులను ఆదేశించారు. చౌకధరల దుకాణాలను పెంచడం, నగదు లేదంటే కూపన్లు ఇవ్వడం వంటి ప్రత్యామ్నాయాలపై లబ్ధిదారుల అభిప్రాయాలు తీసుకోవాలంటూ సీఎం దిశానిర్దేశం చేశారు. ఉచిత ఇసుక విధానం అమలులో ఇసుక లేని చోట్ల సంత ృప్తి, ఇసుక ఉన్న చోట అసంత ృప్తి ఉండటంపై ప్రాంతాల వారీగా అధ్యయనం చేయాలని చెప్పారు.అవినీతి ఉండొద్దు

# సవాల్ చేస్తే సౌండ్ ఆగిపోయింది

కరవైందని, ఇది ఆయన వైఖరికి నిదర్శనమని లోకేశ్ వ్యాఖ్యానించారు. “సవాల్ చేస్తే సౌండ్ ఆఫ్!” అంటూ జగన్‌ను ఉద్దేశించి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. “బురద చల్లడం పారిపోయి ప్యాలెస్‌లో దాక్కోవడం జగన్ గారికి అలవాటు. తల్లికి వందనం డబ్బులు నా జేబులోకి వెళ్ళాయి అంటూ చేసిన ఆరోపణలు 24 గంటల్లో నిరూపించాలని ఛాలెంజ్ చేసాను. సమయం ముగిసింది, రుజువు చెయ్యలేదు, క్షమాపణ కోరలేదు. అందుకే మిమ్మల్ని ఫేకు జగన్ అనేది. లీగల్ యాక్షన్ ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండండి. సమయం లేదు మిత్రమా! శరణమా... న్యాయ సమరమా? తేల్చుకోండి” అంటూ జగన్ కు లోకేశ్ అల్టిమేటమ్ జారీ చేశారు. ఏపీ ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం పథకంలో విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.13 వేలు, మిగతా రూ.2 వేలు పాఠశాలలు/కాలేజీల అభివ ృద్ధి నిధుల నిమిత్తం ఆయా జిల్లాల కలెక్టర్ల ఖాతాల్లో జమ చేస్తున్నారు. అయితే, ఈ రూ.2 వేలు మంత్రి నారా లోకేశ్ జేబులోకి పోతున్నాయంటూ వైసీపీ నేతలు ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే నారా లోకేశ్ సవాల్ విసిరారు.

# జగన్ పర్యటనలో రాళ్ల దాడి...

నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు వాహనాలు హెలీప్యాడ్ వరకు వచ్చాయని, పట్టణంలో శాంతియుతంగా ఉన్న ఇతర పార్టీల కార్యకర్తలపై వైసీపీ శ్రేణులు దాడికి ప్రయత్నించి చెప్పులు, రాళ్లు విసిరారని నోటీసులో పేర్కొన్నట్టు వివరించారు. ఈ దాడుల్లో పోలీసులు కూడా గాయపడ్డారని, వారి విధులకు ఆటంకం కలిగించారని తెలిపారు. పొగాకు బోర్డు కార్యాలయంలోకి కూడా కార్యకర్తలు చొరబడి బేళ్లను తొక్కి ఆస్తినష్టం చేశారని ఆరోపించారు. జరిగిన ఘటనలకు బాధ్యత వహించాల్సిన స్థాయిలో ఉన్నందున, మీపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని ఎమ్మెల్యేను నోటీసు ద్వారా కోరినట్లు సీఐ వివరించారు.

**అరెస్టుల పర్వం** మరోవైపు, ఈ ఘటనకు సంబంధించి అరెస్టుల పర్వం కొనసాగుతోంది. శుక్రవారం 9 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు, శనివారం మరో 15 మందిని అరెస్ట్ చేశారు. దీంతో ఈ కేసులో అరెస్టయిన వారి సంఖ్య 24కు చేరింది. మరికొందరు నిందితులు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు.

# 20, 21 తేదీల డీఎస్సీ పరీక్షలు మార్పు

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రభుత్వం ప్రతిషా‘త్మకంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈనెల 20, 21 తేదీల్లో జరగాల్సిన మెగా డీఎస్సీ పరీక్షల తేదీలను మార్చినట్లు కన్వీనర్ ఎంవీ క ృషా?రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఆ రెండు రోజుల్లో పరీక్షలు జరగాల్సిన అభ్యర్థులకు జూలై 1, 2 తేదీల్లో పరీక్షలు నిర్వహిస్తామని, ఈమేరకు హాల్‌టికెట్లను ఈనెల 25న ఏపీడీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతామని తెలిపారు. యోగా దినోత్సవం వల్ల పరీక్షలకు హాజరయ్యే వారుఇబ్బందులకు పడకూడదనే ఈ నిర?యం తీసుకున్నామన్నారు.

# మా నేతలపై కేసులు కామన్

‘కూటమి ప్రభుత్వంలో రానున్న నాలుగేళ్లు వైసీపీ నాయకులపై కేసులు పెట్టడం కామన్‌గా మారుతుంది’ అని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరమణారెడ్డి అన్నారు. నెల్లూరు జిల్లా కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డితో శనివారం పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీ అనంత వెంకటరామిరెడ్డిలతో కలసి కేతిరెడ్డి ములాఖత్ అయ్యారు. అనంతరం మీడియాతో కేతిరెడ్డి మాట్లాడుతూ... ‘కూటమి ప్రభుత్వంలో విద్యాసంస్థల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించలేరు. కనీసం జైల్లో అయినా మంచి సౌకర్యాలు కల్పిస్తే ప్రభుత్వం మారిన తర్వాత టీడీపీ నేతలు జైలుకు వచ్చినప్పుడు పనికొస్తాయి’ అని అన్నారు. పెద్దిరెడ్డి మాట్లాడుతూ... ‘గతంలో ఎప్పుడు లేనివిధంగా దొంగలకు పోలీసులు పీటీ వారెంట్లు వేసినట్లు ఈ ప్రభుత్వంలో రాజకీయ నాయకులపై పోలీసులు పిటీ వారెంట్లు వేస్తున్నారు’ అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నేటితో బదిలీల ప్రక్రియ పూర్తి

## ఇప్పటివరకూ 25,397 ఎస్జీటీల బదిలీ

సెకండరీ గ్రేడ్ టీచర్ల బదిలీల ప్రక్రియ దాదాపుగా పూర్తయ్యింది. ఇప్పటివరకూ 11 జిల్లాల్లో బదిలీలు పూర్తికాగా మరో రెండు జిల్లాల్లో ఆదివారం పూర్తవుతాయని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వి.విజయరామరాజు తెలిపారు. పశ్చిమగోదావరి, క ృషా?, కర్నూలు, కడప, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో శనివారం రాత్రితో బదిలీలు పూర్తయ్యాయి. అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో నేడు పూర్తయ్యే అవకాశం ఉంది. మొత్తం 31,072 మంది బదిలీల్లో ఉండగా శనివారం సాయంత్రానికి 25,397 మంది బదిలీ అయ్యారు. కాగా, బదిలీలు పూర్తయినవారు సోమవారం కొత్త పాఠశాలల్లో చేరేవిధంగా వెంటనే బదిలీల ఆర్డర్లు సిద్ధంచేయాలని అధికారులు ఆదేశించారు. ప్రభుత్వం వెబ్ కౌన్సెలింగ్ ఆధారంగా బదిలీలు చేపట్టాలని నిర?యించినా, ఉపాధ్యాయులు పట్టుబట్టడంతో మాన్యువల్‌గా కౌన్సెలింగ్ చేపట్టారు. అయినా వేగవంతంగా బదిలీలు పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

## అభివ ృద్ధే ఆకర్షిస్తోంది..

నూజివీడు ఎంపీపీ ఆరేపల్లి శిరీష శనివారం మంత్రి కొలుసు పార్థసారథి సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నారు. ఎంపీపీ శిరీషతో పాటు మరో 40 మంది వైసీపీ కార్యకర్తలను తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాదరంగా తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివ ృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకొన్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా నెరవేస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందనారు. దూరద ృష్టి, పరిపాలనా దక్షకుడు అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న అభివ ృద్ధిని చూసి వచ్చే ప్రతీవారికి ప్రత్యేక గౌరవం తెలుగుదేశం పార్టీ ఇస్తుందని మంత్రి అన్నారు.

## వరుడి చేయి వణికిందని... పెళ్లి రద్దు చేసుకున్న వధువు!

బీహార్‌లోని కైమూర్ జిల్లాలో ఒక విచిత్ర సంఘటన వెలుగుచూసింది. అంగరంగ వైభవంగా జరుగుతున్న పెళ్లి వేడుకలో, అత్యంత కీలకమైన సింధూరధారణ సమయంలో వరుడి చెయ్యి వణకడంతో ఆగ్రహించిన వధువు పెళ్లిని రద్దు చేసుకుంది. వరుడు పిచ్చివాడని, అతన్ని తాను వివాహం చేసుకోనని తేల్చి చెప్పింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే, కైమూర్ జిల్లాలో జరిగిన ఈ వివాహానికి వరుడు బంధుమిత్రులతో అట్టహాసంగా పెళ్లి ఊరేగింపుతో వధువు ఇంటికి చేరుకున్నాడు. సంగీతం, సంబరాలతో పెళ్లి కార్యక్రమాలన్నీ సజావుగా సాగుతున్నాయి. ద్వారపూజ, వరా?ట్ వంటి ముఖ్యమైన క్రతువులన్నీ పూర్తయ్యాయి. అంతా సవ్యంగానే ఉందని అందరూ భావిస్తున్న తరుణంలో, సింధూరధారణ ఘట్టం వచ్చింది. వరుడు, వధువు నుదుట సింధూరం పెట్టే సమయంలో అతని చేతులు వణకడం వధువు గమనించింది.

# అవినీతిని సహించేది లేదు... రుజువైతే చర్యలు తప్పవు

## ఆరోపణలు వస్తే తక్షణ విచారణ...
## ‘జీరో కరెప్షన్ ఏపీ’ లక్ష్యం
## 10 ముఖ్యమైన ప్రజా సమస్యలపై ద ృష్టిపెట్టి పరిష్కరించండి
## ఐవీఆర్ఎస్ ప్రజాభిప్రాయ సేకరణపై సమీక్షలో సీఎం చంద్రబాబు

**అమరావతి, చీఫ్ బ్యూరో జూన్ 14 నంది పత్రిక** ఏ శాఖలో, ఎక్కడ, ఎవరు అవినీతికి పాల్పడినా సహించేది లేదని... జీరో కరెప్షన్ దిశగా రాష్ట్రంలో పాలనా వ్యవస్థను నిర్మించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఎక్కడ అవినీతి జరుగుతుందో అక్కడ ప్రధానంగా ద ృష్టి పెట్టి విచారణ జరపాలని... అవినీతి రుజువైతే తక్షణం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏడాది పాలనపై ప్రజల నుంచి... వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై వ్యక్తమైన అభిప్రాయాలపై శనివారం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వంపై అత్యధిక స్థాయిలో సంత ృప్తి వ్యక్తమైనట్టు ఐవీఆర్ఎస్, సీఎస్‌డీఎస్ ప్రజాభిప్రాయ సేకరణలో వెల్లడైందని... అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రజాభిప్రాయ సేకరణపై టెక్నికల్ ఆడిటింగ్ జరపాలని... సమస్యలు ఉన్న చోట సంత ృప్తి పెంచేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. సంక్షేమం, ఉద్యోగాలకల్పన, రహదారులు వంటి 10 ముఖ్యమైన ప్రజా సమస్యలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి...వాటి పరిష్కారానికి క ృషి చేయాలని చెప్పారు. వర్క్ ఫ్రమ్ హెూమ్, పెట్టుబడుల రాక, నైపుణ్య శిక్షణతో ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయో తెలియజేయాలన్నారు. 175 నియోజకవర్గాల్లో జాబ్ మేళాలు నిర్వహించడంతో పాటు, ఆగస్ట్ 15 కల్లా అన్ని సేవలను వాట్సప్ గవర్నెన్స్ మన మిత్ర కింద అందించాలని స్పష్టం చేశారు. మరోవైపు...వికలాంగులు, వ ృద్ధులకు రేషన్ సరుకులు ఇంటికి తీసుకువెళ్లి అందించండ మరింత మెరుగ్గా జరిగేలా ఆలోచన చేయాలన్నారు. చౌకధరల దుకాణాలను పెంచడం, నగదు... లేదంటే కూపన్లు ఇవ్వడం వంటి ప్రత్యామ్నాయాలపై లబ్ధిదారుల అభిప్రాయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. అలాగే ఉచిత ఇసుక విధానం అమలులో...ఇసుక లేని చోట్ల సంత ృప్తి, ఇసుక ఉన్న చోట అసంత ృప్తి ఉండటంపై ప్రాంతాల వారీగా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.



**ప్రజాభిప్రాయం ఇలా :** పింఛన్ల పింపిణీ : అవినీతి లేదని 85 శాతం మంది, ఇంటిదగ్గరే ఇస్తున్నారని 87.8 శాతం, ఉద్యోగుల ప్రవర్తన బావుందని 83.9 శాతం మంది ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయం వ్యక్తం చేశారు. సీఎస్‌డీఎస్ ఫీల్డ్ సర్వేలో లబ్ధిదారులను నేరుగా కలిసి ప్రశ్నించగా...పింఛన్ల పింపిణీలో అవినీతి లేదని 93.9 శాతం మంది, ఇంటిదగ్గరే ఇస్తున్నారని 93.3 శాతం, ఉద్యోగుల ప్రవర్తన బావుందని 73.3 శాతం మంది–పర్వాలేదు అని 23.1 శాతం మంది చెప్పారు.

**అన్న క్యాంటీన్లు :** పరిశుభ్రంగా ఉన్నాయని 80.5 శాతం, ఆహారం నాణ్యత బావుందని 79.3 శాతం, సమయపాలన పాటిస్తున్నారని 80.8 శాతం మంది ఐవీఆర్ఎస్ ద్వారా చెప్పారు.

**ఆస్పత్రి సేవలు :** క్వాలిటీ చెకప్‌పై 68.4 శాతం, రక్త పరీక్షలపై 55 శాతం, ఉచిత మందుల పంపిణీపై 65.5 శాతం, సిబ్బంది ప్రవర్తనపై 71.3 శాతం సంత ృప్తి వ్యక్తం చేశారు.

**మున్సిపల్ సేవలు :** రోజూ చెత్త సేకరణపై 68.1 శాతం, 24 గంటల్లో చెత్త డంప్ తరలింపుపై 57 శాతం సంత ృప్తి చెందారు.

**ఆలయాలు :** సౌకర్యాలకు సంబంధించి 68 శాతం దర్శనం బావుందని, 63.6 శాతం సౌకర్యాలు బావున్నాయని, 77.7 శాతం ప్రసాదం నాణ్యత బావున్నాయని భక్తులు చెప్పారు.

**ఏపీఎస్ఆర్టీసీ :** శుభ్రత, సీటింగ్ విషయంలో 53.4 శాతం, నీటి సౌకర్యం 45.2 శాతం, టాయిలెట్స్‌పై 56 శాతం, బస్సు సమయం–రూట్ వివరాలపై 61.5 శాతం, 69 శాతం మంది బస్సులు సమయానికి బయల్దేరుతున్నాయని, 69.7 శాతం సమయానికి చేరుకుంటున్నామని, 72.4 శాతం సిబ్బంది ప్రవర్తన బావుందని, 69.7 శాతం రక్షణ కలిగి ఉన్నాయని చెప్పారు.

**దీపం–2 :** ఎక్కువ డబ్బు వసూళ్లు చేయడం లేదని 62.8 శాతం చెప్పారు.

**రేషన్ :** నెలనెలా రేషన్ సరుకులు తీసుకుంటున్నామని 75.1 శాతం, నాణ్యత బావుందని 73.8 శాతం చెప్పారు.

**ఎరువులు :** లభ్యత ఉందని 60.9 శాతం మంది రైతులు చెప్పారు.

**విత్తనాలు :** సమయానికి విత్తనాల సరఫరా జరిగిందని 63 శాతం చెప్పారు.

**గంజా, డ్రగ్స్ :** తమ ప్రాంతంలో డ్రగ్స్ సంబంధిత సమస్య ఉందని 27.4 శాతం, పోలీసులు స్పందిస్తున్నారని 54.5 శాతం మంది చెప్పారు.

మహిళలపై హింస : పబ్లిక్ ప్రాంతాల్లో వేధింపులు ఉన్నాయని 27.8 శాతం, పోలీసుల స్పందన బావుందని 59.5 శాతం, పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని 56.3 శాతం మంది అభిప్రాయం వ్యక్తం చేశారు.

రిజిస్ట్రేషన్ సేవలు : స్లాట్ బుకింగ్ ప్రాసెస్‌పై 63.4 శాతం సంత ృప్తి వ్యక్తం చేయగా, అవినీతి లేదని 62.3 శాతం మంది చెప్పారు.

**ఇసుక :** రిజిస్ట్రేషన్ ప్రాసెస్‌పై 70.6 శాతం, లభ్యతపై 67.5 శాతం, ధర పైన 61.1 శాతం సంత ృప్తి వ్యక్తం చేశారు. రెవెన్యూ సేవలు : ఎఫ్ లైన్‌పై ఎక్కువ డబ్బులు వసూళ్లు చేయడం లేదని 77.4 శాతం, పాస్‌బుక్ సర్వేలో ఎక్కువ మొత్తం తీసుకోలేదని 75.1 శాతం చెప్పారు.

ఎలక్ట్రిసిటీ : నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అవుతోందని 61.6 శాతం చెప్పారు.

పంచాయతీ సేవలు : ఇంటింటికీ చెత్త సేకరణ జరుగుతోందని 56.7 శాతం చెప్పారు.

ఎన్టీఆర్ వైద్య సేవ : అడ్మిషన్లపై 86.2 శాతం, సేవలపై 81.3 శాతం, ఆరోగ్య మిత్ర సాయంపై 82.4 శాతం మంది సంత ృప్తి వ్యక్త చేయగా... అవినీతి లేదని 78.5 శాతం అన్నారు.

## ఆపరేషన్ సిందూర్ అనంతరం తొలిసారి విదేశీ పర్యటనకు వెళుతున్న ప్రధాని మోదీ

దేశంలో ఇటీవల చేపట్టిన ‘ఆపరేషన్ సిందూర్’ విజయవంతం కావడం తెలిసిందే. ఈ కీలక పరిణామం అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన తొలి విదేశీ పర్యటనకు శ్రీకారం చుట్టారు. జూన్ 15 నుంచి 19వ తేదీ వరకు ఆయన సైప్రస్, కెనడా, క్రొయేషియా దేశాల్లో పర్యటించనున్నారు. ‘ఆపరేషన్ సిందూర్’ ఇచ్చిన నూతనోత్సాహంతో ప్రధాని చేపడుతున్న ఈ యాత్ర, అంతర్జాతీయంగా భారత్ ప్రాముఖ్యతను మరింత పెంచుతుందని దౌత్య వర్గాలు భావిస్తున్నాయి. ఈ పర్యటన వివరాలను విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) శనివారం అధికారికంగా ప్రకటించింది. **సైప్రస్ పర్యటన** పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ తొలుత జూన్ 15, 16 తేదీలలో సైప్రస్‌లో ఉంటారు. ఆ దేశ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ప్రత్యేక ఆహ్వానం మేరకు ఈ పర్యటన ఖరారైంది. విశేషమేమిటంటే, రెండు దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని సైప్రస్‌ను సందర్శించడం ఇదే మొదటిసారి. నికోసియాలో అధ్యక్షుడు క్రిస్టోడౌలిడెస్‌తో ప్రధాని మోదీ ఉన్నత స్థాయి చర్చలు జరుపుతారు. అనంతరం లిమాసోల్‌లో ప్రముఖ పారిశ్రామికవేత్తలతో సమావేశం కానున్నారు.

# దొంగలించి దొరికిపోయారు.






**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లాలోని పలు ప్రాంతాలలో, విజయనగరం జిల్లాలోని, ప్రకాశం జిల్లాలోని వివిద పోలీస్ స్టేషన్ ల పరిదిలలో జరిగిన ఇంటి తాళాలు పగలగొట్టి దొంగతనము కేసులలో నంద్యాల జిల్లా పోలీసులు ముద్దాయిలను అరెస్టు చేశారు. నంద్యాల పట్టణంలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ " గౌరవ నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాల మేరకు, నందికొట్కూర్ ఇన్స్పెక్టర్ మరియు సిసిఎస్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ , నందికొట్కూర్ సిబ్బంధి హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు కానిస్టేబుల్ బాలక ృష?, కానిస్టేబుల్ 3309 ఓబయ్య , సిసిఎస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఇబ్రహీం, యేసుదాస్, చంద్రశేఖర్ కానిస్టేబుల్స్ గంగారం, చిన్న మద్దిలేటి, మాలిక్ బాష క ృష?మ నాయుడు, నాగరాజ్ మరియు వెంకటేశ్వర్లు లు 2025 వ సంవత్సరము నందికొట్కూర్ టౌన్ లోని బాలజీనాగర్ లోని ఇంటికి వేసిన తాళాలు పగలకొట్టి ఇంటిలోని ప్రవేశించి ఇంట్లో ఉన్న బీరువాలను పగలగొట్టి దొంగతనం చేసిన వేముల శివ శంకర్, 28 సంవత్సరాలు తండ్రి వి. రామస్వామి గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర సుందరనగర్, మిర్యాలగూడ, నల్గొండ జిల్లా, తెలంగాణ స్టేట్ మరియు గుత్తికొండ పవనకుమార్, 32 సంవత్సరాలు తండ్రి జి. బాలకోటయ్య,గాంధీనగర్, పాత గుంటూర్, గుంటూర్ జిల్లాలను నిన్నటి దినము అనగా వ 13.06.2025 తేది సాయంత్రం 500. గంటల సమయములో నందికొట్కూరు టౌన్ బయట ఆత్మకూరు రోడ్డు వైపున కేజీ రోడ్డు పక్కన గల సుంకులమ్మ గుడి దగ్గర అదుపులోకి తీసుకొని ఇద్దరి వద్ద నుండి నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలోని రెండు కేసులు, నందికొట్కూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రెండు కేసులు, నంద్యాల 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక కేసు, వెలుగోడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు, విజయనగరం జిల్లా భోగాపురం పోలీస్ స్టేషన్ లోని ఒక కేసుకు సంబందించి సుమారు 394 గ్రాముల బంగారు, 326 గ్రాముల వెండి ఆభరణములను ఒక ల్యాప్ టాప్, ను సీజ్ చెయ్యడమైనది. స్వాదినం చేసుకున్న బంగారు, వెండి మరియు లెనోవా, ల్యాప్ టాప్ ల విలువ సుమారు 39 లక్షల రూపాయలు ఉంటాయి . నందికొట్కూర్ పోలీసుస్టేషన్ కేసులో ఈ ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేయడమైనది. గతంలో ఈ ఇద్దరు ముద్దాయిలు గుంటూర్, కడప, కర్నూల్, నెల్లూరు, విశాకపట్నం, ఈస్ట్ గోదావరి, రాజమండ్రి, అనంతపూర్, అన్నమయ్య ప్రకాశం మరియు నంద్యాల జిల్లాలోని వివిద పోలీస్ స్టేషన్ ల పరిదిలలో జరిగిన ఇంటి దొంగతనము కేసులలో పాల్గొన్నారు. ఈ ముద్దాయిలు గతంలో చేసిన దొంగతములలో నెల్లూరు, కడప, గుంటూర్ జైళ్లకు కు పోయి వచ్చినట్లు తెలిపారు. మొదటి వ్యక్తి వేముల శివ శంకర్ పై సుమారు 21 దొంగతనాలు కేసులు ఉన్నాయని, రెండవ వ్యక్తిగుత్తి కొండ పవన్ కుమార్ పై సుమారు 36 దొంగతనులు కేసులు ఉన్నాయని తెలిపారు. ఈ సందరరేగా కర్నూల్ డి ఐ జి కోయ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్ , నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్, నంద్యాల అడిషనల్ ఎస్పీ యగంధర్ బాబుగారు నిందితుని అరెస్ట్ లో కీలక పాత్ర పోషించిన పోలీస్ ఆపీసర్స్ ను మరియు వారి సిబ్బందిని ప్రత్యేకముగా అభినందించడమైనది.

# నాలుగు దేవాలయ భూములకు వేలం పాటలు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 14 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కడమల కాల్వ గ్రామంలోని నాలుగు దేవాలయ భూములకు సంబంధించి దేవాదాయ శాఖ అధికారులు శనివారం వేలం పాటలో నిర్వహించారు. శివ నందీశ్వర, చెన్నకేశవ స్వామి, వెంకటేశ్వర స్వామి, భైరవ స్వామి దేవాలయాలకు సంబంధించిన భూములను ఒక ఏడాది కౌలు నిమిత్తమై వేలం పాటలను నిర్వహించారు. నందీశ్వర దేవస్థానం కు సంబంధించి 23.28 ఎకరాలు ఉండగా గత సంవత్సరము నాలుగు లక్షల 69 వేల రూపాయల కు వేలంపాటలు నిర్వహించగా ఈ సంవత్సరం ఐదు లక్షల ఇరవై రెండు వేల రూపాయలకు వేలంపాట జరిగింది. ఇందులో 5300 రూపాయల ఆదాయం లభించింది. చెన్నకేశవ స్వామి దేవస్థానం కు సంబంధించి 35.12 ఎకరాలు ఉండగా గత సంవత్సరం 7,70,000 రూపాయలకు వేలం నిర్వహించగా ఈ సంవత్సరం 843 వేలకు వేలం జరిగింది. ఇక్కడ కూడా 73 వేల రూపాయల ఆదాయం వచ్చింది. వెంకటేశ్వర స్వామి కి సంబంధించి 4.04 ఎకరాలు ఉండగా గత సంవత్సరం లక్ష అరవై ఎనిమిది వేల రూపాయలకు పోగా ఈ సంవత్సరం లక్ష 66 వేల రూపాయలకే వేలం జరుగగా 2000 రూపాయల ఆదాయం తగ్గిపోయింది. శ్రీ భైరవ స్వామి దేవస్థానం కు సంబంధించి పది పాయింట్ 70 ఎకరాలు ఉండగా గత సంవత్సరం రెండు లక్షల 34 వేల రూపాయలకు వేలం పోగా ఈ సంవత్సరం నాలుగు లక్షల 6 వేల రూపాయలకు వేలంపాట జరిగింది దీంతో ఇక్కడ లక్ష 72,000 ఆదాయం వచ్చింది. ఈ భూముల బహిరంగ వేలం కార్యక్రమంలో పర్యవేక్షణాధికారిగా రామలింగారెడ్డి, గడివేముల దేవస్థానంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగప్రసాద్ తో పాటు బండి ఆత్మకూరు ఎస్ఐ జగన్మోహన్,పోలీస్ సిబ్బంది దేవస్థానం అర్చకులు గ్రామ పెద్దలు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా అంతర్జాతీయ రక్తదాన దినోత్సవం వేడుకలు





**నంద్యాల ప్రతినిధి. జూన్ 14 . (పల్లె వెలుగు ):** నంద్యాల రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో స్థానిక నంద్యాల పట్టణంలోని కేసీ కెనాల్ కాంపౌండ్ లో గల రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ఆవరణంలో అంతర్జాతీయ రక్తదాన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు సెవెన్ హిల్స్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై రక్తం గ్రూపులు కనుక్కున్న శాస్త్రవేత్త కార్ల్ ల్యాండ్ స్టానర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి కేక్ కట్ చేసి రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కోశాధికారి నాగేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ భాష, తెలకపల్లి చైతన్య, యాకూబ్, రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ టెక్నీషియన్ రమేష్, నంద్యాల మండల రెడ్ క్రాస్ నాయకులు నాగేశ్వర్ రెడ్డి, సోహెల్, రెడ్ క్రాస్ సభ్యులు షాషా, షేక్షా, రెడ్ క్రాస్ సిబ్బంది సమీ, కవిత తదితరులు పాల్గొన్నారు .1900 సంవత్సరంలో శాస్త్రవేత్త కార్ల్ ల్యాండ్ స్టానర్ రక్త గ్రూపులను కనుక్కోవడం జరిగిందని ఆయన పుట్టినరోజులు పురస్కరించుకొని అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవం జరుపుకుంటారని తెలిపారు. ఈ సందరరేగా రక్తదానంపై అవగాహన కల్పించే కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవం సందరరేగా ప్రతి ఒక్కరూ రెడ్ క్రాస్ యాప్ లో రక్తదాతలుగా నమోదు చేసుకోవాలని రెడ్ క్రాస్ రాష్ట్ర ప్రెసిడెంట్ గౌరవ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చిన సందరరేగా ఈ క్రింది లింకు ద్వారా నమోదు చేసుకోవాలని తెలియజేశారు.

# యోగా చేయడం వల్ల అన్ని రకాల రుగ్మతలు మాయం

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 14 :** దినచర్యగా ప్రతిరోజు యోగాను చేయడం వల్ల శరీరంలోని అన్ని రకాల రుగ్మతలు మాయమవుతాయని అధికారులు పేర్కొన్నారు. దీన్ని ఒక అలవాటుగా చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి అబ్దుల్ రెహమాన్ మండల పరిషత్ అభివ ృద్ధి అధికారి దస్తగిరి తాసిల్దార్ పద్మావతి పేర్కొన్నారు. యోగ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని అన్ని గ్రామాలలోని ప్రభుత్వ ఉద్యోగులు సచివాలయ ఉద్యోగులు ప్రజలకు యోగ పై అవగాహన కల్పిస్తూ యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. బండి ఆత్మకూరు సచివాలయం వన్ నందు మండల స్థాయి అధికారులు యోగా కార్యక్రమంలో పాల్గొని వివిధ రకాలైన ఆసనాలను వేసి ప్రజల చేత కూడా వేయించారు. ప్రస్తుత పరిస్థితులలో పని ఒత్తిడి జయించేందుకు మానసిక ప్రశాంతను పొందేందుకు యోగాను సాధన చేయడం ఒకటే మార్గం అని అన్నారు. నిత్యం యోగాను సాధన చేయడం వల్ల మన ఆరోగ్యాన్ని మనమే బాగు చేసుకునే వీలుంటుందని అన్నారు. యోగా చేయడం వల్ల ఎంతో ఆనందభూతిని పొందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అక్బర్, వీఆర్వోలు నాగేశ్వరరావు, యేసు పాదం యోగా శిక్షకులు నాగేశ్వరరావు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు, చిన్నారుల సంరక్షణ కొరకు "శక్తి"వంతమైన యాప్.





## శక్తి యాప్ రిజిస్ట్రేషన్ చేసుకోండి. ఆపదనుండి రక్షణ పొందండి. ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్.

**పల్లె వెలుగు నంద్యాల.** రాష్ట్ర ప్రభుత్వం మహిళలు భద్రత రక్షణ కొరకు అందుబాటులోకి తీసుకువచ్చిన శక్తి యాప్ ఉపయోగం, సేవలు, నిక్షిప్తం, రిజిస్ట్రేషన్ గురించి జిల్లాలో ప్రతి మహిళ, బాలికలకు, విద్యార్థులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలనే నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా వ్యాప్తంగా 06 ప్రత్యేక శక్తి బ ృందాలను ఏర్పాటు చేయడం జరిగింది.

**జిల్లా లో శక్తి బ ృందాల కార్యాచరణ .** ఈ శక్తి పోలీస్ బ ృందాల వారు నిరంతరం పాఠశాలలు, కళాశాలలు వద్ద గస్తీ నిర్వహిస్తూ విద్యార్థినులు ఎదుర్కొంటున్న ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ వంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటారు. పాఠశాలలు, కళాశాలలలో విద్యార్థినీలకు, మహిళలకు సంబంధించి చట్టాలపై అవగాహన కల్పిస్తూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సెల్ ోడిఫెన్స్ లకుక సంబంధించి అవగాహన కల్పించారు. మారుమూల ప్రాంతాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి మహిళల సంరక్షణ మరియు భద్రతకు సంబంధించి మరేదైనా సమస్యలను కూడా పరిష్కరించారు. స్లం ఏరియా లో సింగల్ పేరెంట్, డ్రాప్ ను గుర్తించి సంబంధిత డిపార్టుమెంటు లతో కలిసి వారి సంరక్షణ కు చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్లం ఏరియాలలో లో శక్తి వారియర్ గ్రూప్ ఏర్పాటు చేసి, వారి వివరాలను నమోదు చేసుకొని, సదరు గ్రూప్ కు ఒక శక్తి టీం మెంబర్ ను మెంటర్ గా వ్యవహరిస్తారని అన్నారు. ఉమెన్, హాస్టల్ గర్ల్స్, విజిట్ చేసి అక్కడ సీసీ కెమెరాలు గురించి, సెక్యూరిటీ గురించి మరియు అక్కడ ఉండే విమెన్ అండ్ గర్ల్స్ లతో ఇంటరాక్షన్ ఏర్పాటు చేసి వారి సమస్యలు తెలుసుకొని, సంబంధిత అధికారులకు తెలియజేస్తామని అన్నారు. పి ఓ సి ఎఫ్ ఓ కేసు లలోని బాధితులతో మాట్లాడి వారికి భరోసా కల్పిస్తారు. విమెన్ అండ్ గర్ల్ మిస్సింగ్ కేసులలోని కుటుంబాల వద్దకు వెళ్లి వారితో మాట్లాడి, తప్పిపోయిన వారు కనుగొనడంలో సహాయం అందిస్తారు. వేధింపులు, బెదిరింపులు, గ ృహహింస, అత్యాచారం, లైంగిక దాడులు, ఈవ్ టీజింగ్, మానవ అక్రమ రవాణా, బలవంతపు వివాహాలు, బాల్య వివాహాలు అపహరణాలు, ఫోటో మారొరేగ్ వంటి సమస్యలను కూడా పరిష్కరించడానికి క ృషి చేస్తారు.

**శక్తి టీం బ ృందాల ద్వారా అవగాహన కార్యక్రమాల వివరాలు.** నంద్యాల జిల్లా నందు ఇప్పటి వరకు స్కూల్స్/కాలేజీలలో 39 అవేర్నెస్ ప్రోగ్రాం జరిగాయి. 07 అపార్ట్మెంట్స్ మరియు 26 స్లం ఏరియాలలో లో శక్తి యాప్ గురించి అవగాహన కల్పించడమైనది. సెక్యూరిటీ వేరే గ్రూప్స్ ఏర్పాటు చేయడమైనది. 4800 లు శక్తి యాప్ లు రిజిస్టర్ చేయడం జరిగినది. 48 జనరల్ పిటిషన్, 20 పిజిఆర్ఎస్ పిటిషన్ తరుగు బాటు చేయడం జరిగినది.

**శక్తి టీం బ ృందాల వివరాలు :-** నంద్యాల జిల్లాలో మహిళలు మరియు చిన్నారుల సంరక్షణార్థం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా రూపొందించిన శక్తి యాప్ సేవలను నంద్యాల జిల్లాలోని మహిళలు మరియు చిన్నారులకు అందించుటకు ఎస్సై/ఏ ఎస్సై స్థాయి అధికారితో ఒక్కో బ ృందంలో 06 మంది పోలీసు సిబ్బంది మరియు అధికారులు ఉండేట్లు 06 శక్తి పోలీస్ బ ృందాలను జిల్లలో పనిచేయుచున్నయి, అందులో భాగంగా ఆళ్లగడ్డ, ఆత్మకూరు,డోన్ ,పోలీస్ సబ్ డివిజన్లలో ఒక్కో బ ృందం పని చేస్తుందని, నంద్యాల కు సంబంధించి సబ్ డివిజన్ పరిధిలో ఒక్క బ ృందం మరియు నంద్యాల హెడ్ క్వాటర్ కు సంబంధించి 2 బ ృందాలు పని చేస్తున్నాయి. ఇందుకు సంబంధించి ఆళ్లగడ్డ మరియు డోన్ సబ్ డివిజన్ శక్తి బ ృందాలు శ్రీమతి గౌతమి ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, మహిళా పి.యస్ అధ్వర్యంలో పని చేస్తున్నాయని, మిగిలిన శక్తి బ ృందాలు కే.జయరాములు, ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, మహిళా పి.యస్ అధ్వర్యంలో పని చేస్తున్నాయని, ఈ బ ృందాలన్నిటికి మరియు విమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ కి అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్.యుగంధర్ బాబు నోడల్ ఆఫీసర్ గా ఉంటూ వారికి దిశా నిర్దేశం చేస్తూ పర్యవేక్షిన చేయుచున్నారు.

**శక్తి యాప్ రిజిస్టర్ చేసుకొని విధానం :-** శక్తి యాప్ ను గూగుల్ ప్లేస్టోర్ నుండి ఫోన్లలో డౌన్లోడ్ చేసి నిక్షిప్తం(ఇన్స్టాల్) చేసుకుని తదుపరి ఎవరికి వారు తమ వ్యక్తిగత సమాచారంతో శక్తి యాప్ నందు రిజిస్టర్ చేసుకోవాలి. అప్పటి నుండి ఈ శక్తి యాప్ సేవలను మనం పొందగలము.

**శక్తి యాప్ ద్వారా పొందగలిగే సేవలు :-** 1) పోలీస్ డిస్టరీ - రాష్ట్రంలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పేరులు మరియు ఫోన్ నంబర్లు.

2 దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్లో- ఆపద సమయాల్లో పోలీస్ వారి సహాయాన్ని కోరడానికి దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ల వివరాలు తెలుసుకోవచ్చు. 3) ఫైల్ కంప్లీట్ ప్రమాద, అత్యవసర సమయాలలో పోలీస్ స్టేషన్కు వెళ్లకుండానే ఈ శక్తి యాప్ నుండి ఫోన్ ద్వారానే ఫిర్యాదు చేసే అవకాశం వుంది. 4) ట్రాక్ మై ట్రావెల్ :- ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి ఆటోలు ఇతర వాహనాల్లో ఒంటరిగా ప్రయాణించే సందరాల్లో సురక్షిత ప్రయాణం కోసం శక్తి యాప్ లోని సేఫ్ ట్రావెల్ అనే ఆప్షన్ ను నొక్కి పోలీస్ కంట్రోల్ రూమ్ వారి సహాయంతో రక్షణ పొందవచ్చు. 5) రిక్వెస్ట్ ఫ్యామిలీ కౌన్సిలింగ్ - వేధింపులు, గ ృహహింస, బలవంతపు వివాహాలు బాల్యవివాహాలు మొదలగు వాటికి సంబంధించి ఫ్యామిలీ కౌన్సిలింగ్ కోరవచ్చుని తెలిపారు 6) ఎస్ ఓ ఎస్, గెస్ట్ టూర్ ఎ- ఆపద సమయాల్లో యాప్ ని ఓపెన్ చేసి దానిలో ఉన్న ?? బటన్ నొక్కడం ద్వారా గానీ (లేదా) యాప్ లోని "హ్యాండ్ గెస్చర్" అనే సదుపాయాన్ని ఉపయోగించి ఫోనును అటూ - ఇటూ ఊపి కూడా పోలీస్ వారి సహాయాన్ని పొందవచ్చు. 7) %ఔఫ్టఘ్యఘజూజూ +శీజవతీఅఘఅఎవ% వాట్సప్ గవర్నేన్స- కూటమి ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన వాట్సాప్ గవర్నన్స్ సేవలను ఈ యాప్ లో ఇచ్చిన లింకు ద్వారా పొందవచ్చు. బహిరంగ మద్యపానం, గంజాయి, మాదకద్రవ్యాలు, వినియోగం, పబ్లిక్ న్యూసెన్స్ తదితర అంశాలపైన కూడా ఫిర్యాదు చేయవచ్చు. డయల్ 100, డయల్ 112 నంబర్లకు యాప్ నుంచి నేరుగా కాల్ చేయవచ్చు. శక్తి వాట్స్ అప్ నెంబర్ 7993485111 కు నేరుగా కాల్ చేయవచ్చును. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుంది. ఈ యాప్ ద్వారా ఫిర్యాదు అందుకున్న మా శక్తి బ ృందాల వారు నిమిషాల వ్యవధిలో బాధితుల వద్దకు చేరుకొని వారికి సహాయం అందించడానికి క ృషి చేస్తారు. కావున మహిళలు ఈ శక్తి యాప్ ను తమ ఫోన్లలో నిక్షిప్తం (ఇన్స్టాల్) చేసుకుని ఆపద సమయాలలో పోలీసు వారి సహాయాన్ని పొందవచ్చుని తెలియజేశారు.



# సమస్యలపై స్పందించని అధికారులు



## అలసత్వమా! కాదు నిర్లక్ష్యమే!

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 14 : ప్రజలు వివిధ రూపాల్లో అంటే పనుల రూపేనా జీఎస్టీ ల రూపేనా ట్యాక్స్ ల రూపేనా ప్రభుత్వానికి డబ్బు చెల్లిస్తున్నారు. ఈ చెల్లించిన పన్నులను అధికారులకు ప్రభుత్వం జీతాల రూపంలో చెల్లిస్తూ ఉంది. ఈ కారణంగా ప్రజల సొమ్ము తింటున్న అధికారులు తమ వ ృత్తికి న్యాయం చేయాల్సిన అవసరం ఉంది. ప్రజా సేవకులుగా పనిచేయాల్సిన అవసరం కూడా ఎంతైనా ఉంది. ప్రజా సమస్యలపై స్పందించాల్సిన అవసరం కూడా ఉంది. మరి సమస్యలపై స్పందిస్తున్నారా అంటే లేదు సరి కదా ఈ విషయంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారు. కాదు! కాదు! మాకేమి పట్టింది లే! అంటూ నిర్లక్ష్యంగా కూడా వ్యవహ రిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చి రాగానే నాలుగు గోడలకే పరిమితం అవుతున్నారు. ప్రజలు తమ సమస్యలను అధికారులకు విన్నవించుకునే సమయంలో సమస్యలను పరిష్కరించాల్సింది పోయి వాటిని కిందిస్థాయి సిబ్బందికి రుద్దేస్తున్నారు. సమస్యలు వివిధ రూపాల్లో పత్రికల్లో వచ్చినప్పుడు వాటిని కూడా కిందిస్థాయి సిబ్బంది పైకి రుద్దడం దారుణంగా ఉంది. ఒకవేళ సమస్యల గురించి గట్టిగా ప్రశ్నిస్తే నిధులు లేవు వచ్చాక చేస్తామంటూ దాటేస్తూ ఉండటం కూడా సర్వసాధారణంగా మారుతూ ఉంది. మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు కో కొల్లలుగా ఉన్నప్పటికీ అధికారులు వాటిని పరిష్కరించడంలో విఫలమవుతూ ఉండటం వల్ల సమస్యలపై ఫిర్యాదు చేసేందుకు ప్రజలు వెనకాడుతున్నారు. అధికారులు నాలుగోడలకే పరిమితం అవుతూ ఉండటంవల్ల తమ సమస్యలను వారి ద ృష్టికి తెచ్చినప్పటికీ ప్రయోజనం శూన్యమని ప్రజలు పెదవి విరుస్తున్నారు. దీరకాలికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల కూడా అధికారులు ఏ మాత్రం ద ృష్టి సారించడం లేదు. ఇందుకు ఉదాహరణగా లింగాపురం బిటి రోడ్డు సాక్షి భూతంగా నిలుస్తుంది. సంత జుటూరు,పరమటూరు గ్రామాల మధ్యలో నుండి లింగాపురం రోడ్డు ఏర్పాటు అయ్యింది. మూడు కిలోమీటర్లు ఉన్న ఈ రోడ్డు ను గతంలో బీటీ రోడ్డుగా నిర్మించారు. ప్రస్తుతం ఈ రోడ్డు గుంతల మయంగా మారి బురదమల్లను తలపిస్తూ ఉంది. పాదచారులతో పాటు, ద్విచక్ర వాహనదారులు సైతం ఈ రోడ్డుపై వెళ్లాలంటే అబ్బో! అంటున్నారంటే ఈ రోడ్డు ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. స్వర్గీయ మాజీ ఎంపీ భూమా నాగిరెడ్డి సొంత ఊరు లింగాపురం కావడంతో గతంలో భూమ ఈ గ్రామం పై ద ృష్టి సారించి అనేకమార్లు రోడ్లకు నిధులు కేటాయించడం జరిగింది. నిధుల విషయము లో మంజూరు చేయించుకునేందుకు తాము ఎన్నో తిప్పలు పడాల్సి వస్తుందని రోడ్ల నిర్మాణాల విషయంలో నాణ్యత పాటించి తీరాల్సిందేనంటూ భూమా నాగిరెడ్డి గతంలో కాంట్రాక్టర్లను హెచ్చరించిన సంఘటనలు కూడా అనేకం ఉన్నాయి. ప్రస్తుతం రోడ్ల నాణ్యత విషయంలో ఎవరూ కూడా ప్రత్యేక శ్రద్ధ వహించడం లేదు. లింగాపురం రోడ్డు పుష్కర కాలం నుండి మరమ్మతులకు నోచుకోక పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నది బహిరంగ రహస్యం. ఇక గ్రామంలో కూడా



అంగన్వాడి పాఠశాల పరిసరాల్లో రస్తా కూడా అధ్వాన్నంగా తయారైంది. ప్రస్తుతం ఆ ప్రాంతం అంతా మురికి గుంతను తలపిస్తూ ఉంది. పలువురు పాత్రికేయులు ఈ విషయాన్ని ప్రెస్ గ్రూపులలో పెట్టడంతో పంచాయతీ అధికారులు హుటాహుటిన ఇక్కడికి చేరుకొని నిలువ ఉన్న నీళ్లపై ఆయిల్ చల్లే ప్రయత్నాలను చేస్తున్నారు. బురద నీళ్లు ఇలా నిలువ ఉండటం వల్ల ఈ ప్రాంతంలో దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఉంది. ఇప్పటికే ఇబ్బడి ముబ్బడిగా వర్షాలు పడుతూ ఉండటంతో గ్రామంలో దోమలు సైతం స్వైర విహారం చేస్తూ ఉన్నాయి. అధికారులు ఇప్పటికైనా కళ్లు తెరిచి లింగాపురం రోడ్డును మరమ్మతు చేయించి దోమల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తూ ఉన్నారు

# చేగువేరా 97వ జయంతికి ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నివాళులు




నంద్యాల ప్రతినిధి. జూన్ 14 . (పల్లె వెలుగు ):ప్రపంచ విప్లవకరుడు చేగువేరా 97వ జయంతి సందరరేగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారాని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ఆర్ నాయక్ డివైఎఫ్ఐ జిల్లా నాయుకులు శివ మాట్లాడుతూ ప్రపంచ విప్లవకారుడు చేగువేరా ఫ్యాషన్ కి మోడల్ కి సంబంధించిన వ్యక్తి కాదని ప్రపంచ మానవతా వాదని అన్నారు. ప్రపంచంలో ఎక్కడా ఎప్పుడూ ఎవరికీ అన్యాయం జరిగినా స్పందించడానికి సిద్ధంగా ఉండమని గొప్ప సందేశం ఇచ్చారని అన్నారు. ప్రతి సమస్యను చూసి చలించి పోతున్నావా నీవే నా మిత్రుడవు అని అన్నారని తెలియచేశారు. అర్జెంటీనాలో పుట్టి క్యూబా కోసం పోరాటం చేసి క్యూబా స్వాతంత్రం అనంతరం బొలివియా దేశం కోసం పోరాటం చేస్తూ మరణించారని తెలియచేశారు.ఒక దేశం ఇంకో దేశం పై యుద్ధం చేయడం ద్వారా ఆ దేశ ప్రజలకు నష్టం జరుగుతుందని చేగువేరా భావించే వారిని అన్నారు. యుద్ధాలు సమస్యలకు పరిష్కారాలు కావని అనేవారని యుద్ధాలకు వ్యతిరేకంగా మాట్లాడారని తెలియజేశారు. నేడు ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు జరుగుతున్నాయని దానికి వ్యతిరేకంగా యువత మాట్లాడాల్సిన అవసరం ఉందని అన్నారు. రాయలసీమ పేరుతో ఉత్తరాంధ్ర పేరుతో తెలంగాణ పేరుతో పాకిస్తాన్ చైనా,పేర్లతో రాజకీయం చేసే నాయకులకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.భారతదేశంలో ఉపాధి ఉద్యోగం కోసం యువతీ యువకులు పెద్ద ఎత్తున పోరాటం చేయాలని దానికి చేగువేరా సూర్తి తోడవాలని మీకు అండగా ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ తోడుగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు సందీప్,రోహిత్,సాయి,రాజేష్ పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తాం




నంద్యాల ప్రతినిధి. జూన్ 14 . (పల్లె వెలుగు ):రాష్ట్రవ్యాప్తంగా 13000 మందికి పైగా ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని రాష్ట్ర మంత్రి నారాయణ కి సమ్మె నోటిస్ అందజేసిన సమస్యలను పరిష్కారానికి క ృషి చేయడం లేదని ఈనెల 20 తర్వాత సమ్మెలోకి వెళితే ప్రజలు పడే ఇబ్బందులకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు కే మహమ్మద్ గౌస్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ అన్నారు. ముందుగా మున్సిపల్ కార్యాలయం నుండి సంజీవనగర్, శ్రీనివాస్ సెంటర్, కల్పనా సెంటర్ మీదుగా గాంధీ చౌక్ వరకు 250 మందికి పైగా కార్మికులు ర్యాలీలో పాల్గొని గాంధీ చౌక్ సెంటర్ లో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రామాంజనేయులు, రంగనాథ్, సహాయ కార్యదర్శి బాలదుర్గన్న, వీరితోపాటు యూనియన్ జిల్లా నాయకులు భాస్కరాచారి,సీనియర్ నాయకులు క ృష?య్య,రామక ృష?, ఆదాము, మురళి, రాజశేఖర్, సతీష్, సిద్దయ్య బిబి లతోపాటు 250 మంది కార్మికులు పాల్గొనడం జరిగింది.అనంతరం యూనియన్ గౌరవాధ్యక్షులు కే మొహమ్మద్ గౌస్, జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, సిఐటియు పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్, యూనియన్ జిల్లా నాయకులు భాస్కరాచారి లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కారం చేయడంలో ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదని గత 15 రోజుల క్రితం రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ గారికి ఇంజనీరింగ్ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను వివరించడం జరిగిందని, ముఖ్యంగా జీవో నెంబర్ 36 ప్రకారం కార్మికుల అందరికీ 21 వేల రూపాయలు ఇవ్వాలని, గ్రేడ్లలో ప్రకారం అయితే 24 వేల రూపాయలు వర్తించే అవకాశం ఉందని, పది సంవత్సరాలు చేసి రిటైర్ అయిన వారందరికీ 75 వేల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని, మ ృతి చెందిన కార్మికులకు 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికుల కు పదవి విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని, చనిపోతే మట్టి ఖర్చులకు 20 వేల రూపాయలు ఇవ్వాలని, హెల్త్ అలవెన్స్ లను పెంచాలని కోరుతూ గత ప్రభుత్వాయంలో ఒప్పుకున్న హామీలకు వెంటనే జీవోలను విడుదల చేసి కార్మికులను కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు.ముఖ్యంగా గత ప్రభుత్వా హాయంలో 22 రోజుల సమ్మె కాలంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని టెంట్ ల దగ్గరికి వెళ్లి మున్సిపల్ కార్మికులకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు హామీ ఇవ్వడం జరిగిందని, అయితే అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన ఇంజనీరింగ్ కార్మికుల జీవితాలలో ఎలాంటి మార్పులు జరగడంలేదని సమస్యలను పరిష్కరించమంటే నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ఇదేవిధంగా ప్రభుత్వం మొండిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఇంజనీరింగ్ కార్మికులు చేయాల్సిన పనులను నిలిపివేస్తామని, అప్పుడు ప్రజలకు నీరు కరెంటు ఇతరత్రా ముఖ్యమైన పనులను నిలిపివేస్తామని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని ప్రజల నుండి తీవ్రమైన వ్యతిరేకత ప్రభుత్వం పైన ఏర్పడుతుందని ఇప్పటికైనా కళ్ళు తెరుచుకోకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

# పేదల సమస్యలు ప్రభుత్వాలకు పట్టడం లేదు.

**పేదలు సాధించుకున్న చట్టాలను ప్రభుత్వాలు కాల రాస్తున్నాయి.**

**ప్రభుత్వ భూములు పేదల ఇళ్ల స్థలాలు, సాగుభూములకు పంపిణీ చేయాలి.**

**సి హెచ్ కోటేశ్వరరావు, ఆవుల శేఖర్ డిమాండ్.**




పల్లె వెలుగు నంద్యాల రూరల్. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలు పోరాడి సాధించుకున్న చట్టాలను కాలరాస్తున్నాయని ఉపాధి హామీ చట్టం, అటవీ హక్కుల సంరక్షణచట్టం, సమాచార హక్కు చట్టం, 2013 భూ సేకరణ చట్టం, కార్మికుల చట్టాలతో పాటు ఇతర చట్టాలను ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా పేదల సమస్యలు పరిష్కారం చేయడం లేదని, ఎన్నికల ముందు హామీలు ఇవ్వడం, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకపోవడం ప్రభుత్వాలకి అలవాటుగా మారిపోయిందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ కోటేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ లు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పై తీవ్రంగా ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నంద్యాల జిల్లా జనరల్ బాడీ సమావేశం నంద్యాల సిపిఐ ఆఫీస్ లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాప్ అధ్యక్షతనజరిగింది. సిహెచ్ కోటేశ్వరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, చేతివ ృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామాంజనేయులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగానాయుడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కే రాధాక ృష?లు పాల్గొన్నారు. ఈ సమావేశం లో పాల్గొన్న వారిని ఉద్దేశించి కోటేశ్వరరావు, ఆవుల శేఖర్ లు మాట్లాడుతూ దున్నేవాడికే భూమి కావాలని భూ పోరాటాలు చేసిన సందరరేగా, దేశవ్యాప్తంగా భూ పోరాటాలు ఉత ృతమై ఇందిరా గాంధీ ప్రభుత్వంలో భూ సంస్కరణల చట్టం అమలులోకి వచ్చిందని, కానీ భూసంస్కరణల చట్టం సక్రమంగా అమలు చేయడం లేదని అన్నారు. లక్షలాది ఎకరాల ప్రభుత్వభూములు ఖాళీగా ఉన్నప్పటికీ పేదవాడికి పంచడానికి ప్రభుత్వాలకు మనసు రావడంలేదని అన్నారు. పేదల సాగులో, అదీనం లో ఉన్న సాగు భూములు, ఇళ్లస్థలాలకు పట్టాలివ్వకుండా రెవెన్యూ అధికారులు పేదలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. పైసలిస్తేనే పేదవారికి న్యాయం జరుగుతుందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో కోనేరు రంగారావు భూకమిటీ సిఫారసులు చాలా స్పష్టంగా పేదవాడికి ప్రతి కుటుంబానికి రెండు ఎకరాల భూమి, ఐదు సెంట్లు ఇళ్ల స్థలం ఇవ్వచ్చుని చెప్పినప్పటికి, ఇప్పటివరకు అధికారం లోకి వచ్చిన ఏ ఒక్క ముఖ్యమంత్రి కూడా ఆసిఫార్సులను అమలు చేయడం లేదని అన్నారు. కోనేరు రంగారావు భూ కమిటీ సిఫారసులు రెవెన్యూ కార్యాలయాల్లో బూజుపట్టిపోయాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పేదల చేతుల్లో ఉండాల్సిన ప్రభుత్వ భూములు అధికార పలుకుబడి,మరియు కండగలిగిన వారి చేతుల్లోకి వెళ్తున్నాయని వారు తీవ్రంగా ధ్వజమెత్తారు.ఎన్నికలు ముందు చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ హామీలు తో పాటు ఇతర హామీలను అమలు చేస్తానని పేదలకు ఆశచూపి ఇప్పటివరకు సూపర్ సిక్స్ హామీలను ఎందుకు అమలు చేయడం లేదని వారు ప్రశ్నించారు.రాష్ట్రము లో ఉపాధి హామీలో ఉపాధి హామీ కూలీలు చేసిన పనికి ఇప్పటి వరకు 10 వారాల పెండింగ్ బకాయిలు ఉన్నాయని,ఉపాధి బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారని వారు ప్రభుత్వాన్ని నిలదీశారు.ఇళ్ల స్థలాలు కోసం పేదలు ఆందోళనలు చేస్తున్నప్పటికి ప్రభుత్వం మొద్దు నిద్ర లో ఉండిపోయిందని, స్థలాలు ఇవ్వడం లో తీవ్ర జాప్యం ఎందుకని, మాటల గారడితో కాలం వెళ్ళబుచుతున్నారని వారు ధ్వజమెత్తారు. రాష్ట్ర వ్యాప్తంగా భూసమస్యలు రోజు రోజు కి పెరుగుతున్నా ప్రభుత్వం చోద్యం చూస్తున్నదని, పేదల అదీనం లో వున్న ప్రభుత్వభూములకు అడంగల్, 1బి లు రావడం లేదని, దీని వల్ల బ్యాంకుల్లో రుణాలు రెన్యూవల్ చేసుకోవడం చాలా ఇబ్బందిగా తయారయ్యిందని,ఇది చాలా దారుణమని వారు ఆవేదన వ్యక్తం చేసారు.ఈ సమావేశం లో చేతి వ ృత్తి దారులసమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామాంజినేయులు, సిపిఐ జిల్లా కార్యదర్శి యన్ రంగా నాయుడులు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో పేదలకు ఇళ్ల స్థలాలు కావాలని పోరాటాలు చేసినప్పటికి ప్రభుత్వం మరియు రెవిన్యూ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు.నంద్యాల పట్టణం చుట్టూప్రక్కల ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీ పేదవారి కోసం ఆ భూములను ఉపయోగించకుండా, డబ్బులు వున్నవారికి ఆ భూములను అధికారులు అమ్ముకుంటున్నారన్నారు. టిడ్ కో ఇల్లు కూడా నంద్యాల పట్టణంలో ఉన్నప్పటికీ మాజీ ముఖ్యమంత్రి జగన్, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబులు నిర్లక్ష్యం చేస్తుండడం వల్ల అవి పాడుపడిపోయాయని అన్నారు.ఇప్పటికయినా టిడ్ కో ఇల్లు పేదలకు ఇవ్వాలని లేని పక్షంలో భవిష్యత్తు లో పేదలతో టిడ్ కో ఇళ్ల లోకి తీసుకెళ్లి ఎర్ర జెండాలు ఆధ్వర్యంలో పాలు పొంగిస్తామని వారు హెచ్చరించారు. జిల్లాలో అధికార పార్టీ అండదండలతో ఉపాధి హామీలో దొంగ మస్టర్లు వేసుకొని డబ్బులు దండుకుంటున్నారని, ఆరోపించారు. అధికార పార్టీ నాయకుల అండదండలతో ఉపాధి హామీలో అవినీతి పెచ్చిరిల్లిపోయిందని అన్నారు. భవిష్యత్తులో పేదల సమస్యలపై జిల్లాలో పోరాటాలు చేస్తామని వారు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కే రాధక ృష?మాట్లాడారు. సమావేశం లో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక ృద్దీన్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నారాయణ, సంజీవులు, హరి,తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి ముందు ఇటీవల అహమ్మాదాబాద్ లో జరిగిన విమానప్రమాదం లో మరణించిన వారికి రెండు నిముషాలు మౌనం పాటిస్తూ సంతాపం తెలియజేయడం జరిగిందని జిల్లా అధ్యక్షులు కే రాధక ృష? తెలిపారు. జిల్లా కమిటి లో చేర్పులు, మార్పులు చేయడం జరిగింది. జిల్లా అధ్యక్షులు కే రాడాక ృష?, జిల్లా కార్యదర్శి బాబాఫక ృద్దీన్, ఆర్గనైసింగ్ కార్యదర్శి నారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్ లతోపాటు జిల్లా ఆఫీస్ ఆఫీస్ బేరర్లు గా యన్ రంగనాయుడు, సంజీవులు, ప్రతాప్ లను ఎన్నుకోవడం జరిగింది.

## మదర్సాలపై కావాలని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు..రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మదర్సాలు, మసీదుల అభివ ృద్ధికి క ృషి చేస్తోందని రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్ పేర్కొన్నారు. నగరంలోని రోజా వీధిలోని మదర్సా వద్ద రోజా మసీదు ప్రపోజ్డ్ కమిటీ సభ్యులతో కలిసి ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో రోజా వీధిలో ఉన్న మదర్సాను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. మదర్సా నిర్వహణ గురించి ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. తమ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒక్కొక్క వ్యవస్థను క్రమపద్దతిలో గాడిలో పెడుతున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగానే రోజా వీధిలోని మదర్సా ద్వారా ఆదాయం పొందేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ విషయంపై ఇప్పటికే వక్ఫ్ బోర్డు అధికారులను సంప్రదించి వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. మదర్సా ద్వారా వచ్చే ఆదాయాన్ని రోజా మసీదు నిర్వహణకు ఉపయోగించాలన్న ఆలోచనలో ఉన్నామన్నారు. ఎందుకంటే ప్రతి నెలా రోజా మసీదు నిర్వహణకు రూ. 20 వేల నుండి రూ.25వేల దాకా ఖర్చవుతుందన్నారు. మసీదుకు వచ్చే ఆదాయం కంటే ఖర్చు అధికంగా ఉందని పేర్కొన్నారు. మదర్సాను ఇప్పుడు ప్రతి రోజూ ఒక గంటసేపు ట్యూషన్ చెప్పే సమయానికి మాత్రమే ఉపయోగించుకుంటున్నారని చెప్పారు. సమీప ప్రాంతంలోనే మరొక మదర్సా కూడా ఉన్నట్లు తెలిపారు. రెండు మదర్సాలు దగ్గరగా ఉండటం వల్ల ఈ మదర్సా ఎక్కువగా ఉపయోగపడటం లేదన్నారు. ఇక్కడకు వచ్చే 15 మంది విద్యార్థులు రోజా మసీదులో విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో దీని ద్వారా ఆదాయం వచ్చేలా చేసి.. వచ్చే డబ్బును రోజా మసీదు నిర్వహణకు ఉపయోగించుకుంటే ఎంతో మేలు జరుగుతుందన్నారు. అయితే కొందరు గిట్టని వ్యక్తులు దీనిపై విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర మంత్రి టి.జి భరత్ అనుచరులు మదర్సాలను కబ్జా చేస్తున్నారని తప్పుడు సందేశాలు ప్రజల్లోకి తీసుకెళ్తున్నారన్నారు. మంత్రి టి.జి భరత్ మదర్సాలు, మసీదుల అభివ ృద్ధి కోసం పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. వక్ఫ్ బోర్డు భూములు కబ్జాకు గురవ్వకుండా ఆయన చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ తప్పుడు ప్రచారాలు ప్రజలు నమ్మొద్దని రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్ ప్రజలను కోరారు.

# యోగా సాధనతో మానసిక ప్రశాంతత

**నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు**

**యోగా దినోత్సవం కోసం సన్నాహక ప్రదర్శన**

**17న 5 వేల మంది పారిశుద్ధ్య కార్మికులతో యోగా**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ప్రతి రోజూ యోగ ఆసనాలతో మానసిక ప్రశాంతత లభిస్తుందని నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు అన్నారు. శనివారం ఆయన బుధవారపేటలోని 30వ సచివాలయ పరిధిలో యోగా దినోత్సవం కోసం సన్నాహక సాముహిక ప్రదర్శనలో పాల్గొని, యోగా ఆసనాలు చేశారు. ఈ సందరరేగా మేనేజర్ మాట్లాడుతూ.. ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని, యోగా వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తూ, సమాజంలో యోగాను విస్త ృతంగా తీసుకెళ్తున్నామన్నారు. యోగాంధ్ర మాసోత్సవంలో భాగంగా శనివారం నగరంలో అన్ని సచివాలయాల పరిధిల్లో సన్నాహక సాముహిక ప్రదర్శనలు చేపట్టామని, వేలాది మంది ప్రజలు ఇందులో పాల్గొన్నారని పేర్కొన్నారు. ఈ నెల 17న ఔట్‌డోర్ స్టేడియంలో 5 వేల మంది పారిశుద్ధ్య కార్మికులతో యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. గడిచిన మూడు వారాలుగా విద్యార్థులు, యువత, మహిళలు, ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, వ ృద్ధులు ఉత్సాహంగా ఆసనాల్లో పాల్గొనడం తమకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు. మేనేజర్‌తో పాటు ఆర్ఐ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తాం. సిఐటియు.



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** రాష్ట్రవ్యాప్తంగా 13000 మందికి పైగా ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని రాష్ట్ర మంత్రి నారాయణ కి సమ్మె నోటీస్ అందజేసిన సమస్యలను పరిష్కారానికి కృషి చేయడం లేదని ఈనెల 20 తర్వాత సమ్మెలోకి వెళితే ప్రజలు పడే ఇబ్బందులకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు కె మహమ్మద్ గౌస్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ అన్నారు. ముందుగా మున్సిపల్ కార్యాలయం నుండి సంజీవనగర్, శ్రీనివాస్ సెంటర్, కల్పనా సెంటర్ మీదుగా గాంధీ చౌక్ వరకు 250 మందికి పైగా కార్మికులు ర్యాలీలో పాల్గొని గాంధీ చౌక్ సెంటర్ లో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రామాంజనేయులు, రంగనాథ్, సహాయ కార్యదర్శి బాలదుర్గన్న, వీరితోపాటు యూనియన్ జిల్లా నాయకులు భాస్కరాచారి,సీనియర్ నాయకులు కృష?య్య,రామకృష?, ఆదాము, మురళి, రాజశేఖర్, సతీష్, సిద్దయ్య బిబి లతోపాటు 250 మంది కార్మికులు పాల్గొనడం జరిగింది. అనంతరం యూనియన్ గౌరవాధ్యక్షులు కే మొహమ్మద్ గౌస్, జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, సిఐటియు పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్, యూనియన్ జిల్లా నాయకులు భాస్కరాచారి లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కారం చేయడంలో ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదని గత 15 రోజుల క్రితం రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కి ఇంజనీరింగ్ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను వివరించడం జరిగిందని, ముఖ్యంగా జీవో నెంబర్ 36 ప్రకారం కార్మికుల అందరికీ 21 వేల రూపాయలు ఇవ్వాలని, గ్రేడ్లలో ప్రకారం అయితే 24 వేల రూపాయలు వర్తించే అవకాశం ఉందని, పది సంవత్సరాలు చేసి రిటైర్ అయిన వారందరికీ 75 వేల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని, మృతి చెందిన కార్మికులకు 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికుల కు పదవి విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని, చనిపోతే మట్టి ఖర్చులకు 20 వేల రూపాయలు ఇవ్వాలని, హెల్త్ అలవెన్స్ లను పెంచాలని కోరుతూ గత ప్రభుత్వాయంలో ఒప్పుకున్న హామీలకు వెంటనే జీవోలను విడుదల చేసి కార్మికులను కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వా హాయంలో 22 రోజుల సమ్మె కాలంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని టెంట్ ల దగ్గరికి వెళ్లి మున్సిపల్ కార్మికులకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు హామీ ఇవ్వడం జరిగిందని, అయితే అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన ఇంజనీరింగ్ కార్మికుల జీవితాలలో ఎలాంటి మార్పులు జరగడంలేదని సమస్యలను పరిష్కరించమంటే నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ఇదేవిధంగా ప్రభుత్వం మొండిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఇంజనీరింగ్ కార్మికులు చేయాల్సిన పనులను నిలిపివేస్తామని, అప్పుడు ప్రజలకు నీరు కరెంటు ఇతరత్రా ముఖ్యమైన పనులను నిలిపివేస్తామని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని ప్రజల నుండి తీవ్రమైన వ్యతిరేకత ప్రభుత్వం పైన ఏర్పడుతుందని ఇప్పటికైనా కళ్ళు తెరుచుకోకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

# టికెట్ల అవకతవకలు వాస్తవమే..

**జిల్లా దేవదాయ శాఖ అధికారి మోహన్.**



**మహానంది,పల్లె వెలుగు** మహానంది దేవస్థానంలో ఈ నెల 10న టికెట్ల విషయంలో అవకతవకలు జరిగిన విషయం వాస్తవమే అని శనివారం నంద్యాల జిల్లా దేవదాయశాఖ అధికారి ఎస్.మోహన్ తెలిపారు. దేవదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు మహానంది దేవస్థానంలో విచారణ చేపట్టామన్నారు.ఇందులో ఆరు మంది భక్తులకు ఇచ్చిన టికెట్లల్లో, ఐదు మందికే ఇవ్వటం, మరో ముగ్గురు టికెట్లు కొంటె ఇద్దరికే ఇవ్వడం జరిగిందన్నారు. వీటిని పరిశీలిస్తే రెండు టికెట్లు ఇవ్వకుండా 40 రూపాయలు మోసం జరిగిందని తెలిపారు. ఒక్క రూపాయి మోసం జరిగినా తప్పిదం.. తప్పిదమే కాబట్టి, తక్షణ చర్యల్లో భాగంగా, టికెట్ల గోల్మాల్ చేసిన ఏజెన్సీ సిబ్బందిని విధుల నుంచి తొలగించామని తెలిపారు. అనంతరం టికెట్ కౌంటర్లను పరిశీలించారు. ఆలయాల్లో అవినీతి జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. భక్తులతో మర్యాదగా మెలుగుతూ, దేవదాయ శాఖకి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఏవైనా అక్రమాలు జరిగితే నేరుగా ఆఫీసులో గాని, తమకు గానీ ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. గత సంవత్సరం కాలంగా రెగ్యూలర్ ఈవో లేనందున ఇలాంటి అవకతవకలు తావిస్తున్నాయని మండలంలోని ప్రజలు, భక్తులు చర్చించుకుంటున్నారు.ఆయన వెంట దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ హరిచంద్రారెడ్డి, ఆలయ ఏఈవో మధు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగాలు ఇప్పిస్తాం





## పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీజీ భరత్...

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం జిల్లా కు పరిశ్రమలు తీసుకుని రావడానికి, విధ్యాభివృద్ధికి చాలా కృషి చేస్తున్నదని పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. శనివారం ఉదయం కర్నూలు పట్టణ ఉస్మానియా కాలేజీ ఆవరణలో నిర్మించిన రాష్ట్రీయ ఉఛతేర శిక్ష అభియాన్ ( రూసా ) ఆధ్వర్యంలో ఒక కోటి రూపాయలతో నిర్మించిన అదనపు తరగతుల భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీజీ. భరత్. ఈ కార్యక్రమంలో ఎంపీ బస్తిపాటి నాగరాజు ,మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందరరేగా కాలేజీ విద్యార్థులు మరియు సిబ్బందిని ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ... ఉస్మానియా కళాశాల పూర్వపు విద్యార్థి అయిన నేను రాష్ట్ర మంత్రిగా రూసా నిర్మించిన అదనపు తరగతుల భవనాలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కళాశాలలోని సిబ్బంది అందరితోనూ నాకు పరిచయాలు ఉన్నాయని తెలిపారు. ఈ కళాశాలలో చదువుకున్న వారిలో చాలామంది విదేశాల్లో స్థిరపడ్డారని , రాజకీయాల్లో కూడా బాగానే రాణిస్తున్నారని తెలిపారు. ఈ కళాశాలలో మంచి అనుభవం ఉన్న సిబ్బంది ఉన్నారని విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు. ఈ సందరరేగా ఎంపీ బస్తిపాటి నాగరాజును ఉద్దేశించి లెక్చరర్ గా అనుభవం ఉన్న మీరు ఈ కాలేజీ విద్యార్థులకు లెక్చరర్ గా మరియు మెంబర్ అఫ్ పార్లమెంట్ గా ఉన్న మీ అనుభవాన్ని విద్యార్థులతో పంచుకోవాలని మంత్రి కోరారు .2018 వ సంవత్సరం లో మొదలుపెట్టిన ఈ భవనాలను రాష్ట్ర ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కాలంలో ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ నిర్మాణ పనులని కూడా పూర్తి చేస్తామని తెలియజేశారు .గత ప్రభుత్వ ఐదు సంవత్సరాల కాలంలో అభివృద్ధి జరగలేదని తెలియజేశారు. జిల్లాలో పరిశ్రమలను తీసుకుని వచ్చి యువతకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత మంత్రిగా నేను తీసుకుంటున్నానని , కావున విద్యార్థులు మీరు చదివిన , చదువుతున్న డిగ్రీలతో పాటు అదనంగా ఉద్యోగం సాధించటానికి అవసరమైన విజ్ఞానాన్ని సమపార్జించు కోవాలని కోరారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు విద్యార్థుల సంక్షేమం కొరకు చాలా కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు. ఈ కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా విద్యార్థులకు మేలు చేసే కార్యక్రమాలు నిర?యాలు తీసుకుంటూ ఉండదని తెలిపారు. స్థానిక ప్రజల కోరిక మేరకు ఉస్మానియా కళాశాలలో వాకింగ్ ట్రాక్ నిర్మించే చర్యలు తీసుకుంటామని మంత్రి తెలియజేశారు. కర్నూలు పాతబస్తీలో రోడ్లు ఇరుకుగా ఉన్నాయని కావున స్థానిక ప్రజలు రోడ్ల వెడల్పు చేయటానికి సహకరించాలని ఈ సందరరేగా మంత్రి కోరారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ రూసా నిధులతో అదనపు తరగతుల నిర్మాణాలకు ప్రారంభోత్సవం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు కర్నూలు పర్యటనకు వచ్చినప్పుడు డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ స్థలాలను చూపించి వాటి నిర్మాణాలను త్వరగా పూర్తిచేసే చర్యలు తీసుకోవాలని కోరామని తెలియజేశారు. ఉస్మానియా కాలేజీ తో నాకు చాలా అనుబంధం ఉన్నదని ఎంపీ తెలుపుతూ తాను 1994- 96 సంవత్సరాల లో ఎంఎస్సీ, బీఈడీ పరీక్షలు ఈ కళాశాలలోనే రాయడం జరిగిందని తెలియజేశారు .ఈ కళాశాల విద్యార్థి ఆయన మంత్రి భరత్ ఈ కళాశాల లో అదనపు భవనాలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ స్థానిక ప్రజల కోరిక మేరకు ఉస్మానియా కాలేజీ లో వాకింగ్ ట్రాక్ కు చర్యలు తీసుకుంటామని అలాగే ట్రాఫిక్ అంతరాయం లేకుండా రోడ్ల వెడల్పు చేసే కార్యక్రమాలు చేపడతామని అందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మరియు కరస్పాండెంట్లు మాట్లాడుతూ... 1992 బ్యాచ్ ఉస్మానియా కాలేజీ విద్యార్థి అయిన టీజీ భరత్ మంత్రిగా కళాశాలకు రావడం అదనపు భవనాలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ సందరరేగా మంత్రి టీజీ భరత్ మరియు ఎంపీ బస్తిపాటి నాగరాజును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు , మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు , కాలేజీ ప్రిన్సిపల్ ఎస్ ఎస్ ముజామిల్, సెక్రటరీ మరియు కరస్పాండెంట్ శ్రీమతి ఆజ్రా జావేద్, రూస ఇంచార్జ్ డాక్టర్ ఎస్. గజని, కార్పొరేటర్ పరమేష్ , కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ సిబ్బంది న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం పరిష్కరించాలి

**కర్నూలు జిల్లా మాజీ అధ్యక్షురాలు ఎస్వీ విజయ మనోహరి**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూల్ నగర పాలక సంస్థ లో పని చేస్తున్న ఇంజనీరింగ్ సిబ్బంది నిరసన కార్యక్రమము లో కర్నూలు జిల్లా మాజీ %ఖణజజ% అధ్యక్షురాలు ఎస్వీ విజయ మనోహరి సందర్శించి సంఘీభావం తెలిపారు ఈ సందరరేగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇంజనీరింగ్ సిబ్బంది చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నారని జీతాలు పెంచి అదేవిధంగా ఇతర తాత్కాలిక సిబ్బందికి లభిస్తున్నట్లు సంక్షేమ పథకాల కూడా అర్హులను చేయాలని కోరారు. ప్రభుత్వం ఇంజనీరింగ్ సిబ్బందిని మరియు శానిటేషన్ వర్కర్స్ పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించరాదని ఇతర సిబ్బందికి లభించే విధంగా 69 రోజుల సెలవును కూడా మంజూరు చేయాలని ఉద్యోగంలో మరణించిన వారి కుటుంబాల కు పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు మున్సిపల్ కార్మికులకు వైఎస్ఆర్సిపి పార్టీ అండగా నిలుస్తుందని వారికి తమ సంపూర? మద్దతు ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో 43 వ కార్పొరేటర్ మునియమ్మ, మల్లి,%ర్% బాబు నాగరాజు తదితరులు పాల్గొన్నారు...

# యోగా ద్వారా మానసిక ఒత్తిడిని దూరం చేసుకోండి.

**నంద్యాల ఇండోర్ స్టేడియంలో మాస్ డెమో యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్. రాజకుమారి గణియా.**



**పల్లె వెలుగు నంద్యాల.**

ప్రతి రోజు యోగాసనాలు ఆచరించి మానసిక ఒత్తిడికి దూరం కావాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. ఈనెల 21వ తేది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నంద్యాల పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో మాస్ డెమో యోగా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ సి. విషు? చరణ్, డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, ఆయుష్ శాఖ సీనియర్ మెడికల్ అధికారి డా. యశోధర వివిధ యోగ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రతిరోజు యోగాను ఆచరించి శారీరికంగా, మానసికంగా, ఉల్లాసంగా, జీవితంలో ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారి సూచనల మేరకు జిల్లా, మున్సిపల్, మండల, గ్రామ స్థాయిలో నెల రోజుల పాటు యోగాంధ్ర-2025 కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. జూన్ 21వ తేది అంతర్జాతీయ యోగా దినోత్సవ సందరరేగా ప్రధానమంత్రి విశాఖపట్నంలో పాల్గొంటున్నారని... అదే సమయంలో జిల్లా అంతటా గుర్తించిన ప్రదేశాలలో యోగా కార్యక్రమాల నిర్వహణకు మాస్ డెమో కార్యక్రమాన్ని చేపట్టామని కలెక్టర్ తెలిపారు. ఇందుకు సంబంధించి యోగ గురువుల ద్వారా అన్ని మండల కేంద్రాలలో శిక్షణా కార్యక్రమాలు పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. జాయింట్ కలెక్టర్ సి.విషు?చరణ్ మాట్లాడుతూ యోగాను ప్రతి ఒక్కరు ఆచరించి జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. అనంతరం ఆనంద్ గురూజీ బృందం కార్యక్రమంలో పాల్గొన్న వారిచే యోగసనాలు వేయించారు.

# విద్యారంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది..ఎం.పి బస్తిపాటి నాగరాజు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** రాష్ట్రంలో విద్యారంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు.. నగరంలోని ఉస్మానియా కళాశాలలో రూ.1.40 కోట్ల రూసా నిధులతో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను రాష్ట్ర మంత్రి టీజి భరత్ తో కలిసి ఆయన ప్రారంభించారు..ఈ సందరరేగా ఎం.పి నాగరాజు మాట్లాడుతూ ఉస్మానియా కళాశాలతో తనకు చాలా అనుబంధం ఉందని, ఇక్కడే తాను బీఈడీ పరీక్షలు రాశానన్నారు.. పరీక్షలు రాసిన కళాశాలకు ఎంపీ హొదాలో రావడం ఆనందంగా ఉందన్నారు..ఇక అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ లో నిలిచిన నిర్మాణలను త్వరగా పూర్తి చేస్తామని, యూనివర్సిటీకి కావాల్సిన మౌలిక వసతులను కల్పించేందుకు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామన్నారు..



ఈ కార్యాక్రమంలో మున్సిపల్ కమీషనర్ రవీంద్ర బాబు, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.ముజామిల్, కరస్పాండెంట్ ఆజ్రా జావేద్, కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు...

# తల్లుల ఖాతాల్లోకి నిధులు.. ఆనందంలో కుటుంబాలు పాలాభిషేకం చేసిన కూటమి నాయకుడు



**హొళగుంద. పల్లె వెలుగు జూన్ 14** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు గజ్జహల్లి గ్రామంలో కూటమి నాయకులు శనివారం పాలాభిషేకం చేసి, బాణా సంచార కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. అనంతరం కూటమి నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న సందరరేగా సూపర్ సిక్స్లో ప్రధానమైన తల్లికి వందనం హామీని అమలు చేసింది ప్రభుత్వం. ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో తల్లికి వందనం నిధుల జమ ప్రారంభమైంది. తల్లుల ఖాతాల్లో నిధులు జమ అవుతున్నాయి. ఒక్కొక్కరికీ 13 వేల రూపాయల చొప్పున జమ అవుతున్నా యి. ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం నిధులు ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు డిసి బోజ్జన్న, టిడిపి యువ నాయకుడు ముల్లా నెబిరసూల్, జనసేన మండలం ప్రధాన కార్యదర్శి హరుణ్ భాష, బిజెపి జిల్లా కిసాన్ మోర్చా జనరల్ సెక్రెటరీ రామలింగ, పాఠశాల చైర్మన్ అనిల్ స్వామి, కూటమి నాయకులు బ్రహ్మయ్య, ఎర్రి స్వామి, గని, దావూద్, జగ్గప్ప ఆచారి, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.



పల్లె వెలుగు

ఆదివారం 15-06-2025

# రాష్ట్రస్థాయి అంధుల చెస్ పోటీలు ప్రారంభం.






**ప్రారంభించిన నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.**

**అంధులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి. డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి.**

**అంధుల చెస్ పోటీలు నంద్యాలలో నిర్వహించడం మొదటిసారి డాక్టర్ రవి కృష్ణ**

పల్లె వెలుగు నంద్యాల. లూయీ బ్రెయిలీ అంధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జీవనజ్యోతి అంధుల వసతి గ ృహం ప్రాంగణంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్థాయి అంధుల చెస్ పో టీలు శనివారం పోలూరు రోడ్డులో ఉన్న జీవనజ్యోతి అంధుల సంక్షేమ వసతి గ ృహంలో ప్రారంభమయ్యాయి. ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్ ఫర్ బ్లైండ్ అనుబంధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో రెండవ రాష్ట్రస్థాయి అంధుల చెస్ పోటీలు శని, ఆది వారాలలో నిర్వహిస్తున్నారు. ఈ సందరరేగా నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష? అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, రామకృష? విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృషా?రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందరరేగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్ 3000 నుండి 6000 వరకు చేసిందని గుర్తు చేశారు. క్రీడల్లో కూడా దివ్యాంగులను ప్రోత్సహించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నూతన క్రీడా పాలసీ లో దివ్యాంగ క్రీడలకు ప్రత్యేక ప్రణాళిక ప్రకటించారని తెలిపారు. డాక్టర్ రామకృషా?రెడ్డి మాట్లాడుతూ అంధులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని, క్రీడలలో కూడా రానించి ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని కోరారు. డాక్టర్ రవి కృష? మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ క్రీడాకోటాలో దివ్యాంగులకు కూడా అవకాశం కల్పిస్తూ కొత్తగా ఉత్తర్వులు జారీ చేశారని దివ్యాంగుల క్రీడాకారులకు ప్రోత్సాహమిస్తూ నిర?యం తీసుకున్న చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. అంధుల రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో వివిధ జిల్లాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారని, పదిమంది అంతర్జాతీయ స్థాయిలో పాల్గొన్న వారు కూడా ఉన్నారన్నారు . పోటీలలో విద్యార్థులకు షీల్డు నగదు బహుమతులు డాక్టర్ రామకృషా?రెడ్డి, భోజనాలు వసతి క్రీడా దుస్తులు భవనాసి జ్యువెలర్స్ తరఫున భవనాసి నాగ మహేష్ సౌజన్యంతో అందించారు. తదుపరి ఎన్ఎండి ఫిరోజ్ , రామకృషా?రెడ్డి చదరంగం బోర్డుపై పావులు కదిలించి పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్. సి . సి కల్నల్ ఫిలిప్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు ఖలీల్, జీవనజ్యోతి పాఠశాల నిర్వాహకుడు వలి భాష, భవనాసి నాగ మహేష్, 38వ వార్డు టిడిపి ఇంచార్జ్ బుగ్గ రాముడు , బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గోవిందు నాయుడు ,యాతం చంద్రమౌళీశ్వర రెడ్డి, జోజి రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

## టెక్కే మార్కెట్ యార్డులో 5 వేల మందితో యోగ నిర్వహణ.

**సోమవారం ఉదయం 10:30 గంటలకు పిజిఆర్ఎస్.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**





పల్లె వెలుగు నంద్యాల. యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా ఈనెల 16వ తేదీ నంద్యాల పట్టణంలోని టెక్కే మార్కెట్ యార్డులో 5 వేల మందితో మెగా యోగ కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 16వ తేదీ సోమవారం నాడు పెద్ద ఎత్తున జరిగే యోగా కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ భాగస్వామ్యం కావాలని కలెక్టర్ సూచించారు. గ్రామ సచివాలయ సిబ్బంది మొదలు కొని జిల్లా స్థాయి అధికారుల వరకు అందరూ భాగస్వాములై యోగా అభ్యాసాలు అవలంబించాలన్నారు. యోగ నిర్వహణ నేపథ్యంలో సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఉదయం 10:30 గం.లకు ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ మార్పును గమనించి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మహానంది పుణ్యక్షేత్రంలో డిఐజి పూజలు



మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో శనివారం విజయవాడ డిఐజి అమ్మిరెడ్డి కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లకు అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, శేష వస్త్రాలతో సత్కరించి, స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

## రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం .

**కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్**

**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ , జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ లు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్బంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.



## సంక్షేమ పథకాల విషయంలో ప్రజలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.. మంత్రి టీజీ భరత్

**నలుగురు పిల్లలు ఉన్నవారికి తల్లికి వందనం డబ్బులు అందాయి మంత్రి టీజీ భరత్**

**సమస్యలు తెలుసుకునేందుకే వార్డు పర్యటన: రాష్ట్ర మంత్రి టీజీ భరత్**

**ధర్మపేటలో పర్యటించిన మంత్రి టీజీ భరత్**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు వార్డు పర్యటన చేపట్టినట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీజీ భరత్ తెలిపారు. నగరంలోని ధర్మపేటలో మంత్రి టీజీ భరత్ వార్డు పర్యటన చేపట్టారు. ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకోవడంతోపాటు వెంటనే అక్కడ ఉన్న మున్సిపల్ అధికారులకు వీటిని పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందరరేగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో పర్యటిస్తేనే ప్రజల సమస్యలు తెలుస్తాయని ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అధికారులను వెంటబెట్టుకుని అవకాశం ఉన్నప్పుడల్లా నగరంలో పర్యటిస్తున్నానని చెప్పారు. మురుగు కాలువలు, విద్యుత్ స్తంభాల సమస్యలు ప్రజలు తన ద ృష్టికి తీసుకువచ్చారని ఆయన తెలిపారు. వీటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని అన్నారు. ఇళ్ల పట్టాల సమస్యలపై తగిన విధంగా ముందుకు వెళతామన్నారు. సంక్షేమ పథకాల విషయంలో ప్రజలు పూర్తిగా సంత ృప్తిని వ్యక్తం చేసినట్లు మంత్రి తెలిపారు. ముగ్గురు, నలుగురు పిల్లలు ఉన్నవారికి అందరికి తల్లికి వందనం డబ్బులు అందాయని మహిళలు చెప్పారని ఆయన అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడి విజన్‌లో భాగంగా నగరాన్ని అభివ ృద్ధి చేస్తూ ముందుకు వెళుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, వార్డు ఇన్చార్జీలు, అధికారులు, బూత్ ఇంఛార్జీలు పాల్గొన్నారు.



## దొంగతనాలు అరికట్టేందుకు ప్రజలు సహకరించాలి..... సిఐ దస్తగిరి బాబు.



రుద్రవరం.జూన్14 పల్లె వెలుగు : దొంగతనాలను అరికట్టేందుకు ప్రజలు సహకరించాలని సిరివెళ్ల సిఐ దస్తగిరి బాబు తెలిపారు. శనివారం ఆయన మండలంలోని పలు దేవాలయాలను పరిశీలించారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని అమ్మవారి శాలను పరిశీలించారు. దేవాలయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును స్వయంగా పరిశీలించారు. ఈ సందరరేగా ఆలయ కమిటీ సభ్యులకు భద్రతా విషయాలపై పలు కీలక సూచనలు చేశారు. సీఐ దస్తగిరి బాబు మాట్లాడుతూ, రుద్రవరంలోని ప్రధాన ఆలయాలైన వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం, వాసాపురం దేవస్థానం, ప్రతాపరుద్ర ఆంజనేయ స్వామి దేవస్థానం, దొర్వి నరసింహ స్వామి ఆలయం, గుట్టకొండ ఆలయాలలో భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆలయాల్లోని విలువైన వస్తువులను తప్పనిసరిగా సేఫ్ లాకర్లలో భద్రపరచుకోవాలని, హుండీలలోని నగదును ఎప్పటికప్పుడు తీసివేయాలని సూచించారు. అలాగే, ప్రతి దేవాలయంలోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు, వాచ్‌మెన్‌లను కూడా నియమించుకోవాలని సూచించారు. ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట ఏఎస్ఐ రాంభూపాల్ రెడ్డి, కానిస్టేబుల్ వీరాంజనేయులు, ఆయా ఆలయాల కమిటీ సభ్యులు ఉన్నారు.

## ఘనంగా శ్రీవాసాపురం వెంకటేశ్వర స్వామి కి పూజలు.

రుద్రవరం. జూన్ 14 పల్లె వెలుగు : మండలంలోని కొండ మాయపల్లి పంచాయతీ లోని వెలగలపల్లి పొలిమేరలో వెలిసిన శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామికి ఘనంగా పూజలు నిర్వహించారు. శనివారం ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి గోపి శర్మ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామికి ధూప దీప నైవేద్యాలతో ఘనంగా కుంకుమార్చన పూజలు నిర్వహించారు. కుంకుమార్చన కార్యక్రమంలో వందలాది భక్తులు పాల్గొన్నారు. వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి కర్నూలు, కడప, నంద్యాల, ప్రకాశం, జిల్లాల నుంచి భక్తులు తరలివచ్చారు. పూజా కార్యక్రమాలకు వచ్చిన భక్తులందరికీ ఉదయం అల్పాహారము, మధ్యాహ్నం భోజన వసతి ని సిరివెళ్ల మండలం వీరారెడ్డి పల్లి గ్రామానికి చెందిన మందాల కళావతమ్మ కుమారుడు సర్పంచ్ మందాల శివారెడ్డి, భార్య రాధిక, కుమారుడు ముకుందా రెడ్డి, కుమార్తె భవ్య లు దాతలుగా వ్యవహరించి వచ్చిన భక్తులకు అల్పాహారము, భోజనమును వడ్డించారు. పూజా కార్యక్రమంలో భక్తులు వేలాదిగా పాల్గొన్నారు.



## అంతర్జాతీయ యోగా దినోత్సవం సందరరేగా రిహార్సల్స్.



రుద్రవరం.జూన్14 పల్లె వెలుగు : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందరరేగా రిహార్సల్ నిర్వహించడం జరిగిందని మండల స్పెషల్ ఆఫీసర్ నాగరాజు, ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ ఉదయం 8:00 నుండి 9.00 గంటల వరకు యోగ మాస్టర్ ట్రైనర్ నీరజ యోగాకు సంబంధించిన వివిధ రకాల ఆసనాలను చేస్తూ ఆసనాలను ఏ విధంగా చేయాలో నేర్పిస్తూ వివరించడం జరిగిందన్నారు. కార్యక్రమమునకు మండల పరిషత్ సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది మరియు గ్రామ పుర ప్రజలు మొదలైన పాల్గొన్నారు.

## యోగాసనం - ఆరోగ్య శాసనం

**- ఇంచార్జ్ ఎంపీడీవో హరికృష్ణయాదవ్**






దువ్వూరు పల్లె వెలుగు జూన్ 14 ప్రతి ఒక్కరూ ఉదయం యోగా కార్యక్రమాన్ని చేపట్టి ఆరోగ్య శాసనంగా మలుచుకోవాలని అప్పుడే ఎటువంటి వ్యాధులు దరిచేరమని దువ్వూరు మండల ఇన్చార్జి ఎంపీడీవో హరిక ృష? యాదవ్ పేర్కొన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాన్ని మండలంలోని 15 గ్రామ సచివాలయాల పరిధిలోని 150 సెంటర్లు నందు సచివాలయ సిబ్బంది పకడ్బందీగా నిర్వహించి కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలను యోగాంధ్ర వెబ్సైటు నందు అప్లోడ్ చేయడం జరిగిందనిజరిగిందని తెలిపారు. దువ్వూరు వన్ సచివాలయంలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో ఎంపీడీవో పాల్గొన్నారు. అన్ని సెంటర్లు నందు ప్రజల చేత యోగాసనాలు వేయించి వారికి యోగా యొక్క ప్రాముఖ్యత గురించి, మరియు యోగాంధ్ర కార్యక్రమం గురించి అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,సచివాలయాలసిబ్బంది,ఇతరప్రభుత్వ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ప్రపంచ రక్తదాన దినోత్సవం





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆసుపత్రి ఆవరణ నుండి రాజ్ విహార్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి, ధన్వంతరి హాల్ లో వివిధ సొసైటీ వారు ఎంతో మందికి రక్తదానం చేసిన వారికి మెమొంటో మరియు శాలువాతో సత్కరించి వారు చేస్తున్న సేవలను కొనియాడారు.రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడాలని ప్రతి ఒక్కరికి పిలుపునిచ్చారు అనంతరం రక్తదానం చేస్తే ఎంతో మందికి ప్రాణదానం చేసినట్లు అవుతుందని అని అన్నారు. "ప్రపంచ రక్తదాతల దినోత్సవం" సందర్భంగా.. రక్తదానాన్ని ప్రోత్సహించండి. ఆపదలో, అత్యవసర శస్త్రచికిత్సల్లో వున్నవారి కోసం ప్రాణదాత కాండీ అని అన్నారు.

కర్నూల్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ చిట్టి నరసమ్మ మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎంతో మంది రక్తం లేక చనిపోతున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయని అందువల్ల ప్రతి ఒక్కరు విధిగా తమ రక్తాన్ని బ్లడ్ బ్యాంకుల్లో దానం చేయాలని దీని వల్ల ఎటువంటి అనారోగ్య సమస్యలు ఉండవని అన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని అని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రహ్మణ్యం, అడిషనల్ డీఎంహెచ్ఓ,

మరియు లెప్రసి టీబి మెడికల్ ఆఫీసర్, డా.భాస్కర్ రాజు, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.కిరణ్ కుమార్, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్, డా.రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ఏడాది పాలన చీకటి రోజులు





- రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో అరాచకం
- హామీల పేరుతో 5కోట్ల మంది ప్రజలకు వెన్నుపోటు...

: వైయస్ఆర్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కూటమి ప్రభుత్వ ఏడాది పాలనా వైఫల్యాలపై వైయస్ఆర్‌సీపీ పుస్తక ఆవిష్కరణ. పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి కార్యాలయంలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మరియు కర్నూల్ నగర మేయర్ బి వై రామయ్య కలిసి పుస్తకాన్ని ఆవిష్కరించిన కాటసాని రాంభూపాల్ రెడ్డి కూటమి పాలనను ప్రజలు వైయస్ జగన్ ఏడాది పాలనతో పోల్చి చూస్తున్నారు వైయస్ జగన్ అంటే నమ్మకం... చంద్రబాబు అంటే మోసం వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం ప్రజల కోసం బంగారు భవిష్యత్తు నిర్మించింది – చంద్రబాబు పాలన వాటిని విధ్వంసం చేయడానికే పరిమితమైంది ఏడాది విధ్వంసకర పాలనకు ఈ పుస్తకం అద్దం పడుతోంది వాస్తవాలు తెలుసుకునేందుకు ప్రజలకు అందుబాటులో ఈ పుస్తకం ఉంచుతాం అని కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు... చంద్రబాబు నేత ృత్వంలో ఏడాది కిందట ఏర్పడిన కూటమి ప్రభుత్వం తన పాలనతో ప్రజలకు చీకటి రోజులను మిగిల్చిందని వైయస్ఆర్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి మండిపడ్డారు.. చంద్రబాబు నాయుడు ఆయన తనయుడు లోకేష్‌లు రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో ఒక అరాచకాన్ని స ృష్టించారని కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు...

అనంతరం మీడియాతో మాట్లాడిన కాటసాని రాంభూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ కార్పొరేటర్లు, అనుబంధం విభాగాల జిల్లా మరియు నియోజకవర్గ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు...

# వెంకటేశ్వర విద్యాసంస్థల ఆధ్వర్యంలో ముందస్తు యోగాంధ్ర కార్యక్రమం

**మైదుకూరు పల్లె వెలుగు జూన్ 14** వెంకటేశ్వర విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన ముందస్తు యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినిలు కామన్ యోగా ప్రోటోకాల్ ప్రకారం సూక్ష్మ, స్థితిలీకరణ వ్యాయామాలు, ప్రాణాయామ వంటి వాటిని నిర్వహించారు.యోగ గురువులు పలు ఆసనాలను ప్రదర్శించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ, యోగా శరీర ఆరోగ్యానికి తోడు మానసిక శాంతికి మార్గదర్శకమని చెప్పారు. ప్రత్యేకించి నిత్యం 30 నిమిషాలు యోగా సాధన చేయడం వల్ల ఒత్తిడి తగ్గి, రోగ నిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. కార్యక్రమం లో శ్రీ వెంకటేశ్వర విద్యాసంస్థల చైర్మన్ దుగ్గిరెడ్డి ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు నారా చంద్రబాబునాయుడు గారు పిలుపుమేరకు ముందస్తు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది నేటితరం యువత ఒత్తిడికి గురవుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ యోగాను తమ జీవితంలో భాగం చేసుకుని ప్రతిరోజు అభ్యసించాలన్నారు.యోగా ఒక ప్రాచీన భారతీయ సంపదని ..దానిని తిరిగి మన జీవితం లోకి తీసుకురావడానికి, దేశ ప్రధాని ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యోగాంధ్ర అనే వినూత్న కార్యక్రమాన్ని రూపొందించి నెల రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా యోగ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు యోగా పై అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపడుతున్నారన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో నిర్వహించనున్న కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొంటారన్నారు. మానసిక ఒత్తిడిని జయించాలన్న, ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలన్న యోగాను జీవితంలో భాగంగా చేసుకోవాలన్నారు. విద్యార్థి దశ నుండే యోగాను అభ్యసించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ క ృష?మూర్తి అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



# సీఎం 20 లక్షల ఉద్యోగాలు ఎక్కడ..




**ఉద్యోగాలు ఇస్తారానిరుద్యోగ భృతి కల్పిస్తారా,,,,,**

**ఉద్యోగాల కోసం ఉద్యమంలో యువత భాగంలో**

**కావాలి కె శ్రీనివాసులు**

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 14** సీఎం గారు 20 లక్షల ఉద్యోగాలు ఎక్కడ ? నిరుద్యోగ భ ృతి ఎప్పుడు అమలు చేస్తారు అని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు శనివారం నాడు ఎమ్మిగనూరు పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో కె శ్రీనివాసులు సహాయ కార్యదర్శి రాజీవ్ మాట్లాడుతూ 2024 ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకొస్తే సంపద స ృష్టించి రాష్ట్రంలో నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అలాకానిపక్షంలో 3000 రూపాయలు నిరుద్యోగ భ ృతి ఇస్తామని చంద్రబాబు నాయుడు హామీ ఇవ్వడమే కాకుండా ప్రస్తుత రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు యువ గళం పాదయాత్రలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యువకులు , నిరుద్యోగులు ఆందోళన చెందొద్దు వచ్చేది మన ప్రభుత్వమే ప్రభుత్వం వచ్చిన వెంటనే నిరుద్యోగులకు ఉద్యోగా అవకాశాలు కల్పించడం కోసం అదేవిధంగా నిరుద్యోగ భ ృతికి ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేశామని బహిరంగ సభలలో ప్రచారం చేసి తీరా అధికారం చేపట్టి ఒక సంవత్సరం అయినా తర్వాత సుపరిపాల అందించామని రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు చేసుకుంటున్నారని అయితే ఎన్నికలకు ముందు ఇచ్చిన 20 లక్షల ఉద్యోగాలు నిరుద్యోగ భ ృతి ఇప్పటివరకు స్పష్టత ఇవ్వలేదని ఆయన మండిపడ్డారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు గతంలో 2014 ఎన్నికల ముందు కూడా ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తామని అలా కాని పక్షంలో నిరుద్యోగ భ ృతి ఇస్తామని హామీ ఇచ్చి నిరుద్యోగులను మోసం చేస్తే 2019లో ఎన్నికలలో ఏం జరిగిందో రాష్ట్ర ముఖ్యమంత్రి ఒకసారి గుర్తు తెచ్చుకోవాలని ఆయన తెలియజేశారు, గతంలో మాదిరిగా ఈ ఐదు సంవత్సరాలు నిరుద్యోగులను మభ్య పెట్టేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు నూతన ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగం కల్పిస్తారా?/ఉపాధి కల్పిస్తారా? లేదంటే నిరుద్యోగ భ ృతి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు జూన్ 15 నుండి జూలై 15 నిరుద్యోగుల నుండి సంతకాలు సేకరణ కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందని ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో యువకులు నిరుద్యోగులు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం మెడలు మంచి ఉద్యోగ ఉపాధి సాధించడానికి జరిగే ఏఐవైఎఫ్ పోరాటంలో యువకులు , నిరుద్యోగులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్, జిల్లా సమితి సభ్యులు రాజు %ూాౌఖీ% మండల అధ్యక్ష కార్యదర్శులు భాస్కర్ %ూాౌఖీ% నాయకులు ఇస్మాయిల్ వీరేష్ క ృష? పాల్గొన్నారు.

## భవిష్యత్తు తరాలకు దిక్సూచిలా 'యోగా'

**యోగా తో సంపూర్ణ ఆరోగ్యం**

**- ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి మంచాల కోనిరెడ్డి**




**దువ్వూరు పల్లె వెలుగు జూన్ 14** యోగా భవిష్యత్తు తరాలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు దరిచేరకుండా ఓ అదుతేమైన మార్గదర్శి, 'దిక్సూచి' లా పనిచేస్తుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదని దువ్వూరు 2 ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి మంచాలకోనిరెడ్డి పేర్కొన్నారు.శనివారం దువ్వూరు 2 సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో సచివాలయం,రైతు సేవా కేంద్రం,వెలుగు ఆఫీస్,గ ృహ నిర్మాణ కార్యాలయం,ఆంజనేయ దేవాలయం,జడ్పీ హైస్కూల్ మొదలగు కేంద్రాలలో యోగ ఆంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా ను నిత్య జీవితంలో భాగంగా చేసుకుని సంపూర? ఆరోగ్యం తో జీవించవచ్చని సూచించారు.పిల్లలకు మార్గదర్శిలా ఉండాలంటే ముందుగా మనం ఆరోగ్యంగా, మానసికంగా ధ ృడంగా ఉన్నపుడే సాధ్యమవుతుందని, ఆరోగ్యంపై ద ృష్టి సారించాలన్నారు. ప్రజల చేత యోగాసనాలు వేపించి, వారికి యోగ ప్రాముఖ్యత పట్ల అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు నీలం రామ్ చరణ్,విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ జహీరుద్దీన్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మల్లికార్జున,వెలొరే అసిస్టెంట్ మంచాల సంతోష్ కుమార్ రెడ్డి,మహిళా సంరక్షణ కార్యదర్శి శ్వేత,ఏఎన్ఎం ప్రేమ కుమారి, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చైతన్య మరియు స్కూల్ జోన్లు ఉన్నచోట బ్రేక్ కట్టలు జిబ్రా క్రాసింగ్లు ఏర్పాటు చేయాలని

**విద్యార్థి యువజన సంఘాల డిమాండ్**



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు జూన్ 14** ప్రొద్దుటూరు పట్టణంలోని మోడం పల్లె బైపాస్ నందు గల శ్రీ చైతన్య హై స్కూల్ ప్రక్కన ఉన్న ఎర్రగుంట్ల రోడ్డు నందు విద్యార్థుల ప్రజల వాకర్స్ వ ృద్ధు లు ఈ దారి నందు అనునిత్యం అటూ ఇటూ నడుస్తూ అనేక ప్రమాదాలకు గురైన సంఘటనలు చాలా ఉన్నాయని వీటిని ద ృష్టిలో ఉంచుకొని ఆర్ అండ్ బి అధికారులు స్పీడ్ బ్రేకర్లను జీబ్రా క్రాసింగ్ లను ఏర్పాటు చేయాలని పిఎస్ వై ఎఫ్( ప్రగతిశీల విద్యార్థి యువజన సమైక్య )రాష్ట్ర కన్వీనర్ ఓబులేసు కత్తి, యన్ డి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్, నేషనల్ ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎరుకల ప్రసాదులు మాట్లాడుతూ శ్రీ చైతన్య తో పాటు ప్రతి స్కూల్ జోన్ నందు రోడ్డు ఇరువైపులా బ్రేకర్లను సేఫ్టీ బ్రేకర్స్ ను క్రాసింగ్ లను ఏర్పాటు చేయాలని అధికారులు వీటిపైన శ్రద్ధ చూపాలని ఏదైనా జరగరాని ప్రమాదం జరుగుతే విద్యార్థుల తల్లిదండ్రుల తో పాటు స్కూల్ యాజమాన్యాలు కూడా పూర్తిస్థాయిలో బాధపడే బాధపడవలసిన పరిస్థితి వస్తుందని కాబట్టి బైపాస్ రోడ్ నందు మెయిన్ రోడ్ల నందు ఉన్న ప్రతి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలను నందు స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసి ఏర్పాటు చేసి విద్యార్థుల వ ృద్ధుల వాకర్స్ ప్రాణాలను కాపాడాలని ఈ సందర్భంగా ప్రొద్దుటూరు ఆర్ అండ్ బి అధికారులను స్థానిక రెవెన్యూ అధికారులను మునిసిపాలిటీ అధికారులను జిల్లా కలెక్టర్ గారిని విద్యార్థి యువజన సంఘాలుగా కోరుతున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన నాయకులు అశోక్,రాజు తదితరులు పాల్గొన్నారు

## మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు ను మర్యాదపూర్వకంగా కలిసిన వ్యవసాయ శాఖ అధికారి ఎం. శివశంకర్



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 14** సామాజిక వేత్త, టీడీపీ నాయకులు ఆల్ ఫ్రెడ్ రాజు నివాసంలో నూతనంగా ఎమ్మిగనూరు మండల వ్యవసాయ శాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఎం. శివశంకర్ ఆల్ ఫ్రెడ్ రాజు ను వారి నివాసం లో కలిశారు. హలహర్వి మండల వ్యవసాయ శాఖ అధికారిగా ఉన్న శివశంకర్ సాధారణ బదిలీల్లో భాగంగా ఎమ్మిగనూరు కు బదిలీ అయ్యారు. అజిత్ పాల్గొన్నారు

## పేదల సొంతింటి కల కాంగ్రెస్ తోనే సాకారం.

**రాఘవరెడ్డిపేటలో ఇందిరమ్మ గృహాలకు భూమి పూజ.**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్**

**భూపాలపల్లి జూన్ 14 పల్లె వెలుగు ప్రతినిధి:** నిరుపేదల సొంతింటి కల కాంగ్రెస్ తోనే సహకారం అవుతుందని టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు.శుక్రవారం మండలంలోని రాఘవరెడ్డి పేటలో మంజూరైన ఇందిరమ్మ గ ృహాలకు ఆయన నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇందిరమ్మ గ ృహాలు నిర్మించిందని,పదేండ్ల టిఆర్ఎస్ పాలనలో డబుల్ బెడ్ రూమ్ ఆశ చూపి ప్రజలను మోసం చేయగా నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి నిరుపేదల గ ృహ నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేస్తూ,అన్ని గ్రామాలకు దళారుల బెడద లేకుండా ఎలాంటి లంచాలకు తావు లేకుండా నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ గ ృహాలను మంజూరు చేయడం జరిగిందని దీంతో నిరుపేదల సొంతంటి కల నేడు సహకారం కాబోతున్నందుకు సంతోషంగా ఉందన్నారు.ఇది మొదటి దశ మాత్రమేనని,మరిన్ని దశలలో అన్ని గ్రామాలలోని పేదలకు ఇండ్లు కచ్చితంగా ఈ ప్రభుత్వం మంజూరు చేసి చేరుతుందన్నారు. ఈ సందర్భంగా ఇంద్రమ్మ ఇళ్ల లబ్ధిదారులు బిస రవలి నర్సయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కి కాంగ్రెస్ పార్టీ నాయకులు క ృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో.గ్రామ శాఖ అధ్యక్షుడు గొల్లపల్లి వెంకటేశ్వర్లు.మండల నాయకులు వంగ ప్రభాకర్.వంగ కుమారస్వామి.బొనగిరి తిరుపతి.కోరే చందు.గజ్జి రమేష్.గొల్లెపల్లి కొమ్రయ.గొల్లపల్లి సారయ్య.సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ చిలుక రవి.తదితరులు పాల్గొన్నారు.



# కలసి ఉంటే కలదు సుఖం,రాజి మార్గమే ఉత్తమం






## జిల్లా ప్రధాన న్యాయమూర్తి సంస్థ చైర్మన్ సి.హెచ్ రమేష్ బాబు

**భూపాలపల్లి జూన్ 14 పల్లె వెలుగు ప్రతినిధి:** రాజి మార్గాన్ని ఎంచుకొని వివాదాలు లేని జీవితాలను గడపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ సి. హెచ్.రమేష్ బాబు అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణాల్లో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ చిన్న చిన్న విషయాల్లో పంతాలకు పోయి గొడవలు పెట్టుకుంటే నష్టమే తప్ప లాభం ఉండదన్నారు. జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని రాజి పడి కేసుల్లో నుండి బయటపడాలని జడ్జి తెలిపారు.సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజు మాట్లాడుతూ క్షమా గుణాన్ని కలిగివుండడం గొప్ప విషయం అన్నారు. ప్రతిఒక్కరు సోదరభావంతో మెలగాలని వారు తెలిపారు.ఈ జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసులు పరిష్కారం అయ్యాయి.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్,అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల,అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి. శ్రీనివాస చారి,ప్రధాన కార్యదర్శి వి. శ్రావణ్ రావు,డి.ఎస్.పి. సంపత్ రావు,లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి. ప్రియాంక,బెంచి మెంబర్లు సంగేమ్ రవీందర్,ఎం.రజినీకాంత్ ,మంగళంపల్లి రాజ్ కుమార్,లింగంపల్లి విషు?,భూక్యా రమేష్ నాయక్,మొయి నుద్దీన్,మచ్చ వసంత,సంధ్య,పొలిసు అధికారులు నరేష్ కుమార్,మల్లేష్, సాంబమూర్తి, న్యాయవాదులు ఎం.డి. రఫీక్,బ్యాంకు ప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, కోర్టు కానిస్టేబుళ్లు, తదితరులు పాల్గొన్నారు.

# కోట గుళ్ళు శిల్ప సంపద అద్భుతం

## మేడ్చల్ జిల్లా జడ్జి మేకల అర్జున్ స్వామివారికి ప్రత్యేక పూజలు



**భూపాలపల్లి జూన్ 14 పల్లె వెలుగు ప్రతినిధి:** కాకతీయులు నిర్మించిన కోటగుళ్లు శిల్ప సంపద ఎంతో అదుతేమని మేడ్చల్ జిల్లా జడ్జి మేకల అర్జున్, అన్నారు. శనివారం ఆయన ఎన్ ఐ ఎ అధికారి, విశాల్ గౌతమ్ తో కలిసి కోటగుళ్లను సందర్శించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు కొటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సాదరంగా ఆహ్వానించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు అనంతరం వారు మాట్లాడుతూ అదుతే శిల్ప సంపదని భావితరాలకు అందించాలని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ శిల్ప సంపదను ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు. మరోసారి కుటుంబ సమేతంగా ఆలయాన్ని సందర్శిస్తామని అన్నారు. వారి వెంట జమీల్ తదితరులు ఉన్నారు.ల



# కాంగ్రెస్ పార్టీ తో సామాజిక న్యాయం

**మంత్రివర్గ విస్తరణ, టీపీసీసీ కమిటీలలో అన్ని వర్గాలకు పెద్దపీట..**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ సమాజమంతా రుణపడి ఉంటుంది..**

**బీసీలలో అత్యధికంగా ఉన్న ముదిరాజ్ సమాజానికి మంత్రి పదవి ఇవ్వడం ఇందుకు నిదర్శనం..**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసి ధన్యవాదాలు తెలిపిన నీలం మధు ముదిరాజ్..**

**హైదరాబాద్ జూన్ 14 పల్లె వెలుగు** సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మరోసారి రుజువైందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. మంత్రివర్గ విస్తరణతో పాటు టీపీసీసీ కమిటీల్లో అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చిన సందరాన్నీ పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని హైదరాబాద్ జుబ్లీహిల్స్ లోని వారి నివాసంలో కలిసి పుష్పగుఛరే ఇచ్చి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తామని రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నిలబెడుతు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ విస్తరణతో పాటు టీపీసీసీ కమిటీలో అందరికీ సమ ప్రాధాన్యత కల్పించారని కొనియాడారు. రెండో విడతలో ఇచ్చిన మూడు మంత్రి పదవులు ఒకటి బీసీలలో అత్యదికులైన ముదిరాజ్ సామాజిక వర్గంతో పాటు రెండు దళితులకు కేటాయించడాన్ని ఆయన స్వాగతించారు. బహుజనులతో పాటు యావత్ తెలంగాణ సమాజమంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటామని తెలిపారు.యావత్ తెలంగాణ ప్రజల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం అభివ ృద్ధితోపాటు సమన్యాయాన్ని విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించేలా క ృషి చేస్తానని స్పష్టం చేశారు.



# జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్.



**మంచిర్యాల బ్యూరోబీ జూన్ 14, పల్లె వెలుగు** మంచిర్యాల జిల్లా, అర్హులైన దివ్యాంగులకు సహాయ ఉపకరణాల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా మహిళ శిశు దివ్యాంగులు, వయో వ ృద్ధుల సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రభుత్వం దివ్యాంగులు, వయోవ ృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ, తెలంగాణ వికలాంగుల సహాయక సమితి ద్వారా జిల్లాలోని ప్రతి దివ్యాంగుడికి సహాయ ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని, జిల్లాకు 45 రెట్రో ఫిల్మెంట్ స్కూటీలు 14 బ్యాటరీ వీల్ చైర్స్, 18 బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిల్లు, 1,బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వెహికల్, 5 హైబ్రిడ్ వీల్ చైర్లు, 14 లాప్టాప్ లు, (డిగ్రీ విద్యార్థులకు), 7 లాప్టాప్స్ (ఉన్నత సాంకేతిక విద్య), 22 క్యాబ్స్, 2 5%స్త్ర% స్మార్ట్ ఫోన్ లు, 11 చేతి కర్రలు, మూడు వీల్ చైర్లు, ఒక చెవిటి మిషన్ లు, 6 ట్రై సైకిల్లు, 6 వీల్ చైర్లు, 23 క్రచెస్, 2 చెవిటి మిషన్లు, 23 వాకింగ్ స్టిక్స్, 11 స్మార్ట్ కేన్స్, 11 ఎం సి ఆర్ చెప్పల్స్ మంజూరయ్యాయని తెలిపారు. అర్హత కలిగిన వికలాంగులు ఆన్లైన్లో%ఫ్ట్రజూంగ్/స్త్రశీఎఎం.ఎస్త్రస్త్ర స్త్రశీజ.ఱఅ% లో ఈనెల 18వ తేదీలోగా పూర్తి వివరాలతో జాగ్రత్తగా దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు హెల్ప్ లైన్ నెంబర్155326లో సంప్రదించాలని, అర్హత గల దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

# మంత్రిగా తొలిసారి నియోజకవర్గ పర్యటనకు వచ్చిన డా. వివేక్ వెంకటస్వామి.





## చెన్నూరు క్యాంప్ కార్యాలయంలో మంత్రి వివేక్ కు ఘనంగా పోలీసుల గౌరవ వందనం.

**మంచిర్యాల బ్యూరోబీ జూన్ 14, పల్లె వెలుగు** చెన్నూర్ నియోజకవర్గానికి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మొట్టమొదటి పర్యటన కు వచ్చిన తెలంగాణ రాష్ట్ర గనులు, కార్మిక శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి చెన్నూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పోలీసు శాఖ అధికారి సిబ్బందిచే గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన నియోజకవర్గంలోని భీమారం, కిష్టంపేట, చెన్నూర్ పట్టణ కేంద్రం లలోకి అడుగుపెట్టగానే బాణాసంచా, డీజే సప్పుళ్లు, బ్యాండ్ బాజాలు, డ్యాన్సులతో శ్రేణులు ఉత్సాహభరితంగా ఘనంగా స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు, స్థానిక ప్రజలు మంత్రిని ఆత్మీయంగా ఆహ్వానించారు. ఇలాంటి ఘన స్వాగతం పట్ల మంత్రి వివేక్ హర్షం వ్యక్తం చేశారు.ఇది అభిమానం కాదు బాధ్యతగా తీసుకుంటానని, నియోజకవర్గ అభివ ృద్ధికి అన్ని రకాలుగా సహకరిస్తానని, ప్రజలకు విధేయుడుగా ఉంటూ, పని చేస్తానని పేర్కొన్నారు. ఏ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నియోజకవర్గ ప్రజలు, అభిమానులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# దశదిన కర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

## మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**పల్లె వెలుగు న్యూస్ (ఆమనగల్లు):** ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామంలో శనివారం జరిగిన దశదినకర్మకు మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ హాజరయ్యారు. బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు బర్ల వేంకటయ్య, తమ్ముడు బర్ల యాదగిరి అనారోగ్యం కారణంగా మ ృతి చెందారు. ఆయన దశదినకర్మ వారి నివాసంలో నిర్వహించగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ హాజరై బర్ల యాదగిరి చిత్రపటానికి పూలమాలలు వేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలి నివాళు లు అర్పించారు. ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పత్యా నాయక్, మాజీ సర్పంచ్ శ్రీను, యూత్ ప్రెసిడెంట్ వడ్డే వెంకటేష్, బిఆర్ఎస్ నాయకులు రంగయ్య, జర్నలిస్ట్ తిరుపతి గౌడ్, మహేష్ నేత ,రమేష్ నాయక్, నిట్ట బుచ్చయ్య, బర్ల బాలయ్య, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఎస్బీఐ హోమ్ లోన్ వడ్డీ రేట్లు తగ్గింపు

ఇల్లు లేదా అపార్ట్మెంట్ కొనుగోలు చేయాలనుకునే వారికి, సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకోవాలనుకునే వారికి ఎస్బీఐ శుభవార్త తెలిపింది. గ ృహ రుణాలపై వడ్డీ రేటును తగ్గిస్తూ కీలక నిర?యం తీసుకుంది. ఈ నిర?యం నేటి నుంచే అమల్లోకి వస్తుందని ఎస్బీఐ ప్రకటించింది.

ఎస్బీఐ గ ృహ రుణాలపై వడ్డీ రేటును 0.50 శాతం తగ్గించింది. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఇటీవల ప్రకటించిన రెపో రేటు తగ్గింపునకు అనుగుణంగా ఎస్బీఐ ఈ నిర?యం తీసుకుంది. దీనివల్ల కొత్తగా గ ృహ రుణం తీసుకునే వారికే కాకుండా, ఇప్పటికే రుణం తీసుకున్న వారి నెలవారీ చెల్లింపుల భారం కూడా కొంతమేర తగ్గనుంది.

ఇదివరకే బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, యూకో బ్యాంక్ లు గ ృహ రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించాయి. ప్రైవేటు రంగ బ్యాంకులైన హెచ్డీఎఫ్సీ, ఐసీఐసీఐ బ్యాంకులు మాత్రం తమ వడ్డీ రేట్లను ఇంకా తగ్గించలేదు. సొంతింటి కలను నెరవేర్చుకోవాలనుకునే మధ్యతరగతి ప్రజలకు ఇది నిజంగా శుభవార్తే. వడ్డీ రేటు తగ్గడం వల్ల ఈఎంఐ చెల్లింపుల్లో కొంత భారం తగ్గుతుంది. ఉదాహరణకు, 20 లక్షల రూపాయల రుణాన్ని 20 సంవత్సరాల కాలానికి తీసుకుంటే, వడ్డీ రేటు 0.50 శాతం తగ్గడం వల్ల నెలవారీ ఈఎంఐ సుమారు వెయ్యి రూపాయల వరకు తగ్గుతుంది. రుణ మొత్తం పెరిగే కొద్దీ ఈఎంఐ తగ్గింపు కూడా పెరుగుతుంది. గ ృహ రుణం తీసుకోవాలనుకునేవారు, లేదా ఇప్పటికే రుణం పొందిన వారు పూర్తి సమాచారం కోసం ఎస్బీఐ అధికారిక వెబ్సైట్ను సందర్శించవచ్చు లేదా సమీపంలోని బ్యాంకును సంప్రదించవచ్చు.




# పొదిలి సీఐపై చిందులు తొక్కిన చెవిరెడ్డి

వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి ప్రకాశం జిల్లా పొదిలి సీఐ వెంకటేశ్వర్లుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెల 11న మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ పొదిలి పర్యటన సందర్భంగా రోడ్డు పక్కన నిరసన తెలుపుతున్న మహిళలపై వైసీపీ కార్యకర్తలు రాళ్లు, చెప్పులతో దాడి చేసిన విషయం విదితమే. ఈ ఘటనలో పోలీసులకు సైతం గాయాలయ్యాయి. ఈ కేసులో నిన్న 15 మందిని పోలీసులు అరెస్టు చేశారు. విషయం తెలుసుకున్న వైసీపీ ముఖ్య నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి పొదిలి పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు. పోలీస్ స్టేషన్లో ఉన్న నిందితులను కలవడానికి అనుమతి లేదని సీఐ వెంకటేశ్వర్లు అడ్డుకున్నారు.

దీంతో సీఐపై చెవిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేస్తూ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్లో ధర్నా చేస్తానంటూ చెవిరెడ్డి హెచ్చరించారు. ఒక దశలో సీఐ వెంకటేశ్వర్లు పైకి దూసుకువెళ్లగా చెవిరెడ్డిని డీఎస్పీ లక్ష్మీనారాయణ అడ్డుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది.

# శ్రీరాంపూర్ ఆర్ కే -6 మైన్ వద్ద మంత్రి వివేక్ వెంకటస్వామి కి ఘన స్వాగతం.





## మంచిర్యాల నియోజకవర్గంలోని శ్రీరాంపూర్ ఆర్కే సిక్స్ కాలనీలో తొలిసారి మంత్రిగా పర్యటన.

## స్థానిక ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్న మంత్రి.

**మంచిర్యాల బ్యూరో జూన్ 14, పల్లె వెలుగు** తెలంగాణ రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రివర్యులు డా. వివేక్ వెంకటస్వామి తొలిసారిగా శ్రీరాంపూర్ లోని ఆర్కే సిక్స్ లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు, సింగరేణి కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు మంత్రి కి అశేష ప్రేమతో ఘనంగా స్వాగతం పలికారు. బ్యాండ్ బాజా, హర్షధ్వానాలతో మంత్రి రాకకు శ్రీరాంపూర్ శ్రీరాంపూర్ ప్రాంతం ఒక్కసారిగా జనసందోహంగా మారింది. కార్మికులు తమ సమస్యలను నేరుగా మంత్రి కి విన్నవించుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ...... సింగరేణి కార్మికుల హక్కుల రక్షణ, వారి భద్రత, సంక్షేమం తనకు అత్యంత ప్రాధాన్యమని పేర్కొన్నారు. సింగరేణి ప్రాంతాల్లో తగిన మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి, ఉద్యోగ భద్రత వంటి అంశాలపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు.

ఇది నా బాధ్యత, కేవలం హోదా కాదు అని కార్మికులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు తోకల సురేష్ యాదవ్, ఉపాధ్యక్షులు పైడిపల్లి సాయికుమార్, కార్యదర్శులు జాగిరి రాజశేఖర్, ఎస్కే పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తిరుపతి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# మూఢం అంటే ఏంటి?

మూఢం అంటే శుభకార్యాలు చేయడానికి వీలులేని రోజులు. ఏ పని చేయకుండా పనికిరాని కాలంగా, విడిచిపెట్టే కాలంగా దీనిని భావిస్తారు.

హిందువులు గ్రహాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. గ్రహస్థితి సరిగ్గా లేకపోతే శుభకార్యాలు చేయరు. మూఢం సమయంలో శుభకార్యాలు చేయకూడదు. కొన్ని తప్పులు కూడా ఎట్టి పరిస్థితుల్లో చేయకూడదు. ఎందుకు మూఢం వస్తుంది, ఈ సమయంలో ఎందుకు శుభకార్యాలు చేయకూడదు?

**మూఢం అనేది రెండు రకాలు.**

1) గురు మూఢం,

2) శుక్ర మూఢం అని అంటారు. ఇక ఇప్పుడు వచ్చేది జూన్ 10వ తేదీ నుంచి జూలై 8వ తేదీ వరకు గురు మూఢం.


ఈ సమయంలో జాగ్రత్తగా ఉండాలి. ఎటువంటి శు భకార్యాలు చేయకూడదు. ఈ మూఢం రోజుల్లో శు భకార్యాలు చేస్తే ఇంట్లో చెడు సంఘటనలు చోటు చేసుకునే అవకాశం ఉంది. మూఢం సమయంలో శుభకార్యాలు చేస్తే ఆర్థిక నష్టం కూడా కలగవచ్చు. ఈ సమయంలో శు భకార్యాలు చేయరు. శుభకార్యాలు ఎప్పుడూ కూడా గురు బలం, శుక్ర బలం ఉంటేనే జరుపుతారు. ఈ మూఢం సమయంలో గురు గ్రహానికి శుక్ర గ్రహానికి తక్కువ శక్తి ఉంటుంది. ఈ రెండు గ్రహాలు బలహీనంగా ఉంటే ఏ పని చేసినా కలిసి రాదు. అందుకే దీనిని మూఢం అని అంటారు. మూఢం సమయంలో ఏం చేయకూడదు? మూఢం సమయంలో 1)పెళ్లిచూపులు నిర్వహించడం వంటివి చేయకూడదు. 2)పెళ్లిళ్లు కూడా ఈ సమయంలో జరపకూడదు. ఒకవేళ పెళ్లిళ్లు జరిపిస్తే కొత్త దంపతుల మధ్య సఖ్యత ఉండదు. గొడవలు పడుతూ ఉంటారు. విడిపోయే అవకాశాలు ఉన్నాయి. శుభకార్యాలని ఈ మూఢం సమయంలో ప్రారంభించకూడదు. అలా చేస్తే చెడు జరిగే ప్రమాదం ఉంది. 3)లగ్న పత్రికలు రాసుకోకూడదు. పెళ్లి పత్రికల జోలికే వెళ్ళకూడదు. 4)మూఢం సమయంలో పెళ్లి మాటలు మాట్లాడటం కూడా తప్పు. 5)పసి పిల్లలకు పుట్టు వెంట్రుకలు తీయించకూడదు.

6) కొత్త వ్యాపారాలని మొదలుపెట్టకూడదు. పుట్టు వెంట్రుకలు ఈ సమయంలో తీస్తే పిల్లలకు దీరకాలిక అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. 7)చెవులు కుట్టించకూడదు. 8)కొత్త వాహనాలు కొనుగోలు చేయరాదు.

9)శంకుస్థాపన చేయడం వంటివి కూడా చేయకూడదు.

10)ఈ సమయంలో కొత్త ఇంట్లోకి మారడం, సొంత ఇంటికి వెళ్లిపోవడం లాంటివి చేయకూడదు. అలా చేస్తే కుటుంబ సమస్యలు వస్తాయి. 11)దేవుడికి మొక్కులు చెల్లించుకోవడం కూడా ఈ మూఢం సమయంలో చేయకూడదు. 12)వ్రతాలు చేయడం, విగ్రహ ప్రతిష్టాపనలు లాంటివి కూడా చేయకూడదు. 13)ఈ మూఢం సమయంలో వైభవంగా పుట్టిన రోజులు చేయకూడదు. 14)చెరువులు తవ్వడం, కొత్త వ్యాపారాలు మొదలుపెట్టడం, ఇంట్లో బంగారాన్ని తాకట్టు పెట్టడం ఇలాంటివి చేస్తే లక్ష్మీదేవి ఇంటి నుంచి బయటకు వెళ్ళిపోతుంది.

మూఢం సమయంలో ఏం చేయవచ్చు? 1)చిన్న పిల్లలకు అన్నప్రాసన చెయ్యచ్చు. 2)దూర ప్రయాణాలు చెయ్యచ్చు.




3)ఇంటికి ఏమైనా చిన్న చిన్న మరమ్మతులు ఉంటే కూడా చేయించుకోవచ్చు. 4)భూముల అమ్మడం, భూములు కొనడం వంటివి చేయొచ్చు. 5)అగ్రిమెంట్లు రాసుకోవడంలో తప్పులేదు.

6)రిజిస్ట్రేషన్లు చేయించుకోవడం లాంటివి కూడా చేయొచ్చు. 7)విదేశాలకు వెళ్లడం, కొత్త ఉద్యోగంలో చేరడం వంటివి చేయొచ్చు. 8)కొత్త బట్టల్ని కొనుగోలు చేయొచ్చు.

9)ఏదైనా పుణ్యక్షేత్రానికి వెళ్లొచ్చు. 10)దేవాలయాల్లో అన్నదానాలు చేయడం, సీమంతం వేడుకలు చేసుకోవడం, దైవ కార్యాలను నిర్వహించడం చేయొచ్చు.

11)నవగ్రహ శాంతులు, హోమాలు చేయించుకోవచ్చు.

12)మూఢం సమయంలో బాలింతలు, గర్భిణీలు ప్రయాణం చేయడం మంచిది కాదు. ఒకవేళ చేయాల్సి వస్తే అశ్విని లేదా రేవతి నక్షత్రాల్లో ప్రయాణం చేయొచ్చు.

**వారణాశి గోపీ శర్మ (వాసాపురం దేవస్థానం ప్రధాన అర్చకులు)**

## విప్లవకారుడికి భౌగోళిక హద్దులు లేవని ప్రపంచానికి చాటి చెప్పిన ప్రపంచ విప్లవకారుడు చేగువేరా

**ములుగు జిల్లా బ్యూరో : వీరమల్ల రామన్న ( పల్లె వెలుగు** క్యూబా సోషలిస్టు విప్లవంలో తరతరాలుగా చెరిగిపోని ముద్ర వేసుకున్నాడు చేగువేరా. సామ్రాజ్య వాదానికి సింహస్వప్నంగా నిలిచాడు. అందుకే గొప్ప విప్లవకారుడయ్యాడు. 1928లో జూన్ 14న అర్జెంటీనాలో రోసిరోలో జన్మించాడు. ఇంజనీరింగ్ విద్య చదువుతున్నప్పుడు వ్యాధిగ్రస్తుల బాధలను చూసి చలించిపోయిన చేగువేరా ఇంజనీరింగ్ విద్యని మధ్యలో నిలిపివేసి బ్యూనస్ ఎయిర్స్‌లో వైద్యవిద్య అభ్యసించాడు. చదువు పూర్తయ్యాక లాటిన్ అమెరికా అంతటా పర్యటించాడు. ఉత్తర అమెరికాలో రైతులు, బొగ్గుగని కార్మికులు పీడిత తాడిత ప్రజల దుర్భరమైన జీవితాలను, నరకయాతన చూసి చలించిపోయాడు. అమెరికా సిఐఎ ప్రోద్బలంతో జాకబ్ అర్బంజ్ ప్రభుత్వాన్ని కూల దోసిన తీరు చేగువేరా ప్రత్యక్షంగా కళ్ళారా చూసాడు. మెక్సికో వెళ్లి నియంత బాటిస్టాను కూలదోసేందుకై పోరాడుతున్న క్యూబా విప్లవకారులతో అక్కడే పరిచయాలు పెంచుకున్నాడు. 1955 జూలైలో చేగువేరా ఫీడల్ కాస్ట్రోను కలుసుకున్నాడు. కాస్ట్రో వ్యక్తిత్వం ఆయనకు ఎంతో నచ్చింది. వారితో పాటు పోరాటంలో చేరాడు. క్యూబన్ లు అతనికి 'చే' అని పేరు పెట్టారు. అర్జెంటీనాలో ఆత్మీయులను ప్రేమగా పిలిచే పేరు అది. 1955 ఆగస్టు 19న చేగువేరా హిల్డా గజ్‌యా అనే ఆర్థికవేత్తను వివాహం చేసుకున్నాడు. చేగువేరా క్యూబా విప్లవకారులతో కలిసి విప్లవోద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడు. 1958 డిసెంబర్ చివరకు తిరుగుబాటు సేనలు శాంతా క్లారా పోరాటంలో విజయం సాధించారు. ఇది గొప్ప మలుపు తిప్పింది. 1959 జనవరి ఒకటవ తేదీన క్యూబా దేశంలో నూతన సోషలిస్టు విప్లవం విజయవంతమైంది. చేగువేరా క్రమశిక్షణ, ఏకాగ్రత, పట్టుదల గల గొప్ప సిద్ధాంతకర్త. ఆస్తమా అనునిత్యం వేధిస్తున్నా విప్లవోద్యమంలో వెనకడుగు వేయలేదు. 1959 క్యూబా విప్లవ అనంతరం చేగువేరా క్యూబా ప్రభుత్వంలో అనేకమైన కీలక పదవులు సమర్ధవంతంగా నిర్వహించాడు 1959 జనవరి రెండు న కాస్ట్రో గువేరా ను మిలిటరీ కమాండర్ ను చేశాడు .చీఫ్ ఎక్సి క్యూషనర్ అయిన కాష్ట్రో కు కమ్యూనిజాన్ని బోధించాడు. సైనికులకు చదువు చెప్పాడు. 1959 ఫిబ్రవరి ఏడున కాస్ట్రో చేగువేరా కు పౌరసత్వం ప్రదానం చేశాడు .అంతే కాదు డైరెక్టర్ ఆఫ్ ది నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అగ్ర రియన్ రీ ఫామ్స్ అనే పదవి నిచ్చాడు.



ఆ తర్వాతా క్యూబా జాతీయ బాంక్ కు అధ్యక్షుడిని చేశాడు. వెంటనే తన మంత్రి వర్గం లో పరిశ్రమల మంత్రి గా తీసుకొన్నాడు. దీనితో బాటు క్యూబా ఆర్థిక శాఖ కు ఇంచార్జి నీ చేశాడు. క్యూబాలో చెరుకు బాగా పండుతుంది క్యూబా ను "షుగర్ బౌల్ "అంటారు. చెరకు మీదే క్యూబా ఆర్థికం గా ఆధార పడింది. ఇది అదను గా చేసుకొని అమెరికా పెత్తనం చేస్తోండి. దేశంలో అమెరికా ధనంనం ఎక్కు వై ప్రభావం చూపిస్తోంది. అందుకని రష్యాతో ఒప్పందం కుదిర్చి రష్యాకు పంచ దార ను ఎగుమతి చేయించాడు. వాళ్ళ పెత్తనమూ ఎక్కు వై పోయింది. చేగువేరా ఎక్కడినుంచి పోరాడుతున్నది ఎవ్వరికీ తెలియదు. చేగువేరా క్యూబా రాయబారిగా, రష్యా, చైనా తదితర అనేక దేశాలు పర్యటించిన ఆయన భారత్‌ను పర్యటించారు. ఆనాటి ప్రధాని నెహ్రూను కలుసుకున్నాడు. బానిసత్వంలో మగ్గిపోతున్న బొలీవియన్లకై పోరాటం చేయాలని చేగువేరా నిర?యించుకున్నాడు. చేగువేరా గెరిల్లాలతో ఒక లోయలో ప్రవేశించారు. దీనిని గమనించిన సైన్యం నలువైపులా లోయని చుట్టుమట్టి చేగువెరాను అతి దారుణంగా కాల్చి చంపారు. 1967 అక్టోబర్ 9న అమరుడైనాడు. 39ఏళ్ళకే ఆ విప్ల వజ్యోతి ఆరి పోయింది. తనను చంపినా విప్లవం ఆగి పోదని ధైర్యం గా చెప్పాడు. చేగువేరా ప్రాణాలు కోల్పోయినా అనంతరం ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నాడు. 1997 లో అక్టోబర్ 17 న చేగువేరాను క్యూబా శాంతా క్లారా లో మళ్ళీ గౌరవం గా సమాధానం చెప్పేవారు

# యువత స్వయంకృషితో ఎదగాలి

## మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్



**పల్లె వెలుగు న్యూస్ ( కడ్తాల్ ):** యువత స్వయంకృషితో ఎదగాలని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. యువత ఒకరిపై ఆధారపడకుండా స్వయంకృషితో ఎదిగినప్పుడే దేశం అభివృద్ధిలో పయనిస్తుందని తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాలు రాలేదని నిరాశ చెందకుండా తమలో ఉన్న ప్రతిభను వెలికి తీసి స్వయంకృషితో ఎదగాలని అన్నారు. శనివారం మండలంలోని సలార్పూర్ గ్రామంలో మౌనిక మహేష్ దంపతులు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ మణికంఠ డిజిటల్ ఫోటో స్టూడియోను ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. స్వయంకృషితో వ్యాపారం ప్రారంభించిన సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సువాలి, పంతు, ఎంపీటీసీ ప్రియ, రమేష్, మాజీ డైరెక్టర్ లాక్ అలీ, మాజీ వార్డు సభ్యులు బాబా, శంకర్, జగన్, నాయకులు అంజద్, నరేష్, హైదర్, జంగయ్య, రమేష్ , గోపాల్, కుమార్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు



# ప్రతి ఒక్కరిలో భక్తి భావం పెరగాలి

## మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్




**పల్లె వెలుగు న్యూస్ ( కడ్తాల్ ):** నేటి సమాజంలో ప్రతి ఒక్కరు ధర్మాన్ని పాటించేందుకు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. కడ్తాల్ మండలంలోని అన్మాస్ పల్లి గ్రామంలో హనుమాన్ ఆలయంలో ప్రతి నెల రెండో శనివారం ఆంజనేయ స్వామి వ్రతం నిర్వహిస్తారు. ఈ శనివారం భక్తి శ్రద్ధతో దేవ నాయక్, దంపతులు ప్రత్యేక వ్రతం నిర్వహించారు. ఈ పూజకు లంబాడ హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని వ్రతం నిర్వహించిన సంతోష, దేవా నాయక్ దంపతులను శాలువాతో సత్కరించి ప్రతి ఒక్కరు భక్తి భావం తో మెలగాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రంగయ్య, మాజీ డైరెక్టర్ అలీ,బీఆర్ఎస్ మహేష్ యాదవ్, శ్రీను నాయక్, నిరంజన్ గౌడ్, రాజు, యాదయ్య, మల్లయ్య, మహేష్, శేఖర్, జాన్య నాయక్, శేఖర్, శివ, శ్రీనివాస్ గౌడ్, జీడిఎన్ వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు

# సన్యాసం అంటే....?

## -కాషాయం ధరించడమే కాదు..

## నా అనే అనురక్తిని విసర్జించడం.

**మంత్రాలయం జూన్14 పల్లె వెలుగు (ప్రతినిధి)** సన్యాసం అంటే కాషాయం ధరించడమేకాదు... నా అనే అనురక్తిని విసర్జించడం. సన్యాసం అంటే ఇంటిని వదలి పోవడం కాదు. వ్యక్తిత్వ విసర్జన చేయటం. సన్యాసం అంటే సమస్తాన్ని ప్రేమతో హృదయానికి హత్తుకోవడం. సన్యాసం అంటే అహంకార పరిత్యాగం. కోర్కెలను, నాది, మాది అనే గుణాన్ని వదలి వేయటం, సంసారం పట్ల అనురక్తిని త్యజించడం. సన్యాసం అంటే పరిశుద్ధమైన జ్ఞానం, వాంఛలను చంపు కోలేని సన్యాసం సన్యాసమే కాదని వేదపండితులు వక్కాణిస్తున్నారు. సన్యాసర్థు అంటే ఇళ్ళు, సంసారం వదలి కాషాయం కట్టడం కన్నా ప్రేమతో ప్రపంచాన్ని తనలోకి తీసుకోవటం. ఇది ఉత్తమ సాధకుని లక్షణమట. నిజమైన సాధకులు తమ ప్రేమను విశ్వవ్యాప్తం చేయడం, సమస్త ప్రపంచాన్ని ప్రేమతో హత్తుకోవడం, ప్రేమ, సమదృష్టి కలిగినవారు. వాటిని పరిత్యజించాలి. సన్యసించాలని అనుకోరని విజ్ఞులు పేర్కొంటున్నారు జగత్తులో నిజమైన సంసారం మనస్సారం. దాన్ని వదలాలిగానీ ఇళ్ళని, ఇల్లాలిని కాదు. కర్మజీవనాన్ని పరిత్యజించవలసిన పనిలేదు. సర్వకర్మలు ఆచరిస్తూ నిష్కామంగా ఉంటూ స్వస్థితి చెడగొట్టుకోకుండా ఉన్నవారే నిజమైన సాధకులు. విషయ వస్తువుల పట్ల అనురక్త చిత్తుడైన వ్యక్తి అరణ్యాలకు వెళ్ళి తపస్సు ఆచరించినా ఫలితం ఉండదని వేదవేత్తలు అభిప్రాయ పడుతున్నారు. మనోనిగ్రహం లేకుండా ఎక్కడికి వెళ్ళినా ఇక్కట్లు తప్పవని పెద్దలు చెబుతూ ఉంటారు. సత్కార్యా చరణుడైన వ్యక్తి పంచేంద్రియ నిగ్రహం కలిగిన వ్యక్తికి గృహజీవనమే తపోవనం అని వేదవేత్తలు తమ అభిప్రాయాన్ని వెళ్ళడించడం గమనార్హం.



# ప్రతి పిల్లవాడు చదువుకోవాలన్నదే "తల్లివందనం" నగదు జమ పథకం యొక్క ఉద్దేశం.

## తల్లికి వందనం నగదు జమతో తల్లిదండ్రులలో సంతోషం. హామీల అమలతో ప్రభుత్వంపై ప్రజల్లో పెరిగిన విశ్వాసం. ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత సీఎం చంద్రబాబు దే ఎమ్మెల్యే గిత్త జయసూర్య.




**నందికొట్కూరు జూన్ 14(పల్లె వెలుగు)** గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ అన్ని వర్గాల ప్రజల తమ పిల్లలను చదివించుకోవడంలో ఇబ్బంది కలగకుండా ప్రతి పిల్లవాడిని చదివించాలన్న ముఖ్య ఉద్దేశంతో తల్లి కి వందనం పథకంతో నగదు జమ చేయడం జరిగిందని దీంతో పిల్లల కలిగిన తల్లిదండ్రులు ఎంతో సంతోషిస్తున్నారని ప్రభుత్వ పాలన తీరుపై హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలు నెరవేర్చిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని ఆయన కొనియాడారు. శనివారం నందికొట్కూరు పట్టణంలోనే సంఘయ్యపేట నందు స్థానిక మహిళ టిడిపి నాయకులు డాక్టర్ వనజ , మార్కెట్ యార్డ్ చైర్మన్ విరం ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు లతో కలిసి ఎమ్మెల్యే గిత్త జయ సూర్య తల్లి వందనం పథకం యొక్క లబ్ధిదారుల ఆహ్వానం మేరకు కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా తల్లికి వందనం పథకం యొక్క లబ్ధిదారులు తమ పిల్లలతో కలిసి తల్లిదండ్రులు ఇచ్చిన హామీని ప్రభుత్వం నెరవేర్చినందుకు వారు పూలతో ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో తల్లికి వందనం పథకంలో భాగంగా నగదు జమైన తల్లిదండ్రులు తమ కుటుంబంలో ముగ్గురు చదువుతున్న విద్యార్థులు ఉంటే వారందరికీ తల్లికి వందనం నగదు జమ అయిందని సంతోషం వ్యక్తం చేస్తూ సీఎం చంద్రబాబు నాయుడు మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వం కుటుంబంలో ఒక్కరికే అమ్మబడి ఇచ్చి మిగతా పిల్లల యొక్క చదువుకు మొండి చేయి చూపిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అని, అలాకాకుండా కుటుంబంలో తల్లిదండ్రులకు భారం కాకుండా ప్రతి పిల్లవాడు చదువుకునేలా వారికి ఆర్థిక భరోసానిచ్చేందుకు కుటుంబంలో ఎంతమంది ఉన్న అందరికీ తల్లికి వందనం నగదును జమ చేసి వారిలో సంతోషం నింపిన నిజమైన ప్రజానాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. ప్రజా సంక్షేమ పాలన సీఎం చంద్రబాబు నాయుడు కే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసులు, కమిషనర్ ఎస్ బేబీ, టిడిపి నాయకులు వేణుగోపాల్, లింగమయ్య, భరత్, ఆర్ట్ శ్రీను, సత్తార్మియా, తెలుగు యువత పట్టణ నాయకులు ప్రేమ్ రాజ్ కుమార్, చిన్న వంశీ, ప్రకాశం, మరియు తల్లికి వందనం లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సారా, మద్యం బాటిల్స్ ధ్వంసం...

## పట్టుబడిన నాటుసారా, మద్యం బాటిళ్లను అధికారుల సమక్షంలో ...



**వెలుగోడు పల్లె వెలుగు :**వెలుగోడు పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో నిర్వహించిన దాడుల్లో పట్టుబడిన నాటుసారా మరియు మద్యం బాటిళ్లను గ్రామ శివారులో శనివారం ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆత్మకూరు డీఎస్పీ రామాంజీనాయక్, సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ రెడ్డి మార్గనిర్దేశనలో, వెలుగోడు ఎస్ఐ సురేష్ ప్రొకలైన్ ద్వారా నిర్వహించారు. ధ్వంసం చేసిన వాటిలో కరా?టక, తెలంగాణ, గోవా రాష్ట్రాల నుండి అక్రమంగా తెచ్చిన మద్యం బాటిళ్లు, అలాగే నాటుసారా సీసాలు ఉన్నాయి. ఇప్పటికే కేసులు నమోదైన వీటిని న్యాయపరమైన ప్రక్రియ అనంతరం నశింపజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో చక్రదర్, వీఆర్ఏ ప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అధికారులు మాట్లాడుతూ... నిషేధిత మద్యం మరియు నాటుసారా పై నిరంతర చర్యలు కొనసాగుతాయని, తెలిపారు.

# బస్టాండ్ ను తనిఖీ చేసిన కడప జోనల్ చైర్మన్ పోల నాగరాజు



**మంత్రాలయం ,న్యూస్ :-** మంత్రాలయంలోని ఆర్టీసీ బస్టాండ్ ను ఆర్టీసీ కడప జోనల్ చైర్మన్ పోల నాగరాజు శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బస్టాండ్ లో సమస్యలను, ప్రయాణికుల సౌకర్యార్థం మరుగుదొడ్ల ఆధునీకరణకు నిధులు 8 లక్షలు నిధులు మంజూరు కాగా పనులు జరుగుతున్నాయని చెప్పారు. వివిధ ప్రాంతాలకు బస్సులు ఏర్పాటు వంటి విషయాల పై ఆరా తీశారు. కరా?టక రాష్ట్ర బస్సులు అధిక సర్వీసులు ఉండడం వల్ల ఏపికి ఆదాయం లేకుండా పోతుందని బెంగళూరు, హైదరాబాద్, పంచముఖి, తుంగభద్ర, ఎమ్మిగనూరు, మాధవరం మీదుగా ఆదోని, ఉరుకుంద ప్రాంతాలకు బస్ సౌకర్యాలు పెంచాలని, బస్టాండ్ ను పరిశుభ్రంగా ఉంచాలని త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి ఆదేశించారు. శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులతో చర్చించి ప్రయాణీకులకు అవసరమైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆయన వెంట కర్నూలు డి పి టి ఈ టి శ్రీనివాసులు, సిఎంఈ హరినాథ్ బాబు, ఎమ్మిగనూరు డిపో మేనేజర్ మద్దిలేటి నాయుడు, ఏపీడి ఎడిసి రాజశేఖర్, డి పి టి ఓ చలపతి తదితరులు ఉన్నారు.బస్టాండ్ ను ఆధునికీకరణతో ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టామని

# ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమాలు తప్పనిసరి:



## సిపిఐ(యం యల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి బుగత బంగారు రావు.

**నందికొట్కూరు జూన్ 14(పల్లె వెలుగు)** పట్టణంలోని వినోద్ మిశ్రా భవన్ లో సిపిఐ(యం యల్) లిబరేషన్ ఉమ్మడి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం లిబరేషన్ జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది.రాష్ట్ర కార్యదర్శి బుగత బంగారు రావ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కామ్రేడ్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని బీజేపీ మరియు రాష్ట్రంలోని టీడీపీ కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిరంతరంగా ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం "ఆపరేషన్ కగార్ " పేరుతో గిరిజన ప్రాంతాల్లో బూటకపు ఎన్కౌంటర్లను చేస్తూ అమాయక ఆదివాసీ ప్రజలను లక్ష్యంగా చేసుకొని హత్యలు చేస్తున్న దుర్మార్గపు పాలన కొనసాగుతోందని ధ్వజమెత్తారు. అడవులు, సహజ వనరులను కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెట్టేందుకు కేంద్రం ప్రయత్నిస్తున్నదని, ఇదే ధోరణిలో కేంద్ర సంస్థలను సైతం నిర్వీర్యం చేస్తున్నదని విమర్శించారు. ఇటీవల అహ్మదాబాద్లో జరిగిన విమాన ప్రమాదం అంశాన్ని ప్రస్తావిస్తూ, దానిపై సమగ్ర విచారణ జరగాలని, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు బాధ్యత వహించి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మ ృతి చెందిన కుటుంబాలకు పరిహారం అందించాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది పూర్తవుతున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై దశలవారీగా ఉద్యమాలు చేస్తామని నందికొట్కూరు ఎమ్మార్వో కార్యాలయం వద్ద నిరసన ,నంద్యాల కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐసా జిల్లా కార్యదర్శి ఎస్. నాగార్జున, మహిళా సంఘం నాయకులు బీబీ, లక్ష్మీదేవి, మల్లేశ్వరమ్మ, ఏఐసీసీ టు యు నాయకులు రామక ృష?, భాస్కర్ గౌడ్, సామన్న, శివకుమార్, నరసింహ, రైతు సంఘం నాయకులు సుధాకర్, ఏసన్న, సోమప్ప, చిన్న శీలన్న పాల్గొన్నారు.

# భవిష్యత్తు తరాలకు దిక్సూచిలా 'యోగా'

## యోగా తో సంపూర్ణఆరోగ్యం - ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి మంచాల కోనిరెడ్డి



**దువ్వూరు పల్లె వెలుగు జూన్ 14** యోగా భవిష్యత్తు తరాలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు దరిచేరకుండా ఓ అదుతేమైన మార్గదర్శి, 'దిక్సూచి' లా పనిచేస్తుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదని దువ్వూరు 2 ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి మంచాలకోనిరెడ్డి పేర్కొన్నారు.శనివారం దువ్వూరు 2 సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో సచివాలయం,రైతు సేవా కేంద్రం,వెలుగు ఆఫీస్,గ ృహ నిర్మాణ కార్యాలయం,ఆంజనేయ దేవాలయం,జడ్పీ హైస్కూల్ మొదలగు కేంద్రాలలో యోగ ఆంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా ను నిత్య జీవితంలో భాగంగా చేసుకుని సంపూర? ఆరోగ్యం తో జీవించవచ్చని సూచించారు.పిల్లలకు మార్గదర్శిలా ఉండాలంటే ముందుగా మనం ఆరోగ్యంగా, మానసికంగా ధ ృడంగా ఉన్నపుడే సాధ్యమవుతుందని, ఆరోగ్యంపై ద ృష్టి సారించాలన్నారు. ప్రజల చేత యోగాసనాలు వేపించి, వారికి యోగ ప్రాముఖ్యత పట్ల అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు నీలం రామ్ చరణ్,విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ జహీరుద్దీన్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మల్లికార్జున,వెలేరే అసిస్టెంట్ మంచాల సంతోష్ కుమార్ రెడ్డి,మహిళా సంరక్షణ కార్యదర్శి శ్వేత,ఏఎన్ఎం ప్రేమ కుమారి, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సమాజంలో పఠనాసక్తిని పెంపొందించడం , పుస్తకాల ద్వారా జ్ఞానాన్ని విస్తరించడమే లక్ష్యంగా



**ఏలూరు,చీఫ్ బ్యూరో జూన్ 14 పల్లె వెలుగు** సమాజంలో పఠనాసక్తిని పెంపొందించడం , పుస్తకాల ద్వారా జ్ఞానాన్ని విస్తరించడం లక్ష్యంగా ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో "ఏలూరు బుక్ నూక్స్"కార్యక్రమాన్ని ప్రారంభించారు. పుస్తక ప్రియులతోబాటు, కొత్త వారిలో కూడా పఠనాసక్తిని కలిగించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరించనున్నట్లు ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి తెలిపారు. ఏలూరు బుక్ నూక్స్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు నూతన పుస్తక సేకరణ కార్యక్రమంతో బాటు, సరికొత్త వెబ్సైట్ ను శనివారం ఆవిష్కరించినట్లు వివరించారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రస్తుతమున్న మూడు కేంద్రాలకుగాను భవిష్యత్తులో 100 పుస్తక కేంద్రాలకు విస్తరించేందుకు ఏర్పాట్లు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఈ విస్తరణ ప్రణాళిక, అక్షరాస్యతను పెంపొందించడం ,జ్ఞానాన్ని పంచుకోవడం ద్వారా సమాజంపై సానుకూల ప్రభావాన్ని చూపగలదని ఆమె అన్నారు. పుస్తక సేకరణ కార్యక్రమం ద్వారా పౌరులు తమ వద్ద ఉన్న పాత (మంచి స్థితిలో ఉన్నవి) , కొత్త పుస్తకాలను ఈ కార్యక్రమానికి సమర్పించవచ్చని చెప్పారు.. విద్యా సంబంధిత, సాహిత్య, విజ్ఞానదాయక, చారిత్రక, వ్యక్తిత్వ వికాస, స్ఫూర్తిదాయక కథలు, నవలలు ,పిల్లల పుస్తకాలు వంటివి ప్రధానంగా సేకరిస్తారని చెప్పారు. సమాజంలోని అన్ని వర్గాల వారికి ఉపయోగపడే, జ్ఞానాన్ని పంచే పుస్తకాలు మాత్రమే తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమానికి నగదు రూపంలో ఎలాంటి విరాళాలు స్వీకరించబోమని స్పష్టం చేశరు.. కేవలం పుస్తక రూపంలో మాత్రమే విరాళాలను స్వీకరిస్తారని వివరించారు. ఈ పుస్తకాలు ఏలూరు , పరిసర ప్రాంతాలలో ఏర్పాటు చేయబోయే నూతన బుక్ నూక్స్ ద్వారా వేలాది మంది పాఠకులకు అందుబాటులోకి వస్తాయి. దాతలు తమ సమీపంలోని పుస్తక సేకరణ కేంద్రాల వివరాలను కొత్తగా ప్రారంభించిన వెబ్సైట్ ద్వారా తెలుసుకోవచ్చు. ఈ కార్యక్రమం కేవలం పుస్తకాలను సేకరించడమే కాకుండా, సమాజంలో భాగస్వామ్యం మరియు దాత ృత్వ స్ఫూర్తిని కూడా పెంపొందిస్తుంది. నూతనంగా ఆవిష్కరించిన వెబ్సైట్ఈ విస్తరణ ప్రణాళికలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ వెబ్సైట్ ద్వారా ప్రజలు పుస్తక సేకరణ కార్యక్రమం గురించి పూర్తి సమాచారం పొందవచ్చు, సమీపంలోని బుక్ నూక్ కేంద్రాల వివరాలను సులభంగా తెలుసుకోవచ్చు స్వఛ్ఛందంగా సేవ చేయడానికి నమోదు చేసుకోవచ్చు. అని జాయింట్ కలెక్టర్ వివరించారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పుస్తకాలను సమర్పించడం ద్వారా భాగస్వాములు కావాలని ఆమె కోరారు.

# యోగాతో ఆరోగ్యకర జీవితం... తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్



**జూపాడుబంగ్లా జూన్ 13 పల్లె వెలుగు)** ఆరోగ్యకరమైన జీవితం యోగతో సాధ్యమని తాసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ అన్నారు. ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సన్నద్ధత లో భాగంగా మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్ ప్రాంగణంలో శనివారం ఉదయం నిర్వహించిన యోగా కార్యక్రమంలో తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ ,ఎంపీడీవో గోపిక ృష? ఉద్యోగుల సిబ్బందితో కలసి ఆసనాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం పని ఒత్తిడితో ప్రజలు మానసిక రుగ్మతలకు లోన వుతున్నారన్నారు. తద్వారా వ్యాధులు బారిన పడుతున్నారన్నారు. దీన్ని అధిగమించేందుకు ప్రతిరోజు క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం అలవర్చుకోవాలన్నారు. నిత్యం ఆర్గంగా ఉండాలంటే మన జీవనశైలిని మార్చుకోవాల్సిన అవసరం ఉందని యోగ గొప్ప సాధనమన్నారు. యోగాంధ్రాస్ఫూర్తితో ప్రతి ఒక్కరు యోగాను తమ జీవితాల్లో భాగం చేసుకోవాలన్నారు. ఆరోగ్యంతో కూడిన అందమైన జీవన విధానానికి అందమైన జీవన విధానానికి యోగా మంచి సాధన అన్నారు. మన దేశానికి పరిమితమైన యోగాన్ని 2014లో ప్రధాని మోదీ ప్రపంచానికి పరిచయం చేశారన్నారు. మనిషి దైనందిన జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని యోగా చేయడం వల్ల ఆరోగ్యంతో పాటు ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నాగన్న ,ఉద్యోగస్తులు పాల్గొన్నారు.




# 'తల్లికి వందనం'... ఒకే ఇంట్లో 12 మంది పిల్లలకు రూ.1.56 లక్షలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన తల్లుల బ్యాంకు ఖాతాల్లోకి నగదు జమ అవుతోంది. ఈ పథకం కింద, చదువుకునే ప్రతి విద్యార్థికి రూ.13,000 చొప్పున ఆర్థిక సహాయం అందుతుండటంతో అనేక కుటుంబాలు, ముఖ్యంగా ఎక్కువ మంది పిల్లలున్నవారు గణనీయంగా లబ్ధి పొందుతున్నారు. ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న కుటుంబాల ఆనందం గురించి తెలుగుదేశం పార్టీ (టీడీపీ) 'ఎక్స్' సామాజిక మాధ్యమ వేదికగా ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకుంది. అన్నమయ్య జిల్లా కలకడ మండలంలోని ఒక ఉమ్మడి కుటుంబంలో ముగ్గురు తల్లులకు, వారి 12 మంది పిల్లల చదువుల నిమిత్తం 'తల్లికి వందనం'

# పాత్రికేయుని వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య.



**నందికొట్కూరు జూన్ 14(పల్లె వెలుగు )** పట్టణంలోనే స్థానిక ముబారక్ ఫంక్షన్ హాల్ నందు శనివారం పాత్రికేయులు ఉమర్ భాషా వివాహ వేడుకకు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బాని మరియు టిడిపి నాయకులు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మంద్రా సురేంద్ర నాథ్ రెడ్డి. పలుచాని మహేశ్వర్ రెడ్డి, ఎస్ఎండి జమీల్ భాష, లాయర్ జాకీర్ హుస్సేన్, రసూల్ ఖాన్, నిమ్మకాయల మోహన్, కళాకర్ హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే గిత్త జయసూర్య నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.

# యోగా మానసిక ఒత్తిడి రోగ నిరోధక శక్తి పెరుగుతుంది మున్సిపల్ కమిషనర్ పి కిషోర్

**ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 14, పల్లె వెలుగు** ఈ నెల 21 వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపు మేరకు యోగాంధ్ర డే కార్యక్రమాలను మున్సిపల్ కార్యాలయంలో పెద్దయేత్తున్న నిర్వహిస్తున్నామని, అందులో భాగంగానే సిబ్బంది అందరికి యోగాసనాలలో శిక్షణ ఇచ్చేందుకు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని మునిసిపల్ కమిషనర్ కిషోర్ తలిపారు. యోగా చేయడం మానసిక ఒత్తిడి తగ్గి రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఆయన తెలిపారు. మున్సిపల్ కమిషనర్ కిషోర్ ఆధ్వర్యంలో మెప్మా సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ కార్యాలయం లో యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పిఈఎస్ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స



**చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు జూన్ 14 :** కుప్పం : పిఈఎస్ స్పెషాలిటీ ఆసుపత్రి న్యూరో సర్జరీ విభాగం డాక్టర్ మయూర్ వికాకు ఆధ్వర్యంలో అతి తక్కువ ఖర్చుతో శాస్త్ర చికిత్స నిర్వహించామని ఆసుపత్రి యాజమాన్యం ఓ ప్రకటనలో శనివారం తెలిపింది. శాంతిపురం మండలం, రాళ్ళబుదుగురుకు చెందిన కోదండపాణి 57 సంవత్సరాలు వయసు గల వ్యక్తి బెంగళూరులో పెద్ద ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకున్నారు. ఆపరేషన్ అనంతరం పక్షవాతం రావడంతో కుడి చేయి కుడి కాలు పనిచేయకుండా పోయింది. కుప్పం పిఈ ఎస్ ఆసుపత్రి న్యూరో సర్జన్ మయూర్ శస్త్ర చికిత్స నిర్వహించారు. న్యూరో సర్జన్ మయూర్ ను పి ఈ ఎస్ యాజమాన్యం అభినందించిందని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రహ్మణ్య తెలిపారు.

# రక్తదానం చేయండి ప్రాణ దాతలు అవ్వండి



## ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా దేశాయ్ యూత్ అసోసియేషన్ వారి సౌజన్యంతో మెగా రక్త దాన శిబిరం

నందవరం పల్లె వెలుగు జూన్ 14 కర్నూలు జిల్లా. నందవరంలో దేశాయ్ నెట్వర్క్ అసోసియేషన్ సౌజన్యంతో ప్రపంచ రక్తదాతల దినోత్సవం. జూన్ 14న ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని నందవరం మండలంలో ఈరోజు వందలాది మంది స్వఛ్ఛందంగా రక్తదానం చేశారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు, నందవరం తెలుగుదేశం పార్టీ నాయకులు గురురాజ్ దేశాయ్ ఆధ్వర్యంలో, దేశాయ్ అసోసియేషన్ సౌజన్యంతో ఈ రక్తదాన శిబిరం విజయవంతంగా చేశారు ఈ కార్యక్రమంలో మల్లెల ఆత్రారేడ్ రాజు నందవరం టిడిపి నాయకులు నారాయణ రెడ్డి మరియు మండల క్లస్టర్ ఇంచార్జ్ కాసింవలి మట్లాడుతు ఇలాంటి సేవాకార్యక్రమాలు చెయ్యడం టిడిపి పార్టీ కి ప్రజలలో మంచి గౌరవాన్ని తీసుకొస్తుందని అన్నారు. ఈ సందరరేగా తెలుగుదేశం నాయకులు గురురాజు దేశాయ్ మాట్లాడుతూ, "ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి. దీనివల్ల ఎంతో మంది ప్రాణాలు నిలబెట్టవచ్చు. అత్యవసర సమయాల్లో రక్తం అందుబాటులో ఉండటం చాలా ముఖ్యం. ప్రాణాలను రక్షించే ఈ మహత్తర కార్యంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ మా ధన్యవాదాలు," అని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుందని, ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తుందని



ఆయన తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో యువతతో పాటు పలువురు పెద్దలు కూడా ఉత్సాహంగా పాల్గొని తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామకృష? రెడ్డి, సత్య రెడ్డి, ఐటీడీపి నాయకులు వీరేష్, మాచాపురం నాయకులు మాబహుస్సేన్, వంకగడ్డ అబ్దుల్, .సుబాన్, .గని, .మిన్నల్లా, .కాశిం, వజీద్, సందీప్, .షబ్బీర్, ఇబ్రంపురం గాలెప్ప, బండారి ప్రకాష్, కె శివ, పోతప్ప, అజయ్, దనీల్, దేశాయ్ యూత్ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.



## విభిన్న చారలు, పాక్షిక కనురెప్పలు - శేషాచలం అడవుల్లో పాము పోలికలతో కొత్త జీవి



తిరుపతి చీఫ్ బ్యూరో జూన్ 14 పల్లె వెలుగు తిరుమల శేషాచలం అడవుల్లో పామును పోలి ఉండే అరుదైన కొత్త జాతి జీవి కనిపించింది. తూర్పు కనుమల్లో భాగమైన శేషాచలం రిజర్వ్ ఫారెస్ట్‌లోని జీవావరణంలో అరుదైన కొత్త జాతి స్కింక్ (నలికిరి)ను కనుగొ న్నట్లు జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ ధృతి బెనర్జీ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. తరువాత ఈ అరుదైన జీవికి 'డెక్కన్ గ్రాసెల్ స్కింక్'గా నామకరణం చేశారు. పాక్షిక పారదర్శక కనురెప్పలు, విభిన్న చారలతో అచ్చం పాము పోలికలతో ఈ జీవి ఉంది. ప్రస్తుతం ఏపీలో శేషాచలం, తెలంగాణలోని అమ్రాబాద్ పులుల అభయారణ్యంలో మాత్రమే ఇలాంటి అరుదైన జీవులు కనిపిస్తున్నాయని, జీవవైవిధ్యానికి ప్రతీకగా ఈ పరిశోధన నిలుస్తుందని బెనర్జీ పేర్కొన్నారు. ఈ పరిశోధనకు జడ్ఎస్ఐ చెందిన హైదరాబాద్ ప్రాంతీయ కేంద్రం, కోల్‌కతాలోని రెప్టిలియా విభాగం, లండన్‌లోని నేచురల్ హిస్టరీ మ్యూజియం శాస్త్రవేత్తలు, పరిశోధకులు కృషి చేశారని జడ్ఎస్ఐ ప్రతినిధి డాక్టర్ దీపా జైస్వాల్ ప్రకటనలో తెలిపారు.

## ఆర్సీఎం చర్చి నుండి పెద్దకమేల వరకు రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలి



ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 14 ఎమ్మిగనూరు పట్టణం పాత హరిజనవాడ నందు ఆర్సీఎం చర్చి నుండి పెద్ద కమేళ వరకు గత 15 సంవత్సరాల నుండి రోడ్డు నిర్మాణం చేపట్టకుండ అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ...ఇక్కడ నివసిస్తున్న ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు అంటూ కుల వివక్ష పోరాట సమితి కెవిపిఎస్ ఆధ్వర్యంలో నడి రోడ్డు పై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు సుమల.ఆంథోనీ మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడం వల్ల స్థానిక ప్రజలు చాలా ఇబ్బందులుపడుతూ ప్రమాదాలబారిన పడి ప్రాణాలు పోగొట్టుకొనే పరిస్థితి ఉందని ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రధానంగా వయోవ ృద్ధులు, పిల్లలు వర్షాకాలంలో అనేక ప్రమాదాలకు గురైనారు. ద్విచక్ర వాహన దారులు ప్రమాదాలకు గురై ఆసుపత్రి పాలయ్యారు. అయినా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదు. అదేవిధంగా కబరస్థాన ఏరియాలో కనీసం రోడ్డు, కాలువలు వేయకుండా ఇక్కడ కూడా వివక్ష చూపి స్తున్నారని, అదేవిధంగా ఈ రెండు ప్రాంతాలకు అనుగుణంగా ఇక్కడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) ని ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్కు, ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనేక సందరాల్లో కొన్ని పదుల సంఖ్యలో వినతి పత్రాలు ఇచ్చినప్పటికి మున్సిపల్ కమిషనర్ టెండర్లు వేశామని, పనులు మొదలయితాయని ప్రజలకు కుంటిసాకులు కల్లబొల్లి మాటలు చెప్పి కాలం వెళ్లదీసారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ పాలకవర్గం వెంటనే స్పందించి ఈ మా డిమాండ్ లో ఉన్న పనులను ప్రారంభించాలని ఆలస్యం జరిగితే స్థానిక ప్రజలతో కలసి ఆందోళనబాటలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు,కార్యకర్తలు బాలు, నాగేశన్, .ఆంథోని, .ఇబ్రాయేలు, .నతానియెల్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# జశ్వంత్ టీ ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బుట్టా రేణుక





## పార్టీ సీనియర్ నాయకులు బుట్టాశివ నీలకంఠ

ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 14 ఎమ్మిగనూరు పట్టణంలో ఎస్ ఎం టి కాలనీ ఆదోని రోడ్ లక్ష్మణ్ టాకీస్ ఎదురుగా 25 వార్డ్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డే నాగరాజు జశ్వంత్ టీ ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక , పార్టీ సీనియర్ నాయకులు బుట్టాశివ నీలకంఠ బుట్టా రేణుక మాట్లాడుతూ ఈ రెస్టారెంట్‌ను 25వ వార్డ్ నాయకులు వడ్డే నాగరాజు ఏర్పాటు చేసిన జశ్వంత్ టీ %ఽ% ఫ్యామిలీ రెస్టారెంట్ పట్టణ ప్రజలకు రుచికరమైన ఆహారం, తీయని టీ అందించడమే లక్ష్యంగా ఈ ప్రాంగణాన్ని తీర్చిదిద్దారు. స్థానికంగా మంచి స్పందన లభించాలని నూతన రెస్టారెంట్ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశ్వర్య, జిల్లా అధికార ప్రతినిధి కే సునీల్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు, పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డం అంజి, కార్యదర్శి గౌరవ మహబూబ్ బాషా, ఎల్ఐసి ప్రభాకర్, వెంకటాపురం రాజు,మంజునాథ్,నాగేంద్ర, తిమ్మాపురం బజారి, వీరాంజనేయులు,25 వార్డ్ కార్యకర్తలు అశోక్, బాషా, అజయ్,వీరాంజి కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## కదిరిదేవరపల్లి నుండి తిరుపతి ప్యాసింజర్ ట్రైన్ నెంబర్: 57406



కదిరిదేవరపల్లె అనంతపురం జిల్లా జూన్ 14 పల్లె వెలుగు ప్రతినిధి ప్రతిరోజు మధ్యాహ్నం 2:45 కి కదిరిదేవరపల్లి లో మొదలై కళ్యాణదుర్గం లో 3:05 గంటలకి, రాయదుర్గం లో 3:50 కి మొదలై సోమలాపురం, ఓబులాపురం మీదుగా బళ్లారి లో సాయంత్రం 5:15 కి గుంతకల్ లో 6:30 కి , అనంతపూర్ లో రాత్రి 8 గంటలకి మరియు ధర్మవరం లో 9:20 కి మొదలై ముదిగుబ్బ మీదుగా కదిరి కి రాత్రి 10:25 చేరుకొని అక్కడినుండి నల్ల చెరువు, తనకల్లు , మొలకలచెరువు దాటుకుంటూ మదనపల్లి రోడ్డు కి 11:45 కి చేరుకొని , వాయలపాడు, పీలేరు , పాకాల మీదుగా తిరుపతికి ఉదయం 3 గంటలకు చేరుకుంటుంది.

గమనిక:- కొన్ని ముఖ్యమైన రైల్వే స్టేషన్లు పేరులు మాత్రమే అప్డేట్ చేయటం జరిగింది ఇంకా కొన్ని చిన్న రైల్వే స్టేషన్లు లో కూడా ట్రైన్ ఆగుతుంది.

## రాపిడో ఎలక్ట్రిక్ వెహికల్స్ పంపిణీ కార్యక్రమము

అనంతపురం జిల్లా జూన్ 14పల్లె వెలుగు ప్రతినిధి కలెక్టరేట్ జిల్లా మెప్మా ఆధ్వర్యంలో మహిళలకు ర్యాపిడో ఇ-బైక్లను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని అనంతపురం జిల్లా కేంద్రంలో శనివారం ప్రారంభించింది. ఈ-బైకలను నగరంలోని పోలీస్ పరేడ్ మైదానంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, కలెక్టర్ వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు అందజేశారు. మొత్తం 250 మంజూరు కాగా ఇందులో మొదటి విడతగా 20 బైకలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మహిళలు స్వయం ఉపాధి సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఇందులో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో తొలిసారిగా రాపిడో - ఈ బైకలను అందజేసినట్లు తెలిపారు. ఒక్కో బైక్ ఖరీదు రూ.1.23 లక్షలు కాగా, డౌన్ పేమెంట్ కింద రూ.18 వేలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. మిగతా మొత్తాన్ని బ్యాంకు సబ్సిడీ రూపంలో ఇస్తుందని, నెలకు రూ.1000 ఇఎంఐ రూపంలో చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ.. నగరాల్లో మహిళా రైడర్ల సేవలను ప్రారంభించాలన్న ఉద్దేశంతో రాపిడో వాహనాలను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. స్వయం సహాయక సంఘం సభ్యులు స్థిరమైన జీవనోపాధి పొందడానికి ఇవి దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, మెప్మా పిడి విశ్వజ్యోతి, డిఆర్డిఏ పీడీ శైలజ పాల్గొన్నారు.



## రేషన్ షాపుల్లో ఒకేసారి వేలిముద్ర వేస్తే మూడు నెలల బియ్యం ఇవ్వాలి.

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అంజాద్ పాషా డిమాండ్.



ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు జూన్ 14 : ములుగు జిల్లాలో ఆయా రేషన్ షాపుల్లో. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భవిష్యత్తు వర్షాకాలం ద ృష్టిలో పెట్టుకొని. ఒకేసారి మూడు నెలల బియ్యం ఇవ్వడం మూలంగా. ప్రజలు వినియోగదారులు గంటల తరబడి రేషన్ దుకాణాల వద్ద నిలబడాల్సి వేచి ఉండాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం చౌక ధరల బియ్యాన్ని వినియోగదారులు ప్రజలు ఒకేసారి వేలిముద్ర వేస్తే మూడు నెలల రేషన్ బియ్యం వచ్చే విధంగా ఎలక్ట్రానిక్ యంత్రాన్ని అప్డేట్ చేయాలని సివిల్ సప్లై అధికారులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అంజాద్ పాషా డిమాండ్. అన్ని రేషన్ దుకాణాల ముందు ప్రజలు ఉదయం నుండి సాయంత్రం వరకు వేచి వేచి చూస్తూ నానా ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆరోపించారు. కావున ప్రభుత్వ అధికారులు జోక్యం చేసుకొని వెంటనే ఎలక్ట్రానిక్ యంత్రాన్ని ఒకేసారి వేలిముద్ర వేస్తే మూడు నెలల బియ్యం వచ్చే విధంగా అప్డేట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఇప్పటికే సబ్సిడీ పేరుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చక్కర కిరోసిన్ తదితర నిత్యవసరాల సరుకులను ఎత్తివేసి ప్రజలను మోసం చేసిందన్నారు. కావున కేరళ ప్రభుత్వం మాదిరిగా రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులు ప్రతినెల అందించాలని ఆయా ప్రభుత్వాలను డిమాండ్ చేసినారు. లేనిచో ప్రజలను వినియోగదారులను సమీకరించి ఆందోళన పోరాటాలను ఉద ృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ నాయకులు ముత్యాల రాజు బోడ రమేష్ సీనియర్ నాయకులు ఇంజన్ కొమురయ్య. నరేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

### గ్రామ టిడిపి యూనిట్ ఇన్చార్జి డబ్బా ఈరన్న



నందవరం పల్లె వెలుగు జూన్ 14 నందవరం మండలంలో కనకవీడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు చదువుతున్న విద్యార్థులకు కనకవీడు టీడీపీ నాయకుడు అయినటువంటి. డబ్బా ఈరన్న పాఠశాల విద్యార్థులకు. పాఠ్యపుస్తకాలు.పంపిణీ చేయడం జరిగింది అదేవిధంగా.ఈరన్న మాట్లాడుతు మన గౌరవముఖ్యమంత్రి వర్యులు. చదువుకుంటున్న విద్యార్థులకు.ప్రతి విద్యార్థికి కుటుంబంలో ఎంత మంది చదివితే అంత మందికి 13000 చొప్పున కుటుంబంలో అందరికి కూడ తల్లికి వందనం తల్లి అకౌంట్ లో స్కూల్ ఓపెన్ అయిన వెంటనే డబ్బులు జమ కావడం అర్హనీయం అని వారు తెలిపారు. ప్రతి విద్యార్థి కూడా బాగా చదువుకోని. మన గ్రామ లో నిరక్ష్య రపులుగా ఉండకూడదు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం, ఉపాధ్యాయులు, టిడిపి నాయకులు పురుషోత్తము, ఈరన్న, విద్యార్థులు పాల్గొన్నారు

## కామ, క్రోధ లను వదిలికోవంటే.

అనంతపురం జిల్లా జూన్14 పల్లె వెలుగు ప్రతినిధి ప్రతి తుపానుకు దాని కేంద్రంలో ఒక ప్రశాంతమైన నేత్రం ఉంటుంది. అలాగే మన కోరికలు, కోపం అనే తుపానుకు కూడా... కోరికలు, క్రోధం లేని ఒక కేంద్రం మన మనసులోనే ఉంటుంది. ఆ కేంద్రాన్ని చేరుకోవడమే మోక్షం. ఈ ప్రక్రియలో... కోరికలకు మూల కారణమైన 'నేను' అనే భావనను తృజించడానికి ఎంతో ధైర్యం కావాలి. రోజువారీ జీవితంలో ఈ విషయాన్ని ఆచరణలోకి తీసుకురావడానికి రెండు సులభమైన పద్ధతులను పాటించవచ్చు. మొదటిది... గతంలో మనం కోరికతో నిండిన అవస్థను గాని, కోపం తెప్పించిన ఒక పరిస్థితిని గాని గుర్తుకు తెచ్చుకొని, ఒక సాక్షిగా గమనించాలి. 'అన్ని జీవుల్లో ఉన్న ఆత్మ ఒక్కటే. కాని ప్రతి ఒక్కరూ ఒకే సత్యాన్ని అనేక విధాలుగా గ్రహిస్తారు' అనే మెరుగైన అవగాహనతో పరిస్థితిని విశ్లేషించాలి. "కామ క్రోధ రహితులకు, చిత్తవ ృత్తులను జయించినవారికి, పరబ్రహ్మమైన పరమాత్మ సాక్షాత్కారాన్ని పొందిన జ్ఞానులకు అన్నిటిలోనూ ఆ పరమాత్మే గోచరిస్తాడు" అని 'భగవద్గీత'లో శ్రీకృష్ణ?డు చెప్పాడు. మరి 'కోరికలు' అనే వ్యాధి నుంచి, 'కోపం' అనే వెర్రితనం నుంచి స్వేచ్ఛ పొందడం ఎలా? భారతీయ సంప్రదాయాలు జీవితాన్ని 'లీల' అంటే 'కేవలం ఒక నాటకం' అని చెప్పాయి. అందులో ఏ విషయాన్నీ తీవ్రంగా పరిగణించవలసిన అవసరం లేదు. ఏడు నుంచి పది రోజుల పాటు మనం ఒక నాటకంలో నటిస్తున్నట్టు భావించి... దేన్నీ తీవ్రంగా తీసుకోకుండా... ఉల్లాస మనస్థితిలో ఉండడం అనేది రెండో మార్గం. ఇది ఒక నటుడు నాటకం కోసం కోరికను, కోపాన్ని అరువు తెచ్చుకొని, వాటిని అనుభూతి చెందడం లాంటిదే. ఒకసారి వాటిపై పట్టు సాధించిన తరువాత... మనం సుఖదుఃఖాల్లాంటి ఇంద్రియాల జాలంలో చిక్కినా కూడా... నెమ్మదిగా కోరికను, కోపాన్ని అప్పటికప్పుడే వదులుకోవడం నేర్చుకుంటాం. అంటే వర్తమానంలోనే పరమ స్వేచ్ఛను పొందడం, లేదా మోక్షాన్ని పొందడం ఎలాగో తెలుసుకుంటాం. చివరి అడుగు పరమాత్మను శరణువేడడం. "భగవంతుడు యజ్ఞాలకు, తపస్సులకు భోక్త, సమస్త లోకాలకు, లోకేశ్వరులకు అధిపతి, సమస్త ప్రాణులకు ఆత్మీయుడు, అంటే అవ్యాజమైన దయ కలిగినవాడు, పరమ ప్రేమ స్వరూపుడు. ఈ భగవత్ తత్త్వాన్ని ఎరిగిన భక్తులకు పరమ శాంతి లభిస్తుంది" అని శ్రీకృష్ణ?డు చెప్పాడు.



# ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమమే లక్ష్యం





## మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేసిన మార్కెట్ చైర్మన్.

**కేసముద్రం, జూన్ 14(పల్లె వెలుగు :** ప్రజా ప్రభుత్వంలో ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని, రోల్ అయిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. శనివారం కలువల గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామానికి చెందిన 33 మంది ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా సంజీవ రెడ్డి మాట్లాడుతూ ఇల్లు అనేది ప్రతి మనిషి కల. ఆ కలను సాకారం చేయడమే ఇందిరమ్మ గ ృహ నిర్మాణ పథకం లక్ష్యమని, అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉండేలా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రజల మద్దతుతో ప్రభుత్వ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేసేలా చూస్తామని తెలిపారు. మొదటి విడతలు ఇందిరమ్మ ఇల్లు రానివారు నిరుత్సాహపడవద్దని, మలి విడతల్లో అవకాశం లభించేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ప్రభుత్వం నెరవేరుస్తుందని, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రైతు భరోసాతో పాటు బోనస్ కూడా ప్రభుత్వం ఇస్తుందన్నారు. పేద వారిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపి బలరాం నాయక్, ఎంఎల్ఏ మురళీ నాయక్ లకు ఆనందంతో క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గండి శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పెరుమాండ్ల ఎల్లా గౌడ్, గంట బాలక ృష? రెడ్డి, పొడేటి దినేష్, చింతనూరి చిన్న వెంకన్న, గంగరాజు, యుగేందర్, బొడ్డు బిక్షం, అరిపెల్లి యాకయ్య, లచ్చయ్య, శేఖర్ రెడ్డి, చంద్రం, సామల చందు, నరేందర్, ఓరుగంటి శ్రీను, నలమాస వీరభద్రం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## వైద్య విద్యార్థుల మరణం దేశానికి తీరని లోటు

### విమాన ప్రమాదం చాలా దురదృష్టకరం, తీవ్ర దిగ్భ్రాంతిని గురిచేసింది, ఎన్ హెచ్ ఆర్ సి. రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ పోరిక రవీందర్



**ములుగు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు ) జూన్ 14:** గుజరాత్ రాష్ట్రంలో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో సుమారు 290 మంది దుర్మరణం చెందడం పట్ల యావత్ దేశం దిగ్భ్రాంతికి గురైందని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ పోరిక రవీందర్ విచారం వ్యక్తం చేశారు. హాస్టల్ మెస్ పై కూలడం వల్ల 50 మంది వైద్య విద్యార్థులు, 240 మంది ప్రయాణికులు మొత్తం 290 మంది ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోవడం మాటలకందని విషాదమని ఆయన అన్నారు. వైద్య విద్యార్థుల మరణం ఈ దేశానికి తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్లో భోజనం చేస్తున్న వైద్య విద్యార్థులు ఉన్న భవనంపై విమానం కుప్పకూలడంతో ప్రాణాలు కాపాడడానికి వైద్య వ ృత్తిని చదువుతున్న కాబోయే డాక్టర్లు ప్రాణాలు కోల్పోవడం చాలా దురద ృష్టకరమని ఆయన అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. ఈ ప్రమాదంలో మరణించిన మ ృతుల కుటుంబాలకు ఆయన సంఘీభావం ప్రకటించారు. విమాన ప్రమాద దుర్ఘటనలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షించే పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టేం రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, ములుగు మండల అధ్యక్షులు వీరమల్ల రాము, ములుగు పట్టణ అధ్యక్షురాలు ఉప్పుల కోమల తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి, ఎంఎల్ఏ, ప్రభుత్వ సలహాదారు చిత్రపటాలకు పాలాభిషేకం.



**కేసముద్రం, జూన్ 14 పల్లె వెలుగు ):** కేసముద్రం మండలంతో పాటు నియోజకవర్గ అభివ ృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ల చిత్రపటాలకు మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబటి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా కేసముద్రం మున్సిపాలిటీని ఏర్పాటు చేయడమే కాకుండా మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాలలో అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు, వివిధ అభివ ృద్ధి పనుల క్రింద రూ.100 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ లకు కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు క ృతజ్ఞతలు తెలిపారు. గతంలో పాలిటెక్నిక్ కాలేజీని, డిగ్రీ కాలేజీని, అగ్నిమాపక కేంద్రాన్ని, బైపాస్ రోడ్డును, అంబేద్కర్ నుండి కోరుకొండపెల్లి క్రాస్ వరకు ఆర్ అండ్ బి రోడ్డును, 50 పడకల ఆసుపత్రిని మంజూరు చేశారని, శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, పార్లమెంట్ సభ్యులు పొరిక బలరాం నాయక్ మహబూబాబాద్ నియోజకవర్గానికి అదనంగా 1000 ఇండ్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరగా మంజూరు చేయడం జరిగిందన్నారు. కేసముద్రం మున్సిపాలిటీని అభివ ృద్ధి పథములో నడిపించేందుకు క ృషి చేస్తున్న నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, జన్ను కట్టయ్య, సామ సుధాకర్ రెడ్డి, మందుల క ృష?మూర్తి, వేల్పుగొండ ఏలియా, కదారి నాగేంద్రబాబు, లాకావత్ బాలు నాయక్, భోగం రమాదేవి, కుక్కముడి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రం మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసిన అధికారులు, నాయకులు.



**కేసముద్రం, జూన్ 14పల్లె వెలుగు** :నూతనంగా ఏర్పడిన కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అధికారులు, నాయకులు లబ్ధిదారులతో కలిసి ముగ్గు పోశారు. మున్సిపాలిటీ పరిధిలోని కేసముద్రం విలేజ్, ఎన్టీఆర్ నగర్ లో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ముగ్గులు పోయు కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ అభినయ్ గౌడ్, మున్సిపల్ ఆర్ ఐ ప్రభాకర్, కేసముద్రం విలేజ్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు కత్తెరసాల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాసాడి శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కీర్తి సురేందర్, మండల ఓబిసి అధ్యక్షులు చిట్ల సంపత్, మండల ఎస్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర రమేష్, విలేజ్ గ్రామ ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుడియా వెంకన్న, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సుభాష్ రెడ్డి, చిట్ల సులోచన, కీర్తి శ్రీలత, గుండు గోపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్యాల లక్ష్మణ్, గూబ రాజు, గుండు లక్ష్మీనారాయణ, జీలకర బాబు, బట్టి గులాబీ, ఎండి సోనీ, ఎస్ కే యాకుబ్బి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి విపత్తులు ఎదుర్కొనేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం సన్నద్ధం

### జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఐపిఎస్



**ములుగు జిల్లా బ్యూరో (పల్లె వెలుగు ) జూన్ 14:** ములుగు జిల్లాలో వరదలు మొదలగు ప్రక ృతి విపత్తులు ఎదుర్కొనేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం సన్నద్ధంగా ఉన్నారని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి ఐపిఎస్ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రానున్నది వర్షాకాలమైనందున అతిగా వర్షాలు కురిసి లోతట్టు ప్రాంతాలలో హఠాత్తుగా వరదలు ఏర్పడి ముంపుకు గురయ్యే సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అత్యవసర సేవలు అందించేందుకు గాను ములుగు జిల్లాలో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో డిజాస్టర్ రెస్పాన్స్ బ ృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ములుగు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలలో గల లోతట్టు ప్రాంతాలను, ముంపుకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల ప్రజల సహాయార్థం ఇట్టి బ ృందాలను ఆయా పోలీస్ స్టేషన్లకు తరలించడం జరుగుతుందని తెలియజేశారు. కావున ముంపు ప్రాంతాల ప్రజలు లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంటూ ఏదైనా ప్రమాదం ఏర్పడే అవకాశం ఉన్నట్లయితే వెంటనే వారి పోలీస్ స్టేషన్లకు లేదా 100 కు కాల్ చేసి సమాచారం అందించాలని తద్వారా తక్కువ సమయంలో ప్రజలను ముంపు ప్రాంతాల నుంచి పునరావాస కేంద్రాలకు తరలించడం సులభం అవుతుందని అన్నారు. అలాగే వరదలు ముంచెత్తిన సమయంలో ప్రజలకు ఏ విధంగా సహాయమందించాలనే విషయంపై జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రామప్ప చెరువులో ఆర్ ఐ తిరుపతి ఆధ్వర్యంలో డిజాస్టర్ రెస్పాన్స్ బ ృందం మాక్ డ్రిల్ నిర్వహించారు.

## మోటార్ రిపేరు లో అధికారుల నిర్లక్ష్యం తగదు.



**కేసముద్రం, జూన్ 14(పల్లె వెలుగు ):** వాటర్ ట్యాంక్ మోటార్ రిపేర్ చేయడంలో మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం తగదని సిపిఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. శనివారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో గల అమీనాపురం ఎస్సీ కాలనీలోని వాటర్ ట్యాంక్ వద్ద నిరసన ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ ఎస్సీ కాలనీలోని వాటర్ ట్యాంకు ద్వారా దాదాపు 30 కుటుంబాలకు నీరు అందేదని, వాటర్ ట్యాంక్ మోటారు రిపేర్ కు వచ్చి దాదాపు రెండు నెలలు గడిచిన నేటికీ రిపేరు చేయకపోవడంతో వాటర్ ట్యాంక్ పై ఆధారపడ్డ కుటుంబాలు నీళ్ల కోసం నానా కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయాన్ని కాలనీవాసులు మున్సిపాలిటీ అధికారులకు తెలియజేసిన స్పందించకపోవడం బాధాకరమన్నారు. నీళ్ల కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్న అధికారులు నిర్లక్ష్యం చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాటర్ ట్యాంక్ మోటార్ ను రిపేర్ చేసి ప్రజల కష్టాలను తీర్చాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మున్సిపాలిటీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు దండు శరత్, శ్రీను, సుహాసిని, సరిత, విజయ, ప్రియాంక, సరిత, సుధామణి, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి ఏసీబీ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించిన

### బి ఆర్ ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు )** బిల్లింగ్ బట్లే జూన్ 14 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ. రామారావుకు ఏసీబీ మరోసారి నోటీసులు ఇవ్వడాన్ని బి ఆర్ ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు తీవ్రంగా ఖండించారు. ఏసీబీ అధికారులు గతంలో ఒకసారి కేటీఆర్ ను సుదీర్ఘంగా విచారించి ఏమీ తేల్చలేకపోయిన సందర్భాన్ని కాకులమర్రి లక్ష్మణ్ బాబు గుర్తు చేశారు. ఫార్ములా-ఈ రేస్ సజావుగా సాగిందని, ఇందులో ఎలాంటి అక్రమాలు జరుగకున్నా, ఎటువంటి అవినీతి చోటుచేసుకోకున్నా కేటీఆర్ ను విచారించడం చట్ట వ్యతిరేకమని బి ఆర్ ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక హామీల ను అమలుచేయలేక ప్రజల ద ృష్టి మళ్లించేందుకు ఇటువంటి కుయుక్తులు పన్నుతున్నదని వ్యాఖ్యానించారు. **హైదరాబాద్‌లో ఫార్ములా-ఈ రేస్** నిర్వహించడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో నగరానికి ప్రత్యేక పేరు ఖ్యాతి లభించి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు రావడానికి దోహదపడిందని కాకులమర్రి లక్ష్మణ్ బాబు వివరించారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నించే వారిపై అధికార పక్షం అక్రమ కేసులు బనాయిస్తూ,కక్షపూరిత రాజకీయాలకు పాల్పడడాన్ని ప్రజలు నిశి తంగా గమనిస్తున్నారని బి ఆర్ ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు చెప్పారు.ఇటువంటి కుట్రలు, కుయుక్తులకు బీఆర్ఎస్ నాయకులు,శ్రేణులు ఎట్టి పరిస్థితుల్లోనూ భయపడబోరని బి ఆర్ ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు స్పష్టం చేశారు.

## మహబూబాబాద్ నియోజకవర్గానికి అదనంగా 1000 ఇండ్లను మంజూరు చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.



**కేసముద్రం, జూన్ 14పల్లె వెలుగు** మహబూబాబాద్ నియోజకవర్గానికి అదనంగా 1000 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రెవెన్యూ, గ ృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అనుమతులు ఇచ్చారు. శనివారం హైదరాబాదులో మంత్రిని కలిసిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్, ఎంపీ బలరాం నాయక్ లు మహబూబాబాద్ నియోజకవర్గానికి అదనంగా 1500 ఇందిరమ్మ ఇండ్లు కావాలని, నియోజక వర్గంలో ఎక్కువ ఆదివాసీ, గిరిజన ప్రాంతాల్లో ప్రజలు ఇళ్ళు లేక ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారని మంత్రికి వినతి పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్, ఎంపీ బలరాం నాయక్ ల విజ్ఞప్తి మేరకు మంత్రి శ్రీనివాస్ రెడ్డి 1000 ఇందిరమ్మ ఇళ్లు అదనంగా నిర్మించుకోవడానికి అనుమతి ఇచ్చారు. అడిగిన వెంటనే పేద ప్రజల క్షేమంకోసం 1000 అదనపు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అనుమతులు ఇచ్చిన మంత్రికి ఎమ్మెల్యే డా. భూక్య మురళి నాయక్, ఎంపీ బలరాం నాయక్ లు క ృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున ఎయిరిండియా అదనపు సాయం

అహ్మదాబాద్‌లో గురువారం జరిగిన ఘోర విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ప్రయాణికుల కుటుంబాలకు అండగా నిలుస్తున్నట్లు ఎయిర్ ఇండియా ప్రకటించింది. ఈ దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 25 లక్షలు (సుమారు 21,000 బ్రిటిష్ పౌండ్లు) మధ్యంతర చెల్లింపుగా అందించనున్నట్లు శనివారం వెల్లడించింది. అలాగే ప్రాణాలతో బయటపడిన ఏకైక ప్రయాణికుడికి కూడా తక్షణ ఆర్థిక అవసరాల నిమిత్తం ఈ మేరకు రూ.25 లక్షలు అందించనున్నట్టు తెలిపింది. ఈ ఈ మేరకు ఎయిర్ ఇండియా తమ అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక ప్రకటన విడుదల చేసింది. టాటా సన్స్ ఇప్పటికే ప్రకటించిన రూ. 1 కోటి సహాయానికి ఇది అదనమని ఎయిర్ ఇండియా స్పష్టం చేసింది. "ఇటీవల జరిగిన ప్రమాదంలో దురద ృష్టవశాత్తూ ప్రాణాలు కోల్పోయిన ప్రయాణికుల కుటుంబాలకు ఎయిర్ ఇండియా సంఘీభావం తెలుపుతోంది. ఈ అత్యంత క్లిష్ట సమయంలో క్షేత్రస్థాయిలో మా బ ృందాలు సాధ్యమైనంత వరకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు క ృషి చేస్తున్నాయి" అని ప్రకటనలో పేర్కొంది. గురువారం మధ్యాహ్నం అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం (ఏఐ171) కుప్పకూలింది. ఈ విమానంలో 230 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బంది ఉండగా, ఒక ప్రయాణికుడు మినహా మిగిలిన 241 మంది మరణించినట్లు ఎయిర్ ఇండియా ధ ృవీకరించింది. విమానం సమీపంలోని ఒక వైద్య కళాశాల ప్రాంగణంలో కూలిపోయిన విషయం తెలిసిందే. ప్రమాదంలో ప్రాణాలతో బయటపడిన ఏకైక ప్రయాణికుడి ఆరోగ్యం వేగంగా మెరుగుపడుతోందని సమాచారం.



## అహ్మదాబాద్ విమాన ప్రమాద బాధితులకు బీమా కంపెనీల చేయూత

అహ్మదాబాద్‌లో గురువారం జరిగిన ఘోర ఎయిరిండియా విమాన ప్రమాద బాధితుల కుటుంబాలకు అండగా నిలిచేందుకు ప్రముఖ బీమా సంస్థలు ముందుకు వచ్చాయి. ఎస్‌బీఐ లైఫ్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఐసీఐసీఐ లాంబార్డ్ సంస్థలు క్లెయిమ్ సెటిల్‌మెంట్ ప్రక్రియను సరళతరం చేసినట్లు శనివారం ప్రకటించాయి. ఈ నిర?యంతో బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం వేగంగా అందనుంది. విపత్కర సమయాల్లో క్లెయిమ్‌ల కోసం ఎదురయ్యే ఇబ్బందులను ద ృష్టిలో ఉంచుకుని, ఎస్‌బీఐ లైఫ్ తమ క్లెయిమ్ ప్రక్రియను సులభతరం చేసినట్లు తెలిపింది. నామినీ కేవలం క్లెయిమ్ ఫారం, పాలసీ డాక్యుమెంట్, కేవైసీ, బ్యాంక్ ఖాతా వివరాలు సమర్పించి క్లెయిమ్‌ను ప్రారంభించవచ్చని పేర్కొంది.

## అంతరిక్ష ప్రయోగంలో పెను ముప్పు తప్పించిన ఇస్రో!

భారత వ్యోమగామి శుభాంశు శుక్లా సహా నలుగురు అంతరిక్ష యాత్రికులను అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) తీసుకెళ్లనున్న స్పేస్‌ఎక్స్ ఫాల్కన్-9 రాకెట్‌లో తలెత్తిన తీవ్ర సాంకేతిక లోపాన్ని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) సమయస్ఫూర్తితో గుర్తించి, పెను ప్రమాదాన్ని నివారించింది. యాక్సియమ్-4 మిషన్ ప్రయోగం తొలుత వాయిదా పడింది. లోపాలను సరిదిద్దిన అనంతరం, జూన్ 19న ప్రయోగాన్ని చేపట్టేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

**స్పేస్‌ఎక్స్ రాకెట్‌లో లోపం గుర్తింపు** యాక్సియమ్-4 మిషన్ ప్రయోగానికి సిద్ధమవుతున్న ఫాల్కన్-9 రాకెట్ మొదటి దశలోని "ఆక్సిడైజర్ లైన్‌లో పగులు" ఉన్నట్లు వెల్లడైంది. స్పేస్‌ఎక్స్ సంస్థ మొదట దీనిని ఒక చిన్న "లీక్"గా పరిగణించి, తాత్కాలిక "పర్జ్" పరిష్కారంతో ప్రయోగానికి ముందుకు వెళ్లాలని భావించింది. అయితే, ద్రవ ఆక్సిజన్ అత్యంత వేగంగా మండే స్వభావం కలిగినందున, ఈ లోపం ప్రయోగ సమయంలో రాకెట్ గాల్లోకి లేచే సమయంలోనే భారీ వైఫల్యానికి దారితీసే ప్రమాదం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు.

**ఇస్రో చైర్మన్ ద ృఢ వైఖరి, భద్రతకు పెద్దపీట** ఈ క్లిష్టపరిస్థితుల్లో ఇస్రో చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ వ్యోమగాముల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిచ్చారు. రాకెట్‌లో పూర్తిస్థాయి తనిఖీలు చేసి, లోపాన్ని సమూలంగా సరిదిద్దాలని, తక్కువ ఉష్ో?గ్రతల వద్ద లీకేజ్ పరీక్షలతో సహా అన్ని భద్రతా పరీక్షల ద్వారా ధ ృవీకరించాలని ఆయన స్పేస్‌ఎక్స్‌ను డిమాండ్ చేశారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com